WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శనివారం, ఏప్రిల్ 27, 2024 | సంపుటి - 20 | సంచిక 226 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

### పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం

### ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు

- అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి
- ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి
- సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు

వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది.



వివరాలు 4లో..

## మేనిఫెస్టోలకు విలువేది

- చెప్పిందొకటి.. చేసేదొకటి
- హామీ పత్రాలను పట్టించుకోని పాలకులు

ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్షించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వ సాధారణంగా మారింది.నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు.

## భార్య తెచ్చిన "స్త్రీధనం"పై భర్తకు హక్కులేదు

స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుంది

సుప్రీంకోర్టు సంచలన తీర్పు

న్యూఢిల్లీ: భర్తలకు తమ భార్యలు తీసుకువచ్చిన స్త్రీధనంపై నియంత్రణ ఉండదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఆపద సమయాల్లో వాటిని ఉపయోగించినప్పటికీ, అది స్త్రీలకు చెందిన సంపూర్ణ ఆస్తిగా మిగిలిపోతుందని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది.

2లో..

## సమగ్ర పంటలబీమా ఎక్కడ!

రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

న్యూఢిల్లీ: ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్నవారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరి కొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది.

4లో..

## మరో రికార్డు సృష్టించిన మల్కాజిగిరి నియోజకవర్గం

లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 నామినేషన్లు

దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి మరో రికార్డు సృష్టించింది. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 మంది అభ్యర్థులు 177 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు.

2లో..

# రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్

- గన్‌పార్క్ వద్ద లేఖతో హల్‌చల్
- సిఎం రాజీనామాతో రావాలని సవాల్
- వేడెక్కిన తెలంగాణ రాజకీయం

ఎన్నికల వేళ ఎండలకు తోడు రాజకీయ ప్రచారం కూడా వేడెక్కిస్తోంది. తాజాగా బిఆర్ఎస్ మరో డ్రామాకు తెరతీసింది. పదేళ్లపాటు అధికారంలో ఉండి అప్పులు చేసిన దానికి సమాధానం చెప్పకుండా, కాళేశ్వరం అవినీతిపై మాట్లాడకుండా..ఫోన్ ట్యాపింగ్ దుర్మార్గాలపై పెదవి విప్పకుండా మిన్నకుండా కొత్త డ్రామాలు చేస్తోంది. తాజాగా రైతురుణమాఫీ చేయాలంటూ ఇదిగో నా రాజీనామా అంటూ బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు బయలుదేరారు. గత నాలుగు నెలలుగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌ను నిలదేయడమే లక్ష్యంగా.. చేసిన తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలతో సాగుతోంది.



ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆగస్టు 15 లోపు రుణమాఫీ, ఆరు హామీలు అమలు చేయాలన్నారు. అలాచేసినట్లయితే తన పదవికి రాజీనామా చేస్తానని, రుణమాఫీ చేయకపోతే సీఎం పదవికి రేవంత్ రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.

02

హైదరాబాద్,ఏప్రిల్26(నినాదం):

కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయకుండా ప్రజలను పార్టీ మోసగించిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. బాండు పేపర్లు, సోనియా పేరుతో లేఖ ఇచ్చి మాట తప్పారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజీనామా పత్రంతో హైదరాబాద్ కోకాపేటలోని తన నివాసం నుంచి అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు.

# నీ రాజీనామా రెడీగా పెట్టుకో

హరీష్ రావు తెలివి అరికాళ్లలోకి జారింది

### ఆగస్ట్ 15తో సిద్దిపేటకు పట్టిన శని విరగడ

### మోసం చేయాలనుకుంటే.. అమరవీరుల స్థూపం యాదికొస్తది

హరీష్ డ్రామాలపై మండిపడ్డ రేవంత్ • సోషల్ మీడియా ప్రతినిధుల సిఎం భేటీ



హరీష్ తెలివి మోకాళ్లలో కాదు.. అరికాళ్లలోకి జారినట్టుందంటూ వ్యాఖ్యలు చేశారు. హరీష్.. ఇప్పటికీ చెబుతున్నా.. నీ సవాల్‌ను ఖచ్చితంగా స్వీకరిస్తున్నాం. పంద్రాగస్టులోగా రూ.2లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతాం. నీ రాజీనామా రెడీగా పెట్టుకో అంటూ మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు.

హైదరాబాద్,ఏప్రిల్26(నినాదం ):

02

మోసం చేయాలనుకునే ప్రతీసారి హరీష్‌కు అమరవీరుల స్థూపం గుర్తొస్తది అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి హరీష్‌రావుత గన్‌పార్క్ వద్దకు రావడంపై సీఎం స్పందిస్తూ... హరీష్ మోసానికి ముసుగు అమరవీరుల స్థూపమన్నారు. ఇన్నాళ్లు ఎప్పుడైనా అమరుల స్థూపం దగ్గరకు వెళ్లారా? అని ప్రశ్నించారు. చాంతాడంత లేఖ రాసుకొచ్చి రాజీనామా లేఖ అంటున్నారని.. రాజీనామా లేఖ అలా ఉండదని చెప్పుకొచ్చారు. హరీష్ తన మామ చెప్పిన సీస పద్యమంతా లేఖలో రాసుకొచ్చారంటూ సెటైర్ విసిరారు.

స్పీకర్ ఫార్మాట్‌లో లేకుంటే రాజీనామా లేఖ చెల్లదని సీఎం అన్నారు. హరీష్ రావు తెలివి ప్రదర్శిస్తున్నారని మండిపడ్డారు. పార్టీ నాయకులు, ప్రజలకు కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలు అనుసంధానకర్తలుగా వ్యవహరిస్తున్నారని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హరీశ్‌రావు మోసానికి ముసుగు అమర వీరుల స్తూపం. మోసం చేయాలనుకున్న ప్రతిసారీ ఆయనకు స్తూపం గుర్తొస్తుంది.

హరీశ్ సవాల్‌ను స్వీకరించా.. ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని చెప్పా. ఆ తేదీ తర్వాత సిద్దిపేటకు ఆయన శని వదిలిపోతుందన్నారు. రుణమాఫీ చేయలేకపోతే మాకు అధికారమెందుకు? దానికి రూ.30`40వేల కోట్లు అవుతుంది. కాళేశ్వరంలో మీరు దోచుకున్న రూ.లక్ష కోట్ల కంటే అది ఎక్కువా? హైదరాబాద్ చుట్టూ ఆక్రమించుకున్న వేలాది ఎకరాల కంటే ఎక్కువా?' అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు.

## అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల పరీక్ష ఫలితాలు విడుదల

హైదరాబాద్,(నినాదం):

తెలంగాణలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ) పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్ష ఫలితాలను సర్వీసక కమిషన్ విడుదల చేసింది. అధికారిక వెబ్‌సైట్‌లో ఫలితాలను అందుబాటులో ఉంచింది. రాతపరీక్షలో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితాను టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. ఈ మేరకు కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్ ఒక ప్రకటనలో తెలిపారు.

2లో..

## తెలంగాణలో మండుటెండలు

వచ్చే ఐదురోజులు వడగాలులు

గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు

పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ

వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక

వివరాలు 2లో..

## నేగాళ్లతో దోస్తానా.. పార్టీల్లో చిందులు

### మంగళహాట్ డిఐపై కమిషనర్‌పై వేటు

హైదరాబాద్,(నినాదం):

నేరగాళ్లతో దోస్తీ చేసి, వారికి అండగా నిలవడమే కాకుండా, బర్త్‌డే పార్టీల్లో వారితో కలిసి చిందులేసిన మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డిపై వేటు పడిరది. నేరస్తులతో కలిసి బర్త్‌డే పార్టీలో పాల్గొన్న వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి సస్పెండ్ చేశారు.

# బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్

### ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్

- హస్తం పార్టీ నాయకులు దిగజారి ప్రకటనలు చేస్తున్నరు..
- కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తుందని, ఇటలీకి చెందిన సోనియా గాంధీని దేశ ప్రధాని చేయాలని చూశారన్నారు. మా పార్టీ సోనియా ప్రధాని కావడాన్ని అడ్డుకుందని ఆయన వ్యాఖ్యానించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదు ఇటలీ నేషనల్ కాంగ్రెస్ పార్టీగా కాంగ్రెస్ మారిందని ఆయన విమర్శించారు.

హైదరాబాద్,ఏప్రిల్26(నినాదం):

కాంగ్రెస్ దిగజారి ప్రకటనలు చేస్తుందని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల వ్యవస్థ నిర్వీర్యం చేసింది కాంగ్రెస్ అని, దేశానికి పట్టిన దరిద్రం కాంగ్రెస్.. పదేళ్ల క్రితం ఇటలీ కాంగ్రెస్ ను దేశ ప్రజలు వదులుకున్నారన్నారు కిషన్ రెడ్డి. దేశ ప్రజలు ఈ దరిద్రాన్ని మళ్లీ దరికి చేరనివ్వరని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రిజర్వేషన్లు ఉండవని పిచ్చి వాదనలు చేస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ బ్రిటిష్ సంప్రదాయాలను కొనసాగిస్తుందన్నారు కిషన్ రెడ్డి. దేశాన్ని విభజించు, పాలించు

తరువాయి 2లో..

# రెండోదశ పోలింగ్ పూర్తి

- ఎండల తీవ్రతతో ఉదయమే ఓటేసిన ఓటర్లు
- త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్
- మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం నమోదు
- ఎండల తీవ్రతకు కేరళలో నలుగురు మృతి



న్యూఢిల్లీ, (నినాదం):

దేశవ్యాప్తంగా 13 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 88 పార్లమెంటరీ నియోజకవర్గాల్లో రెండోవిడత పోలింగ్ పూర్తయ్యింది. మధ్యాహ్నం 3 గంటల వరకూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారం మేరకు త్రిపురలో గరిష్టంగా 68.92 శాతం పోలింగ్ నమోదు కాగా, మహారాష్ట్రలో కనిష్టంగా 43.01 శాతం పోలింగ్ నమోదైంది.

తరువాయి 2లో..

## కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

- ప్రభాకర్ రావుకు రెడ్ కార్నర్ జారీ చేయలేదు
- ఊహాగానాల వార్తలతో దర్యాప్తునకు విఘాతం
- ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠా అరెస్ట్
- వివరాలు వెల్లడించిన సిపి శ్రీనివాసరెడ్డి

2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

- పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన హైకోర్టు



# నీ రాజీనామా రెడీగా పెట్టుకో
## హరీష్ రావు తెలివి అరికాళ్లలోకి జారింది

**మొదటిపేజీ తరువాయి**

ఇకపోతే లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో 14 సీట్లలో విజయమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి నిమిషం అలర్ట్‌గా ఉండాలన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ సోషల్ మీడియా కార్యకర్తలతో జరిగిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా భాజపా, భారాసపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా కార్యకర్తల రెక్కల కష్టంతో ఏర్పడిన ప్రభుత్వమిదని.. దాన్ని వారే కాపాడుకోవాలన్నారు. రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ సెమీఫైనల్స్ మాత్రమే. ఇప్పుడు ఫైనల్స్ ఆడుతున్నాం. సెమీస్‌లో బంగ్లాదేశ్ జట్టు లాంటి కేసీఆర్‌ను ఓడిరచాం. ఇప్పుడు పాకిస్థాన్ జట్టు లాంటి మోదీతో కొట్లాడాలి. భాజపా నేతలు అమిత్‌షా, జేపీ నడ్డా సహా ముఖ్యనేతలు తెలంగాణపై ముప్పేట దాడి చేస్తున్నారు. ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగిస్తున్నారు. మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారు. ఇలాంటి అంశాలను సమయస్ఫూర్తితో తిప్పికొట్టాలి. దేవుడు గుడిలో ఉండాలి.. భక్తి గుండెల్లో ఉండాలి. భాజపాది ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం.. దేశంలో రిజర్వేషన్లు రద్దు చేయాలని కుట్ర చేస్తున్నారు. కష్టపడి తెచ్చిన ప్రభుత్వాన్ని కూల్చేయాలని చూస్తున్నారు. రేవంత్ లేకపోతే చాలు.. ఎవరైనా ఫర్వాలేదు అనే పరిస్థితికి భారాస నేతలు వచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో 12 సీట్లలో గెలిపిస్తే ఏడాదిలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ అంటున్నారు.. అదెలా సాధ్యం?ఇక్కడ అల్లాటప్పాగా కూర్చున్నామా? తండ్రి పేరు చెప్పుకొని కుర్చీలోకి వచ్చామా? ఇలాంటి వాటిపై అప్రమత్తంగా ఉంటూ కుట్రలను తిప్పికొట్టాలని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ ఎన్నికలు దేశానికి అత్యంత అవసరం. రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఉద్దేశంతోనే 400 సీట్ల నినాదాన్ని భాజపా చేస్తోంది. రిజర్వేషన్లు రద్దు చేసి ప్రభుత్వరంగ సంస్థలను అదానీ, అంబానీలకు అమ్మేసే కుట్ర జరుగుతోంది.

# రాజీనామా డ్రామాలకు తెరతీసిన హరీష్

**మొదటిపేజీ తరువాయి**

బాండ్లకు కాలం చెల్లిందని సీఎం రేవంత్ రెడ్డి దేవుడిపై ప్రమాణాలు చేస్తున్నారని విమర్శించారు. తన ఎమ్మెల్యే పదవి కంటే ప్రజలకు మేలు జరిగితే మంచిదేనని చెప్పారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, 6 గ్యారంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆరులో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పడం బోగస్ అని విమర్శించారు. తాను రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వస్తున్నాని, సీఎం రేవంత్ రెడ్డి కూడా వచ్చి తన చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. ఈ నేపథ్యంలో గన్‌పార్క్‌కు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అయితే గన్‌పార్క్ వద్ద ఎక్కువ మంది గుమికూడ వద్దంటూ పోలీసులు వారిని అక్కడి నుంచి బయటకు పంపివేసారు. దీంతో పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకున్నది. గన్‌పార్క్‌కు వద్దకు తమను అనుమతించకపోవడంతో అసెంబ్లీ వద్ద ఆందోళన చేసేందుకు బీఆర్ఎస కార్యకర్తలు సిద్ధమయ్యారు. దీంతో అక్కడి నుంచి కూడా వారిని బలవంతంగా పంపించివేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించి తన రాజీనామా పత్రంతో అమరుల స్తూపం వద్దకు వచ్చానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, వివేకానంద, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుతో ఆయన హరీశ్ రావు అసెంబ్లీ ఎదురుగా ఉన్న గన్‌పార్క్ వద్దకు వచ్చారు. అనంతరం అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇద్దరి రాజీనామా పత్రాలను మేధావుల చేతుల్లో పెడదామన్నారు. ఆగస్టు 15లోగా రుణమాఫీ, ఆరు గ్యారంటీలు అమలు చేయాలన్నారు. హామీలు అమలు చేస్తే తన రాజీనామా లేఖను స్పీకర్‌కు ఇవ్వాలని చెప్పారు. అమలు చేయకపోతే రేవంత్ రెడ్డి తన రాజీనామా లేఖను గవర్నర్‌కు ఇవ్వాలన్నారు.

# అసిస్టెంట్ ఇంజినీర్ పోస్టుల పరీక్ష ఫలితాలు విడుదల

**మొదటిపేజీ తరువాయి**

సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన అభ్యర్థుల జాబితాను త్వరలోనే వెల్లడిరచనున్నట్లు ఆయన తెలిపారు. తిరస్కరణకు గురైన లేదా అనర్హులైన అభ్యర్థుల వివరాలను జనరల్ ర్యాంకింగ్ జాబితాలో పొందుపరచలేదని ఆయన వెల్లడిరచారు. తెలంగాణలో 833 అసిస్టెంట్ ఇంజినీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, సెప్టెంబరు 12న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. అభ్యర్థుల నుంచి సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు 21 వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఈ ఉద్యోగాల భర్తీకి 2023 అక్టోబరు 18, 19, 20 తేదీల్లో సివిల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాల్లో అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ), టెక్నికల్ ఆఫీసర్ (టీవో), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ (జేటీవో) ఉద్యోగాల భర్తీకి పరీక్షలు జరిగాయి. ఇక మెకానికల్ విభాగానికి అక్టోబరు 26న పరీక్ష నిర్వహించారు. ఇకపోతే తెలంగాణలో గ్రూప్`1 ప్రిలిమినరీ పరీక్షను ముందుగా నిర్ణయించిన షెడ్యూలు ప్రకారమే నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ పరీక్ష నిర్వహణకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే గ్రూప్`1 ప్రిలిమినరీ పరీక్ష తేదీని టీఎస్‌పీఎస్సీ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీనిప్రకారం జూన్ 9న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించాల్సి ఉంది. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లు కూడా వచ్చే నెలాఖరు లోగా విడుదల చేయాలని కమిషన్ అధికారులు భావిస్తున్నారు.

# నేగాళ్లతో దోస్తానా..పార్టీల్లో చిందులు

**మొదటిపేజీ తరువాయి**

గత ఏడాది కాలంగా మంగళ్‌హాట్ పోలీస్టేషన్‌లో డీఐగా పనిచేస్తున్న మహేందర్ రెడ్డిపై పలు అవినీతి ఆరోపణలు ఉన్నాయి. అతడు గ్యాంబ్లింగ్ హౌస్ నిర్వాహకులతో చెట్టాపట్టాలు, గంజాయి విక్రేతలు, సట్టా నిర్వాహకులు, రౌడీషీటర్లు, బెల్ట్ షాపుల నిర్వాహకులతో దోస్తీ పెట్టుకున్నాడు. మహేందర్‌రెడ్డి గంజాయి విక్రేతలతో స్నేహంగా ఉంటూ వారికి రక్షణగా ఉన్నాడన్న ఆరోపణలు కూడా వచ్చాయి. వీటికి బలం చేకూరేలా సదరు డీఐ మహేందర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు, పేకాట స్థావరంలో జరుపున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఉన్నతాధికారులు అంతర్గత విచారణ జరిపిన అనంతరం డీఐ మహేందర్‌రెడ్డిని సస్పెండ్ చేస్తూ సీపీ ఆదేశాలు జారీ చేశారు.

# మరో రికార్డు సృష్టించిన మల్కాజిగిరి నియోజకవర్గం

**మొదటిపేజీ తరువాయి**

హైదరాబాద్: దేశంలోనే అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గమైన మల్కాజిగిరి మరో రికార్డు సృష్టించింది. రాష్ట్రంలో ఈనెల 25న నామినేషన్ల ప్రక్రియ ముగిసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలకు సంబంధించి 893 మంది అభ్యర్థులు 1488 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన ప్రక్రియ నేడు కొనసాగుతోంది. ఈనెల 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగనుంది. మల్కాజిగిరి లోక్ సభ స్థానానికి అత్యధికంగా 114 మంది అభ్యర్థులు 177 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. రాజధాని పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజ్గిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలకు మొత్తంగా 316 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మల్కాజిగిరి ఎంపీ స్థానానికి చివరి రోజు 61 మంది అభ్యర్థుల 91 సెట్ల నామినేషన్లు అందజేశారు. ఇందులో ఇన్ని నామినేషన్లు తిరస్కరించబడతాయో కాసేపట్లో తేలనుంది.మల్కాజిగిరి స్థానంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తరఫున పట్నం సునీతారెడ్డి బరిలోకి దిగారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమేనని ఇక్కడ కూడా తప్పకుండా గెలుస్తామని ఆమె ధీమా వ్యక్తం చేస్తురు. అదే స్థాయిలో ప్రచారం జోరుగా కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ఇక్కడి నుంచి గెలిచి ఎంపీ అయిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు.మరోవైపు బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఇప్పటికే భారీ బహిరంగ సభ పెట్టారు. దేశ ప్రధాని మోదీ కూడా ప్రచారానికి హాజరయ్యారు. బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పక్కా లోకల్ అంటూ.. మిగితా అభ్యర్థులకు ఈ నియోజకవర్గానికి సంబంధం లేదని చెబుతున్నారు. గెలిచిన ఓడిన ప్రజలతో ఉండేది తానే అంటూ ప్రజల్లోకి వెళ్తున్నారు.

# తెలంగాణలో మండుటెండలు

**వచ్చే ఐదురోజులు వడగాలులు**
**గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదు**
**పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ**
**వాతావరణశాఖ అధికారుల హెచ్చరిక**

హైదరాబాద్ : తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. ఈవచ్చే అయిదు రోజులు తెలంగాణలో వడ గాల్పులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్‌లో వాతావరణం కేంద్రం పేర్కొంది. తెలంగాణలో ఎండల తీవ్రత పెరగడంతో పాటు, రాగల ఐదురోజుల పాటు వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వచ్చే ఐదు రోజులు రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలుగా నమోదయ్యే ఛాన్స్ ఉందని వెల్లడిరచింది.ఈ క్రమంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అదే సమయంలో అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావొద్దని హెచ్చరించింది. రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఏర్పడుతుండడంతో ఉష్ణోగ్రతుల పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. అదే సమయంలో ఆదివారం నుంచి సోమవారం వరకు పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, వనపర్తి జోగులాంబ జిల్లాల్లో.. శనివారం మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో వడగాలులు వీస్తాయంటూ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. 28న నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయంటూ ఆరెంజ్ అలెర్ట్ జారీ అవగా.. పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. అలాగే, ఆదివారం కుమ్రంభీం,



ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. 29న నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాలు, 30న కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలకు వడగాలులు వీస్తాయని చెప్పింది.

సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని చెప్పింది. భూపాలపల్లి, ములుగు, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అవకాశాలు కురిసే ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.



# రెండోదశ పోలింగ్ పూర్తి

**మొదటిపేజీ తరువాయి**

కాగా, అసోంలో 60.32 శాతం, బీహార్‌లో 44.24 శాతం, ఛత్తీస్‌గఢ్‌లో 63.32 శాతం పోలింగ్ నమోదైంది. జమ్మూకశ్మీర్‌లో 57.76 శాతం పోలింగ్ నమోదు కాగా, కర్ణాటకలో 50.93, కేరళలో 51.64 శాతం, మధ్యప్రదేశ్‌లో 46.50 శాతం, మణిపూర్‌లో 68.48 శాతం, రాజస్థాన్‌లో 50.27 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 44.13 శాతం, పశ్చిమ బెంగాల్‌లో 60.60 శాతం పోలింగ్ నమోదైంది. ఉదయం 7 గంటలకు మొదలైన పోలింగ్ సాయంత్రం 5 గంటల వరకూ కొనసాగనుంది. అయితే అప్పటికే క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం కల్పించారు. లోక్‌సభ ఎన్నికలకు రెండో విడత పోలింగ్ శుక్రవారం కొనసాగింది. కేరళ 20, కర్ణాటక 14, రాజస్థాన్ 13 , ఉత్తర్ ప్రదేశ్ 8,మహారాష్ట్ర 8,మధ్యప్రదేశ్ 7, అస్సాం 5, బీహార్ 5, వెస్ట్ బెంగాల్ 3, ఛత్తీస్ ఘడ్ 3, జమ్మూకశ్మీర్ 1,మణిపూర్ 1,త్రిపుర 1 లోక్ సభ స్థానాలకు ఓటింగ్ కొనసాగింది.. ఉదయం 7 గంటల నుంచే పోలింగ్ ప్రారంభమైంది. సామాన్య ప్రజలతోపాటు ప్రముఖులు కూడా పోలింగ్ కేంద్రాల వద్దకు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మరోవైపు ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచే నిప్పుల కుంపటిని తలపిస్తోంది. మండే ఎండను లెక్కచేయని ఓటర్లు క్యూలో నిల్చొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ క్రమంలో కేరళలో పోలింగ్ ప్రారంభమైన తర్వాత నలుగురు వ్యక్తులు కుప్పకూలి ప్రాణాలు విడిచారు. మరణించిన వారిలో ముగ్గురు ఓటర్లు కాగా.. ఒకరు పోలింగ్ ఏజెంట్ ఉన్నారు. పాలక్కాడ్‌లోని ఒట్టపాలెంలో 68 ఏళ్ల ఓటరు ఓటు వేసిన తర్వాత కుప్పకూలిపోయాడు. వెంటనే ఆసుపత్రికి తరలించినప్పటికీ అతడు మరణించినట్లు వైద్యులు తెలిపారు. కాగా ఒట్టపాలెంలో శుక్రవారం 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది. కోజికోడ్ టౌన్ బూత్ నంబర్ 16లో ఓ పార్టీ పోలింగ్ ఏజెంట్ అనీస్ అహ్మద్ (66) కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందాడు. కోజికోడ్‌లో 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైంది.మలప్పురం జిల్లా తిరూర్‌లో,63 ఏళ్ల మదర్సా ఉపాధ్యాయుడు ఓటు వేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత కుప్పకూలిపోయి ప్రాణాలు విడిచాడు. శుక్రవారం తిరుర్‌లో 34 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. అదేవిధంగా అలప్పుజా జిల్లా అంబలప్పుజాలో 76 ఏళ్ల వృద్ధుడు ఓటేసి ఇంటికి తిరిగి వచ్చిన తర్వాత మరణించాడు. అంబలప్పుజలో శుక్రవారం 33 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. మరోవైపు రెండో విడత ముమ్మరంగా సాగుతోంది. 13 రాష్ట్రాలలో 88 లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో మధ్యాహ్నం 1గంటల వరకు సుమారు 35 శాతం పోలింగ్ నమోదైంది.



# కొనసాగుతున్న ఫోన్‌ట్యాపింగ్ విచారణ

హైదరాబాద్:

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ... ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోందన్నారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయలేదని స్పష్టం చేశారు. ఊహాగానాలతో దర్యాప్తును ఇబ్బంది పరుస్తున్నారని అన్నారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. రాజకీయ నేతల ప్రమేయంపై కూడా దర్యాప్తు కొనసాగుతుందని చెప్పారు. ప్రభాకర్ రావును పట్టుకోవడం లేదనేది వార్త అవాస్తవమన్నారు. ప్రభాకర్ దర్యాప్తు అధికారులకు అందుబాటులోకి రాలేదని.. సరైన సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసు వివరాలు వెల్లడిస్తామని చెప్పుకొచ్చారు. ప్రభాకర్ రావు ఎక్కడున్నాడో ఇప్పటివరకు తెలియదన్నారు. ఈ కేసులో నిందితులంతా చాలా స్మార్ట్‌గా, ఇంటలిజెంట్‌గా వ్యవహరించారని తెలిపారు. తమ శక్తి మేరకు ఈ కేసులో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. వ్యక్తిగత జీవితాలకు భంగం కలిగించేలా టాపింగ్ చేశారన్నారు. వ్యక్తిగత జీవితాలలోకి ప్రవేశించడం అనేది ఘోరమైన నేరమన్నారు. నలుగురు పోలీస్ ఆఫీసర్స్ ప్రమేయం ఉందని.. వారిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఈ కేసులో మరి కొంత మంది పోలీసులను సాక్షులగా పెట్టామన్నారు. సాక్షుల స్టేట్మెంట్లను రికార్డ్ చేశామన్నారు. అలాగే ప్రభాకర్ రావుపై ఎల్‌వోసీ జారీ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు.ఇదిలావుంటే ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ గా చేసుకొని మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో మాటల్లో పెట్టి మొబైల్ స్నాచింగ్, నగదు చోరీ చేస్తున్నారని విచారణలో తెలిసిందన్నారు. రాత్రి 10 గంటలు తరువాత ఈ మొబైల్ స్నాచింగ్ చేస్తున్నట్లు గుర్తించామన్నారు. మూడు కమిషనరేట్ లలో ఇలా మొబైల్ స్నాచింగ్ చేస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ లో సీపీ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజుకు 3 నుండి నాలుగు కేసులు నమోదు అయ్యాయని అన్నారు. ఇంటర్నేషనల్ మొబైల్ స్నాచింగ్ ముఠాగా గుర్తించామని వెల్లడిరచారు. 7 కేసులు హైదరాబాద్ లో మొబైల్ స్నాచింగ్ చేసినట్లు గుర్తించామని తెలిపారు. బైక్ దొంగతనం కేసు ఎల్బీ నగర్ కేసు ను ఛేదించామని అన్నారు. సూడాన్ దేశానికి చెందిన 5 మంది ఇల్లిగల్ గా హైదరాబాద్ లో ఉంటున్నట్లు గుర్తించామన్నారు. హైదరాబాద్ లో దొంగతనం చేసిన మొబైల్స్ ను సూడాన్ కి పంపుతున్నారని విచారణలో తెలిసిందన్నారు. నిరుద్యోగ యువతకు జీతాలు ఇచ్చి మొబైల్ స్నాచింగ్ కి చేయిస్తున్నట్టు సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులకు బెయిల్ నిరాకరణ

రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిన ఫోన్ ట్యాంపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులుగా ఉన్న వ్యక్తులు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చేటుచేసుకుంది. ఈ కేసులో నిందితులుగా ఉన్న భుజంగరావు, తిరుపతన్న, ప్రణీత్ రావులకు నాంపల్లి కోర్టులో ఇటీవలె బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ బెయిల్ పిటిషన్ పై 24న తేదీని కోర్టులో వాదనలు ముగిశాయి. కాగా, కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేసింది. అయితే ఈ కేసులో నిందితుల వాదనతో ఏకీభవించని కోర్టు.. వారు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసింది. ఈకేసులో నిందితులకు బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని పోలీసులు కోర్టులో వెల్లడిరచారు. సాక్ష్యాలు తారుమారు అయ్యే అవకాశం ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయవద్దని పోలీసులు కోర్టును కోరారు. దీంతో ఇరువురి వాదనలు విన్న కోర్టు వారి బెయిల్ పిటిషన్లను తిరస్కరించింది.ప్రస్తుతం కేసు విచారణ కీలక దశలో ఉందని పోలీసులు కోర్టులో వెల్లడిరచారు. అయితే ఈ కేసులో ఏ4గా ఉన్న రాధాకిషన్ రావు కూడా బెయిల్ కోరుతో నాంపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, రాధాకిషన్ రావు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణను న్యాయస్థానం ఈ నెల 29వ తేదీకి వాయిదా వేసింది.



# భార్య తెచ్చిన "స్త్రీధనం"పై భర్తకు హక్కులేదు

**మొదటిపేజీ తరువాయి**

ఒక మహిళ పోగొట్టుకున్న బంగారానికి బదులుగా రూ.25 లక్షలు చెల్లించాలని ఒక వ్యక్తిని కోర్టు ఆదేశించింది. భర్తలు తమ భార్యలకు 'స్త్రీ ధన్'ని తిరిగి ఇవ్వాల్సిన నైతిక బాధ్యతను ఎత్తి చూపింది. తన వివాహం సమయంలో తన కుటుంబం 89 సవర్ల బంగారం గిఫ్టుగా ఇచ్చిందని, తన తండ్రి రూ. 2 లక్షల చెక్కుని తన భర్త బహుమతిగా ఇచ్చారని మహిళ పేర్కొంది. అయితే, తన బంగారు ఆభరణాలన్నింటిని తన భర్త స్వాధీనం చేసుకుని, భద్రపరిచే నెపంతో అతని తల్లికి ఇచ్చాడని చెప్పింది. అయితే, తన భర్త, అత్తగారు వారి ఆర్థిక సమస్యలను తీర్చుకోవడానికి తన బంగారాన్ని దుర్వినియోగం చేశారని పేర్కొంది.2011లో కుటుంబ న్యాయస్థానం ఈ కేసును విచారించి మహిళ బంగారు ఆభరణాలని భర్త, అతని తల్లి దుర్వినియోగం చేశారని సదరు మహిళకు అనుకూలంగా తీర్పు చెప్పింది. అయితే, మహిళ తన వాదనల్ని రుజువు చేయలేదని పేర్కొంటూ కేరళ హైకోర్టు ఈ నిర్ణయాన్ని పాక్షికంగా రద్దు చేసింది. స్త్రీధనం అనేది మహిళ ఆస్తిగా మిగిలిపోతుందని, దానిపై భర్తకు నియంత్రణ ఉండదనే సూత్రాన్ని సమర్థిస్తూ ఆ మహిళ సుప్రీంకోర్టుని ఆశ్రయించింది. వివాహంలో నమ్మకం, పరస్పర అవగాహన అవసరమని, మొదటి నుంచి స్త్రీ తన భర్తను విశ్వసించలేదని భావించడం అసంభవమని కోర్టు పేర్కొంది. గతంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం విమర్శించింది. పెళ్లి ఫోటోలను చూస్తే సదరు మహిళ అత్తగారింటికి తగినంత నగలను తీసుకువచ్చినట్లు పేర్కొంది. కాలక్రమేణా జీవన వ్యయం పెరుగుదలను పరిగణలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, 2009లో రూ. 8.90 లక్షల విలువైన 89 సవర్ల బంగారానికి బదులుగా మహిళకు రూ. 25 లక్షలు చెల్లించాలని ఆదేశించింది.

# బ్రిటిష్ వారసత్వాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్

**మొదటిపేజీ తరువాయి**

విధానాన్ని అవలంభిస్తుంది కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ వాళ్లు ఇటలీ కోసం పుట్టారు.. ఇటలీ కోసమే చస్తారన్నారు. అంతేకాకుండా..'ముస్లీం రిజర్వేషన్స్ ను ఏ ప్రాతిపాదికనా తీసుకువచ్చారు.. రాజ్యాంగాన్ని అవమానపరిచి.. జమ్మూ కాశ్మీర్ లో జిన్నా రాజ్యాంగాన్ని నడిపించారు.. బీజేపీ రిజర్వేషన్స్ తొలగిస్తుందని చెబితే నమ్మే వారు దేశంలో లేరు.. తప్పుడు ప్రచారాలతో కుట్ర పూరితంగా కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతుంది.. తెలంగాణలో బీసీల రిజర్వేషన్స్ కు ఎవరు గండీ కొడుతున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలి.. రాహుల్ గాంధీని ప్రశ్నిస్తున్న.. బీసీ రిజర్వేషన్స్ పేరుతో అన్యాయం జరగుతుందా కాదా చెప్పాలి.. తెలంగాణలో రిజర్వేషన్స్ పేరుతో తప్పుడు మాటలు చెబుతున్నారు.. మదమెక్కి మాట్లాడుతున్నారా.? %Gనవీజ% లో దాదాపు 50 సీట్లు బీసీలకు ఇవ్వాలి.. అందులో 30 ఇచ్చారు.. మిగతా ఎంఐఎం పార్టీ తొత్తులకు ఇచ్చారు.. దమ్ము ధైర్యం ఉంటే.. ముస్లీం రిజ్వరేషన్స్ రద్దు చెయ్యి రేవంత్.. బీసీ సీట్లలో ముస్లీంలకు సీట్లు ఇస్తూ.. బీసీలను అణగదొక్కుతున్నారు.. మీకు మా పార్టీ గురించి మాట్లాడే హక్కు ఉందా.. మీది ఇటలీ కాంగ్రెస్.. మాది పక్కా లోకల్ పార్టీ.. నోటికి ఏదొస్తే అది మాట్లాడితే చూస్తూ కూర్చుంటాం అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా అధికారంలోకి వచ్చే అవకాశం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశాన్ని మతపరమైన శక్తులకు, విదేశీ శక్తులకు పెద్దపీట వేస్తారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న దగ్గర కూడా కాంగ్రెస్ మీద ఎక్కడ ఆశ లేదు.. అంబేద్కర్ రాజ్యాంగాన్ని పటిష్టం చేశాం.. అంబేద్కర్ ను బ్రతికి ఉన్నప్పుడు అవమానించారు.. చనిపోయాక కూడా అవమానించారు.. అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వడానికి బీజేపీనే కారణం.. పీవీ నరసింహారావు శవాన్ని పార్టీ ఆఫీస్ దగ్గరికి రానివ్వకుండా చేశారు సోనియా.. దివంగత ప్రధానులు అందరికీ ఢల్లీలో ఘాట్ లు ఉన్నాయి.. కానీ పీవీకి లేదు.. మీరు అవమానించిన పీవీకి మేము భారతరత్నతో గౌరవించాం.. మాది రిజ్వరేషన్స్ తీసే పార్టీ కాదు.. రిజర్వేషన్స్ కల్పించే పార్టీ.. నిజంగా ఛార్జ్ షీట్ తీయాలంటే కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపైన ఛార్జ్ షీట్ తీయాలి.. ముస్లీం రిజర్వేషన్స్ బారాబర్ తీసేస్తాం.. మతపరమైన రిజర్వేషన్స్ రాజ్యాంగ విరుద్ధం అని హై కోర్ట్ తీర్పు ఇచ్చింది.. హై కోర్ట్ చెంపపెట్టులాంటి తీర్పు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి సిగ్గు లేదు.. హై కోర్ట్ తీర్పుపైన సుప్రీం కోర్ట్ కు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.. ప్యాంట్, టీ షర్ట్స్ వేసుకున్నంత మాత్రాన రాహుల్ గాంధీకి ఫాలోయింగ్ పెరగదు.. రాహుల్ గాంధీ



పైన ట్రోల్స్ ను యువకులు ఎంజాయ్ చేస్తారు..' అని కిషన్ రెడ్డి తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన బండ అక్షయ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా విడుదలైన ఇంటర్ ఫలితాలలో బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి 33వ వార్డు చెందిన బండ అక్షయ 470 మార్కుల గాను 467మార్కులు సాధించి సత్త చాటింది. హనుమాన్ బస్తీ 33వ వార్డుకు చెందిన బండ సంతోష్ నర్మద ల కూతురు బండ అక్షయ ఎంపిసి లో 470గాను 467 మార్కులు సాధించి తాను చదివిన క్యాంపస్ లో రెండో స్థానంలో నిలిచి తను చదువుకున్న కళాశాల పేరును,పుట్టి పెరిగిన బెల్లంపల్లి పేరును నిలబెట్టిందని కౌన్సిలర్ పోలు పద్మావతి, శ్రీనివాస్ లు శుక్రవారం ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతి ఒక్కరు తల్లిదండ్రుల మాట విని చదువుకోవాలని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లకు చెడు వ్యసనాలకు,ఫోన్ లకు,ఆల్కహాల్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు.

## హనుమాన్ దేవాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి వంశీకృష్ణ ప్రత్యేక పూజలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల సందర్భంగా తాండూరు మండలం కిష్టంపేట హనుమాన్ దేవాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కిష్టంపేట హనుమాన్ దేవాలయం నుండి ఐబి చౌరస్తా వరకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆధ్వర్యంలో రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వంశీ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికై పార్లమెంట్ లో తన గళం విప్పుతారని,నిత్యం అందుబాటులో ఉండి అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల చారి,మాజీ ఎమ్మెల్సి పురాణం సతీష్,తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంచిర్యాల పట్టణంలో హెూటళ్లపై నియంత్రణ సాధించని ఫుడ్ ఇన్స్పెక్టర్ అధికారులు

**మంచిర్యాల:** మంచిర్యాల పట్టణంలో విస్తృత స్థాయిలో హెూటల్లు నెలకొన్నాయి. మంచిర్యాల్ జిల్లా ఏర్పడిన నాటి నుండి హెూటల్లో నిర్వహణ ఇష్ట రాజ్యాంగ జరుగుతుంది. కనీసం లేబర్ ఆఫీస్ కార్యాలయం నుండి హెూటల్ యజమాన్యం లేబర్ సర్టిఫికెట్ కూడా తీసుకోలేని పరిస్థితిలో హెూటల్ నిర్వహణ జరుగుతుంది. మంచిర్యాల పట్టణంలో దాదాపుగా 2లక్షల 80 వేల జనాభా ఉంది. వీరే కాకుండా ఇతర ప్రాంతాల నుండి ప్రభుత్వ కార్యాలయంలో విధుల కోసం జనం వస్తూ వెళుతుంటారు. అంతేకాకుండా రవాణా జరిపి వాహనాలు ప్రయాణించే వ్యక్తులు హెూటలలో భోజనం చేస్తూ ఉంటారు. ఇలాంటి అవకాశాలను దృష్టిలో ఉంచుకొని కొంతమంది హెూటల్ యజమానులు నాసిరకం సరుకులతో అల్పాహారం అలాగే భోజనం తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం ఆడుతున్నారు. అల్పాహారాన్ని మరియు భోజనాన్ని అత్యధిక ధరతో విక్రయిస్తూ సరైన భోజనాలు అందించడం లేదు. ఇవే కాకుండా తినే ఫ్రూట్స్ లో అనేక రసాయనాలు కలిపి కొంతమంది బడా వ్యాపారులు మాగబడుతున్నారు. మాంసం విక్రయించే దుకాణాల్లో కూడా చనిపోయిన జంతువుల యొక్క మాంసాన్ని అమాయక ప్రజలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. వీటిని ప్రజలు తినడం వలన వారికి అనేక రకాల జబ్బులు వచ్చే అవకాశం ఉంది. మంచిర్యాల జిల్లాలో విధులు నిర్వహించవలసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది అడపాదడపా చెకింగ్ లు తప్పితే పూర్తిస్థాయిలో చెకింగ్ లు చేపట్టడం లేదు. దీనికి కారణం వీరికి వివిధ హెూటల నుండి లంచాల రూపంలో హెూటల్ యాజమాన్యాలు నెలకు ఇంత అని చెల్లిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అలాగే తూనికలు కొలతల శాఖ జిల్లా అధికారుల సైతం అధిక ధరలు విక్రయిస్తున్న హెూటల్ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాల్సి ఉండగా వీరు కూడా సక్రమంగా విధులు నిర్వర్తించడం లేదు. అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడంతో హెూటల్ యాజమాన్యాలు వారి ఇష్ట రాజ్యంగా హెూటల్లో నిర్వహిస్తూ ప్రజల జీవితంలో చీకటి నింపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు హెూటల్ యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ ఎన్జీవో సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యం

### మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ విస్తృత ప్రచారం



**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ విస్తృత ప్రచారంను నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా శుక్రవారం మాజీ కార్పొరేటర్ ఎన్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి డివిజన్‌లోని బాల సరస్వతి నగర్‌లో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేస్తూ, పాదయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుపై ఓటు వేసి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, స్థానికులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తెలంగాణ ఆత్మ కాదు

# రాష్ట్రానికి పట్టిన శని

- దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నది మోదీ ప్రభుత్వమే
- అంబేద్కర్‌ను అవమానించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ లను బుద్ది చెప్పండి
- మానకొండూరు 'దళిత సమ్మేళనం'లో బండి సంజయ్ హాట్ కామెంట్స్




**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ మరో సారి హాట్ కామెంట్స్ చేశారు. ఐఎన్ సీ అంటే "ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని ఎద్దేవా చేశారు. అసలు కాంగ్రెస్ పార్టీ ఇండియాది కాదని, బ్రిటోషోడు స్థాపించారని చెప్పారు. అలన్ ఆక్టేవియన్ హ్యూమ్ అనే బ్రిటీష్ సివిల్ సర్వంట్ కాంగ్రెస్ పార్టీని స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు. బ్రిటీష్ పార్టీని ఇటలీ నేత ఏలుతున్నరని పేరులోనే భారతీయతను సంతరించుకున్న పార్టీ బీజేపీ. ఈ దేశ ముద్దు బిడ్డలు వాజ్ పేయి, అద్వానీ స్థాపించిన పార్టీ బీజేపీ. మరి కాంగ్రెస్‌లో భారతీయత ఎక్కడుంది అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను ఏలుతున్న గాంధీ కుటుంబం డూప్ అని... మహాత్మాగాంధీ అసలు సిసలైన గాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పొరపాటున అధికారంలోకి వస్తే.. పేదలు సహా ఎవరు చనిపోయినా... వారి ఆస్తిలో 55 శాతం కాంగ్రెస్ గుంజుకోవాలని కుట్ర చేస్తోందని హెచ్చరించారు.. ఇదే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ విదేశాంగ విభాగం ఇంఛార్జీ శ్యాం పిట్రోడా స్పష్టం చేశారని గుర్తు చేశారు. మోదీ హయాంలోనే దేశానికి, ధర్మానికి రక్ష అని చెప్పిన బండి సంజయ్.. ఈ దేశంలో శాంతిభద్రతలు కొనసాగుతున్నాయంటే దేశం సురక్షితంగా ఉందంటే అది మోదీ చలువేనని ఏ జవాన్ ను అడిగినా చెబుతారని పేర్కొన్నారు. ఈరోజు మధ్యాహ్నం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మానుకొండూరులో నిర్వహించిన 'దళిత సమ్మేళనం'కు బండి సంజయ్ తోపాటు ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, మాజీ అధ్యక్షులు కొప్పు భాష, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర నాయకులు సురేష్, శ్రీనివాస్, సొల్లు అజయ్ వర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా దళిత సమ్మేళనంలో బండి సంజయ్ చేసిన ప్రసంగం తెలంగాణ వస్తే దళితుడిని సీఎం చేస్తానని హామీ ఇచ్చి ఓట్లు దండుకున్న కేసీఆర్ దళితులను మోసం చేశారు. మాట ఇస్తే తల నరుక్కుంటానే తప్ప మాట తప్పనన్న కేసీఆర్ ఎన్నడైనా మాట మీద నిలబడ్డారా దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఓట్లు దండుకుని చివరకు అభివృద్ధి పేరుతో దళితుల భూమినే గుంజుకున్న చోర్ కేసీఆర్. అంబేద్కర్ జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు కూడా హాజరుకాని అహంకారి కేసీఆర్. ఆనాడు కనీసం దళిత సంఘాలు కేసీఆర్ ను నిలదీయకపోవడం బాధాకరం. అంబేద్కర్ రాజ్యాంగాన్ని తూ.చ తప్పకుండా అమలు చేసే పార్టీ బీజేపీ. రాజ్యాంగాన్ని మారుస్తామని ఏ ఫాల్తుగాడు అన్నా సహించేది లేదు.. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న మహానేత మోదీ. ప్రధాని పదవి అంబేద్కర్ భిక్షేనని నిండు పార్లమెంట్ లో చాటి చెప్పిన నేత మోదీ. పూచీకత్తు లేకుండా బ్యాంకుల ద్వారా రూ.5 కోట్ల రునాలిస్తూ ప్రతి ఏటా 1.25 లక్షల మందిని పారిశ్రామిక వేత్తలుగా మారుస్తున్న ప్రభుత్వం బీజేపీదే. కాంగ్రెస్ హయాంలో 50 మందికి మించి విదేశీ విద్యను అభ్యసించే అవకాశం లేకపోతే.. ఆ సంఖ్యను వందల్లో పెంచిన నాయకుడు మోదీ. విద్యార్థుల స్కాలర్ షిప్పుల కోసం రూ.50 వేల కోట్లను కేటాయించిన సర్కార్ మోదీదే. ఆ స్కాలర్ షిప్పుల సొమ్ములో 40 శాతం మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని కోరినా కేసీఆర్ పట్టించుకోలే. నేరుగా తనకే దళితుల సొమ్ము ఇవ్వాలని కండిషన్ పెట్టి దళితులను చదువుకు దూరం చేసిన దుర్మార్గుడు కేసీఆర్. అందుకే కేసీఆర్ కు ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారు. అన్నారు.

## భూ అక్రమాదారుల పోలీస్ కస్టడీ



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు అరెస్ట్ అయి జైలులో ఉన్న నిందితులిద్దరైన మూల తిరుమల రెడ్డి , లంక శేఖర్ లను కోర్ట్ ద్వారా 24 గంటల పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ వారి ఇళ్లల్లో సోదాలు నిర్వహించి పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు. నకిలీ ధృవపత్రాలు సృష్టించి, ఇదివరకే విక్రయించిన భూమిని తిరిగి ఆక్రమించినందుకు గాను బాధితుడు కరీంనగర్ జిల్లా గన్నేరువరం గ్రామానికి చెందిన తెల్ల రాజయ్య 54, తండ్రి బక్కయ్య, పవర్ లూమ్ నందు కార్మికుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కరీంనగర్ రూరల్ పోలీసులు, నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అందులో ఇద్దరిని ఏ 1 ఏ 2గా ఉన్న కరీంనగర్ తీగలగుట్టపల్లి కి చెందిన మూల తిరుమలరెడ్డి 53, కరీంనగర్ విద్యారణ్యపురి కాలనీ రోడ్ నం . 03 కి చెందిన లంక శేఖర్ 52 లను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరు పరచగా కేసును పరిశీలించిన గౌరవ మెజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ విధించగా, కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ నిందితులిద్దరినీ కరీంనగర్ జైలుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే కేసుకు సంబందించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను నిందితులిద్దరని కోర్టు అనుమతి ద్వారా పోలీస్ కస్టడీకి తీసుకున్న రూరల్ ఇన్స్పెక్టర్ ఏ ప్రదీప్ కుమార్ శుక్రవారంనాడు వారి ఇళ్లల్లో సోదాలు జరిపి కేసుకు సంబందించిన పలు కీలక డాక్యుమెంట్లను స్వాధీన పరుచుకున్నారు.

## 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

### పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్

**పెద్దపల్లి ప్రతినిది, ఏప్రిల్ 26( నినాదం న్యూస్):** పెద్దపల్లి (ఎస్.సి.) పార్లమెంటు స్థానంలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 63 మంది అభ్యర్థులు 109 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని తెలిపారు. శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి నిబంధనల ప్రకారం వివరాలు పూర్తిగా సమర్పించిన 49 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని తెలిపారు. అసంపూర్తిగా వివరాలు , ఈసీ నిబంధనలు పాటించని కారణంగా 14 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

## ప్రజా ఆశీర్వాద సభలను విజయవంతం చేయండి

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం మంచిర్యాల,నస్పూర్ లో ఏర్పాటు చేసిన సభలను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పిలుపునిచ్చారు. శుక్రవారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాలలోని రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలో ప్రజా ఆశీర్వాద సభ,నస్పూర్ పరిధిలో కార్మిక గర్జన సబలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి దీపదాస్ మున్షి,ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,ఎమ్మెల్యేలు తదితర ముఖ్య నేతలు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సభలకు జిల్లాలోని పార్టీ శ్రేణులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా విపక్ష పార్టీలు తప్పుడు సమాచారం చేస్తు తనపై అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. తాను ఎన్నికల నియమావళిని ఎప్పుడు ఉల్లంఘించలేదని వివరణ ఇచ్చారు. ఓ ఆలయానికి విరాళం ఇవ్వడాన్ని వివాదాస్పదం చేయడం తగదని అన్నారు. వాస్తవాలు తెలుసుకుని ఆరోపణలు చేయాలని ఆయన ప్రతిపక్షాలకు హితవుపలికారు. తనపై కేసులు కొత్తేమి కాదని విద్యార్థి దశ నుంచి నేటి వరకు ప్రజాక్షేత్ర పోరాటంలో అనేక కేసులు నమోదు అయ్యాయని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధి కోసం భారీ ఎత్తున నిధులు తీసుకువచ్చానని గుర్తు చేశారు. ఎన్నికల కోడ్ లేకపోతే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభం అయ్యేవని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే ఓటర్లను



వేడుకున్నారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ పలువురు నేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు సురేఖ ల ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

## రెగ్యులర్ సబ్ రిజిస్టర్ని అపాయింట్మెంట్ చేయని ఉన్నతాధికారులు

**మంచిర్యాల్ టౌన్ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** మంచిర్యాల కార్యాలానికి రెగ్యులర్ సబ్ రిజిస్టర్ గా అధికారులు రావడం లేదు వచ్చిన అధికారి పక్షం రోజులు లేదా ఒక మాసానికి సెలవు పై లేదా వేరే పట్టణానికి బదిలీపై వెళ్లిపోతున్నారు. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ప్లాట్లు మరియు ఇళ్ల స్థలాలు అలాగే మార్టిగేజ్ రిజిస్ట్రేషన్లు లావాదేవీలు ప్రతిరోజు అధిక మొత్తంలో కార్యాలయంలో జరుగుతూ ఉంటాయి. తెలంగాణ రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ లో శాఖ పరిధిలో అధిక ఆదాయం సాధించిన ఘనత మంచిర్యాల పట్టణానికి రెండవ స్థానం దక్కినట్లు సమాచారం. 50 నుండి 60 పైగా రిజిస్ట్రేషన్లు అయ్యే ఆస్కారం ఉండగా నెలకు 3 నుండి 4 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది. ఇలాంటి మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి మీదను లేక కింది స్థాయి అధికారులు ఇన్చార్జి రూపంలో బాధ్యతలు అప్పగిస్తే కార్యకలాపాలు ముందుకు సాగుతున్నాయి. చార్జి తీసుకున్న అధికారులు ఇలా వచ్చి అలా వెళ్ళిన దాఖలాలు కార్యాలయంలో చాలానే ఉన్నాయి. 2016 సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రం 31 జిల్లాలుగా మార్చింది. జిల్లాగా మారిన మంచిర్యాల పట్టణ పరిసర ప్రాంతాలు రియల్ ఎస్టేట్ రంగంలో మరింత పుంజుకొని ముందుకు సాగుతున్నాయి. దాదాపుగా 2019 సంవత్సరంలో సబ్ రిజిస్టర్ రాంబాబు కార్యాలయంలో పదవి విరమణ చేశారు. అప్పటికి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్ రాజు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా 12 నెలల కాలముగా విధులు నిర్వర్తించి బదిలీపై వేరే ప్రాంతానికి వెళ్లారు. ఆ తర్వాత అదిలాబాద్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న రవికాంత్ డిప్యూటేషన్ పై మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి దాదాపుగా ఒకఏడాది కాలం పాటు విధులు నిర్వహించి వెళ్లారు. ఆదిలాబాద్ నుండి మరో సీనియర్ అసిస్టెంట్ అయిన మురళీకృష్ణ సైతం మూడు నెలలు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా విధులను నిర్వర్తిస్తున్న సమయంలో సబ్ రిజిస్టర్ గా రిజిస్ట్రేషన్ శాఖ అప్పారావుకి పూర్తి బాధ్యతలు అప్పగించింది. 8 నెలల కాలం పాటు విధులు నిర్వర్తించిన అప్పారావు తప్పుడు రిజిస్ట్రేషన్ చేశారనే ఆరోపణతో ఆయనను రిజిస్ట్రేషన్ శాఖ సస్పెన్షన్ చేసింది. ఆదిలాబాద్ కు చెందిన మురళీకృష్ణ మరోమారు ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా బాధ్యతలు తీసుకోక తప్పలేదు. కాలక్రమమైన భాగంలో సబ్ రిజిస్టర్ గా నరేష్ చేరిన 45 రోజులకే ఒత్తిడి తట్టుకోలేక వెళ్లిపోయారు. రెగ్యులర్ సబ్ రిజిస్టర్ గా రాము 2021 జనవరి 16 రోజున బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన గ్రూప్ పరీక్షలో ప్రిపరేషన్ కోసం లాంగ్ లీవ్ పెట్టి వెళ్లారు. ఆదిలాబాద్ కు చెందిన సీనియర్ అసిస్టెంట్ ఇమ్రాన్ ఖాన్ రెండు నెలల కాలంలోనే రాజకీయ ప్రముఖుల ఒత్తిడి రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఒత్తిడిని తట్టుకోలేక సెలవు పెట్టి వెళ్ళిపోయారు. అప్పటికి మంచిర్యాల కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్ ఇన్చార్జి సబ్ రిజిస్టర్ గా 12 రోజుల సమయంలోనే అదిలాబాద్ చెందిన మురళి కృష్ణను మరోసారి ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ గా నియమించారు. మధ్యకాలంలో ఒక మాసం పాటు కరీంనగర్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో రాజశేఖర్ రెడ్డి డిప్యూటేషన్ పై మంచిర్యాల సబ్ రిజిస్టర్ గా విధులు నిర్వర్తించారు . గ్రూప్ పరీక్షల నిర్వహణ అనంతరం రెగ్యులర్ సబ్ రిజిస్టర్ రాము వచ్చి కొద్ది దినాల పాటు విధులు నిర్వర్తించి మరోసారి లాంగ్‌లో పెట్టి వెళ్లిపోయారు.



గత డిసెంబర్ మాసంలో లక్షట్ పేట సబ్ రిజిస్టర్ బాలకిషన్ డిప్యూటేషన్ పై మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చి విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రియల్ ఎస్టేట్ రంగం పూర్తిగా కుదేలైంది. రియల్ ఎస్టేట్ వ్యాపారం అడపాదడపా జరగడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తక్కువ సంఖ్యలో డాక్యుమెంట్లు మాత్రమే జరుగుతున్నాయి. కార్యాలయంలో రెగ్యులర్ సబ్ రిజిస్టర్ లేకపోవడంతో అక్రమాలు జరిగే ఆస్కారం ఉంది అంతే కాకుండా రాష్ట్ర ఖజానాపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా కళ్ళు తెరిచి మంచిర్యాల సబ్ రిజిస్టర్ కార్యాలయానికి రెగ్యులర్ సబ్ రిజిస్టర్ అధికారిని నియమించే వలసిందిగా రిజిస్ట్రేషన్ల శాఖను రియల్ ఎస్టేట్ వ్యాపార రంగ నిపుణులు డిమాండ్ చేస్తున్నారు

## చెక్ పోస్ట్ పరిశీలించిన డిసిపి అశోక్ కుమార్



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ సమీపంలోని పోచమ్మ చెరువు మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ ను డిసిపి అశోక్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల విధుల్లో భాగంగా పక్షపాతం లేకుండా వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా పోలీసుల వాహనాలు వచ్చినప్పుడు కూడా నిష్పక్షపాతంగా తనిఖీలు చేయాలని సూచించారు. వాహనాల తనిఖీల సమాచారం ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని స్థానిక సిబ్బందికి సూచించారు. ఆయన వెంట రూరల్ సిఐ అఫ్జలొద్దీన్,ఎస్ఐ నరేష్ ఉన్నారు.

## బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షించిన స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**మంచిర్యాల్ టౌన్ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్:** మంచిర్యాల్ పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీప ప్రాంతంలో తెలుగు తల్లి విగ్రహం సమీపంలో ఏప్రిల్ 27న నిర్వహించే పెద్దపల్లి పార్లమెంట్ జరిగే బహిరంగ సభ ప్రదేశాన్ని పి ఎస్ ఆర్ పర్యవేక్షించి వివిధ సూచనలు సలహాలు చెప్పారు. బహిరంగ సభకు హాజరయ్యే ముఖ్య నేతలకు ఎలాంటి అవాంతరాలు కలగకుండా పలు సూచనలు చేశారు. బహిరంగ సభకు హాజరయ్యే పార్టీ కార్యకర్తలకు మరియు అభిమానులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని చెప్పారు. రేపు జరిగే బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ దీపా దాస్ మున్షి సహా ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ జిల్లా మంత్రి ధనసరి సీతక్క వారితోపాటు దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్లమెంట్ నియోజకవర్గం లోని వివిధ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు అభ్యర్థి గడ్డం వంశీకృష్ణతో సహా ముఖ్య నేతలు హాజరవుతున్నట్టు పిఎస్ఆర్ చెప్పడం జరిగింది.

## రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** నేరేడ్ మెట్ లోని గోకుల్ నగర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన రాధ కృష్ణ విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మల్కాజిగిరి సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మాధవ్ యాదవ్, జికె హనుమంత్ రావు, మధుసూధన్, భాగ్యానందరావు, చిన్నా యాదవ్, మహేష్ గౌడ్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE CUM CHIF METROPLITAN MAGISTRTE, CUM ADDI SESSIONS JUDGE: RANGA REDDY DISTRICT: : AT L.B. NAGAR

O.S. No. 326 OF 2024

Between :
Madam Dasharath and others ...Plaintiffs

AND

1. The Thsildhar, Saroornagar
2. All concerns ...DEFENDANTS

To
All concerns

Please take notice that the plaintiffs have filed the above suit for Declaration to declare the Plaintiffs as Legal Heirs of late Madam Kalavathi W/o Madam Dasharath against you. The same is posted to 26-4-2024. Inspite of notices of the Hon'ble Court, you are deliberately avoiding to receive notices as such unnecessarily the Court proceedings are delayed. Hence the Hon'ble Court ordered for substitute service of notices against you.

Therefore you are hereby directed to appear before the Hon'ble I addi Senior Civil Judge cum chief metropolitan magistrate cum add session judge, Ranga Reddy District at L.B. Nagar at 10.30 AM on 03-5-2024 either in person or through an advocate, falling which matter will be decided as per law in your absence.

//By the Order of the Hon'ble Court//
G.Rama Rao,
Advocate,
Off: 16-2-705/39/1,
Professor's Colony,
Malakpet, Hyderabad

నినాదం

## సంపాదకీయం

# ఎన్నికల వేళ రిజర్వేషన్ల రచ్చ!

బిజెపి 400 సీట్లు లక్ష్యంగా ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. మళ్లీ తమదే అధికారమని చెబుతోంది. ఖచ్చితంగా 400 సీట్లతో మోడీ మూడోసారి అధికారం చేపడతారని అమిత్ షా మొదలు అంతా గట్టిగా చెబుతున్నారు. ఇంతగట్టిగా ఎలా చెబుతారని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. ఇవిఎంల ట్యాంపరింగ్ జరక్కుంటే మోడీ అధికారంలోకి రావడం కల్ల అని కాంగ్రెస్ నేత ప్రియాంకా వాద్రా అన్నారు. ఇవిఎంల ట్యాంపరింగ్‌లపై వారికి నమ్మకం ఉంది కనుకనే 400 గురించి గట్టిగా మాట్లాడుతున్నారని ప్రియాంక పలు సందర్భాల్లో ఎదురుదాడికి దిగారు. ఈ క్రమంలో 400 సీట్లతో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ,ఎస్టీ రిజర్వేషన్లు పోతాయని కాంగ్రెస్ ఆరోపణలకు దిగింది. ఇప్పుడీ అంశం బాగా చర్చ జరుగుతోంది. బిజెపి అధికారంలోకి వస్తే నిజంగానే రిజర్వేషన్లు పోతాయా అన్నది దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది. ఢల్లీినుంచి గల్లీ దాకా.. రిజర్వేషన్ల రద్దుపై విపరీతమైన చర్చకు కాంగ్రెస్ కారణమయ్యింది. దీనికి విరుగుడుగా బిజెపి కూడా ఎదురుదాడికి దిగింది. రిజర్వేషన్లకు రిజర్వేషన్లతోనే సమాధానం చెప్పాలని చూస్తోంది. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో సైతంఈ అంశం.. ఇప్పుడు రాజకీయ రచ్చకు కారణమవుతోంది. బీసీలకు తగ్గించి.. మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచేందుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోందంటూ ఇటీవల ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్ మొదలు.. తాజాగా అమిత్ షా వరకు బీజేపీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు దుమారానికి కారణమవుతున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ తెలుగు రాష్ట్రాలను ప్రయోగశాలగా చేసుకుందన్న బీజేపీనేతల వ్యాఖ్యలు మరింత అగ్గిరాజేసింది. వరుసగా బీజేపీ కీలకనేతలు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం.. ఏపీలో ఎన్డీఏ కూటమికి ఇబ్బందికరంగా మారినట్టు తెలుస్తోంది. తాజాగా, ఏపీ ఎన్నికల ప్రచారసభలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సైతం ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. ముస్లింల బుజ్జగింపు రాజకీయాలకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దీంతో, తాము ఆల్‌టైమ్ సెక్యులర్ అని చెప్పుకొంటున్న వైసీపీ.. ఈ అంశంలో కూటమిని టార్గెట్ చేస్తోంది. ఈ అంశంలో.. మోదీ టార్గెట్‌గా విమర్శలు ఎక్కుపెడుతోన్న కాంగ్రెస్.. బీజేపీ వస్తే రిజర్వేషన్లు పోతాయని చెబుతోంది. మోదీది పదేండ్ల మోసం వందేళ్ల విధ్వంసం అంటూ.. బీజేపీ నయవంచన పేరిట హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ చార్జిషీట్ విడుదల చేసింది. రిజర్వేషన్లు రద్దు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని సీఎం రేవంత్ ఆరోపించారు. అదే బీజేపీ విధానమనీ..దాని కోసమే 400 సీట్లు కావాలని అంటోందనీ ఆరోపించారు. రిజర్వేషన్లు ఉండాలా, రద్దు కావాలా అనే దానికి ఈ ఎన్నికలు రెఫరెండమని రేవంత్ రెడ్డి అన్నారు. పరిస్థితి చూస్తుంటే మైనార్టీ రిజర్వేషన్ల అంశం.. ఎన్నికల ఎజెండాగా మారుతున్నట్టు స్పష్టమవుతోంది. ఈ క్రమంలోనే టీపీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి బీజేపీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రద్దు చేయడమే బీజేపీ విధానం.. అందుకే 400 సీట్లు కావాలని అంటోంది.. 2/3 మెజారిటీతో రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ కుట్ర చేస్తోంది.. అంటూ ఆరోపించారు. బిజెపికి వేసే ప్రతీ ఓటు రిజర్వేషన్ల రద్దుకు వేసినట్టే.. బీజేపీకి ఓటు వేస్తే మీ హక్కును కాలరాసుకున్నట్టే.. అంటూ పేర్కొన్నారు. రిజర్వేషన్లు ఉండాలా,రద్దు కావాలా అనే దానికి..ఈ ఎన్నికలు రెఫరెండం..అంటూ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా ఇప్పుడు ప్రచారం లో దూసుకుపోతున్నాయి. వందేళ్లలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రద్దు చేయాలనేదే ఆర్ఎస్ఎస్ లక్ష్యం. ఆర్ఎస్ఎస్ ఆవిర్భవించి 2025కు వంద సంవత్సరాలు అవుతుంది. అందుకే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు మోదీ కుట్ర చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో టూ థర్డ్ మెజార్టీ వస్తే.. రాష్ట్రాలపై ఒత్తిడి తెచ్చి రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ రేవంత్ రెడ్డి హెచ్చరిక చేశారు. అలా జరగకుండా ఉండాలంటే బీజేపీకి ఓటు వెయ్యొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఎన్నికల వేళ ఈ రిజర్వేషన్ల అంశం చిచ్చు రేపేలా ఉంది. ఉద్యోగాలు ఇస్తామని మోదీసర్కార్ మోసం చేసిందని.. జన్‌ధన్ ఖాతాల్లో నల్లధనం పడలేదని, కొందరు కార్పోరేట్లకు తలొగ్గి మోడీ నిర్ణయాలు తీసుకుంటున్నారంటూ రాహుల్ మొదలుకుని అంతా గట్టిగానే ఎదురుదాడి చేస్తున్నారు.ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు..హామీ ప్రకారం పదేళ్లలో 20కోట్ల ఉద్యోగాలివ్వాలి.. కానీ 7 లక్షల ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేశారన్నారు. అంతేకాకుండా.. ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15లక్షలు వేస్తామన్నారు.. రూ.15 పైసలు కూడా వేయలేదన్నారు. భారతాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారంటూ విమర్శలకు పదను పెట్టారు. ఇంతకాలం ఏకపక్షంగా అంతా మోడీదే హవా అనుకుంటున్న తరుణంలో కాంగ్రెస్ ఎదురుదాడి బాగా పనిచేస్తోంది. డబుల్ ఇంజిన్ అంటూ బీజేపీ ఆర్ఎస్ఎస్ విధానాలను అమలు చేస్తోందని పేర్కొంటున్నారు. గత పదేళ్లుగా కేంద్రంలోని బీజేపీ ప్రజలను మోసం చేసిందన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని.. దేశ ఆస్తులు, సంపదను బడా వ్యాపారులకు అప్పగించాలని మోదీ ప్రభుత్వం చూస్తోందన్నారు. ఇదే సమయంలో సంకల్ప్ పత్ర’ పేరిట ప్రధాని మోడీ విడుదల చేసిన బిజెపి 2024` ఎన్నికల మేనిఫెస్టో మరో మోసపు పత్రం అని విమర్శలకు పదును చెప్పింది. రెండు తడవలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ, ముచ్చటగా మూడోసారి గెలిచి హ్యాట్రిక్ కొడతామంటున్న పార్టీ అబద్ధపు ప్రచారంతో, వాగాడంబరంతో ఎన్నికల ప్రణాళిక రచించి ప్రజలను నమ్మమనడం బిజెపికే చెల్లిందన్న విమర్శలు ఏపందుకున్నాయి. ఈ పదేళ్లలో చేయలేనిది వచ్చే ఐదేళ్లలో చేస్తామంటే ఎలా నమ్ముతామని కాంగ్రెస్ కూటమి గట్టిగానే వాదిస్తోంది. మొత్తంగా ఎన్నికల సమరంలో రిజర్వేషన్ల చిచ్చు ఎవరి కొంప ముంచుతుందన్నది ఫలితాల తరవాత తేలనుంది.

# మేనిఫెస్టోలకు విలువేది

## చెప్పిందొకటి..చేసేదొకటి హామీ పత్రాలను పట్టించుకోని పాలకులు

**న్యూఢిల్లీ:**
ఎన్నికల ముందు హామీల పత్రం విడుదల చేయడం..అంటే మేనిఫెస్టో ద్వారా ఆకర్శించడం..తరవాత దానిని పట్టించుకోక పోవడం చూస్తున్నాం. నిజంగానే మేనిఫెస్టో అమలు చేస్తే ప్రజల కష్టాలు తీరాలి. అలా కేంద్ర, రాష్ట్రాల్లో ఎక్కడా ఇలా జరగడం లేదు. ఏ పార్టీ కూడా తాము ప్రకటించిన హామీలను అమలు చేయడం లేదు. కొత్తగా అధికారంలోకి రావడం కోసం హామీలివ్వడం తరవాత మరచిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇకపోతే దశాబ్ద కాలం పాలించిన బిజెపి కూడా కొత్తగా హామీలివ్వడం గమనార్హం. ఎందుకంటే పాత హామీలనే పట్టించుకోలేదు. మేనిఫెస్టో విడుదల చేసే ముందు గత హామీల అమలుపై సమీక్ష ఉండటం అవసరం. ఏం చెప్పాం ఏం చేశాం అని ప్రజలకు స్పష్టం చేయాలి. చేయలేనివి ఎందుకు చేయలేకపోయామో ఎదురైన అటంకాలేమిటో వివరించడం పార్టీల బాధ్యత. కానీ బిజెపి ఆ కనీస ధర్మాన్ని కూడా పాటించలేదు. చెప్పటమే తప్ప చేసిందేమిటో వెల్లడిరచడానికి సిద్ధపడలేదని బిజెపి ఇటీవల విడుదల చేసిన తాజా మేనిఫెస్టోను చూస్తే తెలుస్తుంది. మోడీ ప్రభుత్వ పచ్చి మోసాన్ని తెలపడానికి రైతులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) హామీ ఒక్కటి సరిపోతుంది. తాము అధికారంలోకొస్తే స్వామినాథన్ సిఫారసుల మేరకు రైతులు పంట పండిరచడానికి చేసే మొత్తం వ్యయానికి యాభై శాతం కలిపి ధర నిర్ణయిస్తామన్నారు. పదేళ్లల్లో ఆ హామీ అమలుకు నోచుకోలేదు. అమలు చేయలేమంటూ సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక అఫిడవిట్ ఇచ్చింది బిజెపి సర్కార్. రైతుల ఆదాయాలు పేదలు, రైతులు, యువత, మహిళలు.. అనే నాలుగు స్తంభాలపై తయారైందన్నారు మోడీ. దేశంలో చిన్న, సన్నకారు, కౌలు రైతులు అత్యధికంగా ఉండగా, వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తుల గుప్పెట్లోకి నెట్టడానికి మోడీ సర్కారు తెచ్చిన మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢల్లీిసరిహద్దుల్లో ఏడాదిపాటు జరిగిన రైతు ఉద్యమాన్ని అణచివేసిన తీరు దేశం కళ్లారా చూసింది. చేసేది లేక మోడీ సర్కారు చట్టాలనూ ఉపసం హరించుకుంది. ఆ సందర్భంగా జరిగిన చర్చల్లోనే ఎంఎస్‌పికి చట్ట బద్ధత అంశాన్ని సర్కారు అంగీకరించి కూడా ఎగనామం పెట్టింది. ఈ పదేళ్లల్లో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. సాగు రంగం సంక్షోభంలోకి నెట్టబడ్డాక, వ్యవసాయ దేశమైన భారత్‌లో పేదరికం ఎలా తగ్గుతుందన్నది చ ఎప్పడం లేదు. ఉపాధి హామీకి నిధులు తగ్గించి, సాగులో భారీ యంత్రాలు, డ్రోన్ల వంటి వాటిని ప్రవేశపెట్టాక, కార్పొరేట్, కంపెనీ సేద్యాన్ని విస్తరింపజేశాక మోడీ పలికే రైతు అనే స్తంభానికి అర్థమే లేదు. పదేళ్లనాడు ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలన్న బిజెపి హామీ నెరవేరలేదు. ఆ అంశం ప్రస్తావన సైతం తాజా మేనిఫెస్టోలో కనిపించలేదు. స్టార్టప్‌లు, ఈజ్‌ఆఫ్ డూయింబ్ బిజినెస్, మేక్ ఇన్ ఇండియా, గ్లోబల్ మ్యానిఫ్యాక్చర్ హబ్, డిజిటల్ ఇండియా, ఇత్యాది డైలాగులు మాత్రం వల్లెవేశారు. మోడీ జమానాలో పేదల బతుకుల సంగతి చెప్పనవసరం లేదు. అధిక ధరలు వారి ఉసురు తీస్తున్నాయి. నారీశక్తి గుర్తించి ఎంత తక్కువ చెబితే అంత మంచిది. ముద్ర, డ్వాక్రా రుణాల వంటివి నామ్‌కేవాస్తే. మహిళలను లక్షాధికార్లు చేస్తామనడం దగా. పదేళ్లల్లో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. అంబానీ, అదానీ వంటి వారు బాగా లాభం పొందారు. ప్రపంచ కుబేరుల జాబితాలోకి ఇటువంటి వారు ఏటికేడు పెరుతున్నారు. ప్రజలేమో చితికిపోతున్నారు. ప్రైవేట్ చేతుల్లో బుల్లెట్ రైళ్లు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఇతర మౌలిక ప్రాజెక్టులు నయాఉదారవాద విధానాల్లో భాగం. వాటినే బిజెపి తన మేనిఫెస్టోలో పుణికిపుచ్చుకుంది. ఉచిత రేషన్, ఉయుష్మాన్ భారత్, మూడు కోట్ల ఇళ్లు, పెట్రోల్ ఛార్జీల తగ్గింపు వంటివి పైపూతలుగానే చూడాలి.. బిజెపి వల్లిస్తున్న ’వికసిత్ భారత్’ నినాదం, నాడు వాజ్‌పేయి హయాంలో ఎత్తుకున్న ’ఇండియా వెలిగిపోతోంది’కి ఏమాత్రం తీసిపోదు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు చెప్పిందేమిటి..చేసిందేమిటి అన్న వివేచన చేసి ఉండాల్సిందే. కానీ అలా జరగలేదు.

# సమగ్ర పంటలబీమా ఎక్కడ!

## రైతులను సకాలంలో ఆదుకోవడంలో విఫలం

**న్యూఢిల్లీ:**
ఎన్నికల వేళ రైతులపై అందరూ జాలి చూపిస్తున్న వారే. వారికి రుణమాఫీ చేస్తామని కొందరు, గతంలో మేం చేసిన కార్యక్రమాలు అమలు కావడం లేదని మరికొందరు, మద్దతు ధరలు చెల్లిస్తామని ఇంకొందరు ఇలా సానుభూతి వ్యక్తం చేస్తున్నారు. ఆదుకుంటామని హామీలు గుప్పిస్తున్నారు. 75 ఏళ్ల ఎన్నికల భారతంలో ప్రతి ఎన్నికల్లోనూ ఇది సర్వసాధారణంగా మారింది.



విపత్తు సాయం కింద కొంత నిధిని కేంద్ర,రాష్ట్రాలు కలపి పటిష్ట యంత్రాంగాన్ని, నిధిని ఏర్పాటు చేస్తే బాగుండేది. ఎక్కడ ఎప్పుడు ఎలాంటి విపత్తు కలిగినా ఆదుకునేలా ప్రత్యేక యంత్రాంగం ఉండాలి. ప్రత్యేక నిధులు ఉండాలి. ఈ నిధులను తక్షణం రైతులకు అందించేలా చూడాలి. అలాగే సమగ్ర పంటల బీమా అన్నది దేశానికంతటికీ ఒకేలా ఉండేలా చొరవ తీసుకోవాలి. బీమా కంపెనీలు తక్షణం నష్టం అంచనావేసి పంట నష్టాన్ని అందించాల చూడాలి.
రైతుల సంక్షేమం గురించి ఉపన్యాసాలు ఇస్తున్న పాలకులు ఇప్పుడు ఈ సమస్యలపై దృష్టి సారించాలి. కార్యాచరణ సిద్ధం చేయాలి. దేశంలో ఉన్న ఇన్సూరెన్స్ కంపెనీలతో చర్చించి సమగ్ర పంటలబీమా పథకం రచించాలి. పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వాలతో ప్రమేయం లేకుండా సాయం అందేలా చ ఊడాలి. అప్పుడే రైతులకు భరోసా దక్కగలదు. ఇటీవల పంట చేతికొచ్చే సమయంలో కురిసిన అకాల వర్షంతో అన్నదాతల నెత్తిన పిడుగుపడిరది. పెట్టిన పెట్టుబ డులు వర్షార్పణం అయ్యాయి. పంటలు వస్తే అప్పులు తీర్చి..మళ్లీ కొత్త పంటలు వేద్దామన్న ఆలోచనతో సాగుతున్న తరుణంలో గాలివాన దొంగదెబ్బతీసింది. కొన్నిచోట్ల అకాల వర్షాలు రైతులను కోలుకోకుండా చేశాయి. మరికొన్ని చోట్ల కరువు వెక్కిరించింది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. చేతికొచ్చిన పంటలు నాశనం అయ్యాయని ఆందోళనలకు గురవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిరచిన పంట.. చేతికొచ్చే సమయంలో నేలపాలవుతుండంపై అన్నదాతలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఈ సమయంలోనే ప్రభుత్వం పెద్ద మనసు చేసుకోవాలి. ఉదారంగా సాయం ప్రకటించాలి. నష్టాల అంచనాలతో కాలక్షేపం చేయకుండా... కాలయాపన జరక్కుండా అధికార యంత్రాంగాన్ని రంగంలోకి దింపాలి. జిల్లాల వారీగా పంటనష్టాలను తక్షణం లెక్కలు వేయాలి. గ్రామాల వారీగా పంట నష్టాలను గుర్తించాలి. రైతులకు భరోసా ఇవ్వాలి. అధైర్య పడకుండా చూడాలి. సమీక్షలతో కాకుండా చేయూతతో వారిని అక్కున చేర్చుకోవాలి. కానీ ఎన్నికల కాలం కావడంతో వారి దిక్కు చూసిన వారు తక్కువే. ఏ రైతును కదిలించినా కన్నీళ్ళే వస్తున్నాయి.. కళ్ల ముందే ధాన్యం మాయమైతే ఏమీ చేయలేని నిస్సహాయుడిగా నిలిచిపోయాడు. నోటికాడికి వచ్చిన పంట... చేతికి రాకపోవడంతో లబోదిబోమంటున్నారు. కొన్ని ప్రాంతాల్లో మొక్కజొన్న, వరి, మామిడి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. వివిధ జిల్లాల్లో కురిసిన అకాల వర్షం అన్నదాతను ఆగం జేసింది. ఆరుగాలం శ్రమించి పండిరచిన పంటను అమ్ముకుందామనే ఆశతో ఎదురు చూసిన అన్నదాతను కోలుకోలేని దెబ్బతీశాయి. కేంద్రం కూడా ఉదారంగా సాయం అందించాలి. అవసరమైతే నష్టపోయిన రైతుల జాబితా తెప్పించుకుని నేరుగా వారికి పంటనష్ట పరిహారం చెల్లించాలి. ఇందుకోసం ఎంత ఖర్చయినా వెనకడకుండా..అవసరమైతే రైతులకు ఉన్న బ్యాంక్ రుణాలను కూడా మాఫీ చేయాలి. దీనిపై రాష్ట్రాలు, కేంద్రం కలసి తక్షణం ఆదుకునే ప్రయత్నాలు చేయాలి.

# వందశాతం వివిప్యాట్ల లెక్కింపు కుదరదు

**పేపర్ బ్యాలెట్ ఎన్నికల నిర్వహణ అసాధ్యం**
**ఇవిఎలను గుడ్డిగా వ్యతిరేకించరాదు**
**అనుమానాలుంటే వారంరోజుల్లో ఫిర్యాదు చేయాలి**
**ఇంజనీర్ల సమక్షంలో అనుమానాలు నివృత్తిచేయాలి**
**సుప్రీం ధర్మాసనం కీలక ఆదేశాలు**

**న్యూఢిల్లీ:**
వ్యవస్థలో మార్పు తీసుకొచ్చిన వాటిని గుడ్డిగా వ్యతిరేకించవద్దని సుప్రీం కోర్టు అభిప్రాయపడిరది. వీవీప్యాట్లపై పిటిషన్ విచారణ సందర్భంగా శుక్రవారం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వీవీప్యాట్లపై దాఖలైన అన్ని పిటిషన్లను కొట్టేసింది. ఈవీఎం ద్వారా పోలయిన ఓట్లను వీవీ ప్యాట్‌లతో సరిపోల్చాలన్న పిటిషనర్ల వాదనతో కోర్టు ఏకీభవించలేదు. జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఈ మేరకు తీర్పు వెలువరించింది. చిన్న మార్పులతో న్యాయమూర్తులు జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలు ఒకే అభిప్రాయంతో రెండు తీర్పులు వెలువరించారు. పేపర్ బ్యాలట్ రూపంలో ఎన్నికలను నిర్వహించాలన్న పిటిషన్‌ను కూడా సుప్రీం తోసిపుచ్చింది. ఈవీఎంలతో వీవీప్యాట్ స్లిప్‌లు పోల్చిచూడాల్సిన అవసరం లేదు. స్లిప్‌లను తీసుకుని ఓటరు బాక్స్‌లో వేయాల్సిన అవసరం లేదు. ఈవీఎం సాంకేతిక అంశాలను క్షుణ్నంగా పరిశీలించి.. వాటి పనితీరుపై అధికారులను అడిగి తెలుసుకున్నాం. సింబల్ లోడిరగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత యూనిట్‌ను సీల్ చేయాలి. ఓట్ల లెక్కింపు పూర్తి అయిన తర్వాత కనీసం 45 రోజుల పాటు ఈవీఎంలు, వీవీప్యాట్‌లను భద్రపరచాలి. అభ్యర్థులకు అనుమానం వస్తే... ఫలితాల ప్రకటన తర్వాత ఇంజినీర్ల బృందం ఈవీఎం మెమరీని తనిఖీ చేస్తుంది. ఎన్నికల ఫలితాలు వచ్చాక 7 రోజులలోపు అభ్యర్థులు తమ అభ్యంతరాలను తెలియజేయాలి. అందుకు అయ్యే ఖర్చులను అభ్యంతరాలు లేవనెత్తిన అభ్యర్థులే భరించాలి. ఒకవేళ ఇవిఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు తేలితే... అభ్యర్థుల ఖర్చులు తిరిగి ఇవ్వాలి. ఒక వ్యవస్థను గుడ్డిగా వ్యతిరేకించాల్సిన అవసరం లేదు. అది అనవసర అనుమానాలకు దారి తీస్తుందని జస్టిస్ దీపాంకర్ దత్తా తీర్పు సందర్భంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ దీపాంకర్ దత్తా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక వ్యవస్థను గుడ్డిగా అపనమ్మకంతో చూడటం.. అనవసర అనుమానాలకు దారి తీస్తుందని అభిప్రాయపడ్డారు. ఇక, కౌంటింగ్ సమయంలో పేపర్ స్లిప్‌లను లెక్కించేందుకు ఎలక్ట్రానిక్ మెషిన్‌ను ఉపయోగించాలన్న పిటిషనర్ల సూచనను పరిశీలించాలని జస్టిస్ ఖన్నా ఈసీకి తెలిపారు. అంతేగాక, ప్రతి పార్టీ పక్కన గుర్తుతో పాటు బార్‌కోడ్ కూడా ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రస్తుతం ఓ అసెంబ్లీ స్థానంలో ఐదు ఈవీఎంలలోని ఓట్లను వీవీప్యాట్ స్లిప్పులతో వెర్ఫి చేస్తున్నారు. అలా కాకుండా మొత్తం స్లిప్పులను సరిపోల్చాలని పిటిషనర్లు డిమాండ్ చేస్తున్నారు. అయితే, ఈసీ మాత్రం అది సులభం కాదని చెబుతోంది. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేసే అవకాశం లేదని కోర్టుకు వివరించింది.

## ఇంతకు బిఆర్‌ఎస్ రద్దు చేస్తారా

**హరీష్ సావాల్‌పై బల్మూరి ఎదురు ప్రశ్న**

హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో విద్యార్థుల మరణాలకు కారణమైన మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కొత్త డ్రామాలతో వస్తున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గతంలో అనేక డ్రామాలకు ఆద్యుడు హరీష్ రావని అన్నారు. అలాంటి హరీష్ రావు అమరవీరుల స్థూపం వద్దకు వచ్చి మలినం చేశారని విమర్శించారు. హరీష్ రావు అమరుల స్తూపాన్ని అపవిత్రం చేశారని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఆగస్టు 15 లోగా రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని అన్నారు. రుణమాఫీ అమలు చేస్తే బీఆర్ఎస్ పార్టీని రద్దు చేస్తారా అని సవాలు విసిరితే... హరీష్‌రావు తన రాజీనామా తో కొత్త డ్రామాకు తెర తీశారని మండిపడ్డారు.

(ఆధ్యాత్మిక చింతన )

# ధర్మం గతితప్పితే ప్రమాదం !

ధర్మోరక్షతి రక్షితః అన్నారు. అంటే ధర్మాన్ని మనం రక్షిస్తేనే ..ధర్మం మనలను రక్షిస్తుంది. సమాజాంలో ధర్మం గతి తప్పితే అరచాకం ప్రబలుతుంది. అప్పుడు మనం కాల ప్రవాహంలో పడి కొట్టుకొని పోకుండా ధర్మం చేత కాపాడబడతాం. అందుకే ధర్మోరక్షతి రక్షితః అన్నారు.ప్రజల్లో ధర్మం పట్ల అనురక్తి కపెరగాలి. నిత్యం స్వార్థ చింతనే కాకుండా ధర్మ చింతన చేయడం అలవాటు చేసుకోవాలి. ఏది ధర్మమో అది ఆచరణకు పూనుకోవాలి. అందరూ ఆలోచించి అమలు చేసుకోవాల్సిన కార్యం. ఇది కలియుగం. యుగధర్మం ప్రకారం మూడు భాగాలు అధర్మం. ఒక భాగం ధర్మం. ధర్మాధర్మ విచక్షణ కలవారెవరైనా లౌకిక వ్యవహార సరళిని పరిశీలిస్తే యుగ ధర్మ ప్రభావం స్పష్టంగా కనపడుతుంది. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మపక్షపాతి[illegible]న భగవంతుడు మనను కాపాడుతాడు. భగవంతుడు సత్పురుష పక్షపాతి కావున సత్సాంగత్యము చేసిన మనను కూడా రక్షిస్తాడు. దాని వలన మనకు కలిగే లాభం.. అనంతం, అపరిమితం. అంటే సత్సాంగత్యం మాత్రమే మనలను కష్టాల నుంచి కాపాడుతుంది. ఇలాంటి సందర్భంలో.. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన ’ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే’ అనే మాట స్ఫురిస్తుంది. ’ధర్మాన్ని నెలకొల్పడానికి ప్రతియుగంలో అవతరిస్తాను’ అన్న భగవద్వాక్యం ప్రకారం.. ధర్మమే జయించగలదు.అందుకే మన పెద్దలు అందుకే మన పెద్దలు సత్సాంగత్యం అవసరమని చెప్పారు. సత్సాంగత్యం వల్ల మానవుడు పొందవలసిన సకల శుభాలూ పొందగలడు. వ్యక్తులు సంస్కరింప బడితే సమాజం బాగుపడుతుంది. అప్పుడు దేశం సుఖశాంతులతో వర్థిల్లుతుంది.సత్పరుషులైన సప్తర్షులను కలవడం వలనే బోయవాడు వాల్మీకిగా మారి ప్రపంచప్రసిద్ధి గాంచిన రామాయణ మహాకావ్య రచన చేయగలిగాడు. నరేంద్రుడు రామకృష్ణ పరమహంస అనే గురువును పొందడం వల్లనే వివేకానందుడు ప్రపంచ ప్రఖ్యాతి గాంచాడు. సువాసనగల, అందమైన పూలతో సాంగత్యము చేసి హారంగా మారడం వల్లనే దారానికి భగవంతుని కంఠసీమలో స్థానం లభించింది. పూలలో దాగుండే కొన్ని చిన్న కీటకాలు ఆ పరమేశ్వరుని శిరోభాగమును చేరగలుగుతున్నాయి. కాబట్టి, మానవులు సత్సాంగత్యం ద్వారా సత్ఫలితాలు పొందగలరని గుర్తుంచుకోవాలి. మంచి పనులు చేయడంతో పాటు, మంచి వ్యక్తులతో సావాసం చేస్తేనే మన మంచికి సార్థకత ఉంటుంది.

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని కొలను హనుమంత రెడ్డి ప్రచారం

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 131 కుత్బుల్లాపూర్ డివిజన్ లో సూర్యనగర్, రాంరెడ్డి నగర్, పాపయ్య యాదవ్ నగర్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కొలను హనుమంత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అబ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వర్ రావు,



సీనియర్ కాంగ్రెస్ నాయకులు గడ్డం రాజేందర్ రెడ్డి, రాధాకృష్ణ, దుర్గారావు, నర్సింహా రెడ్డి, పెంటయ్య, వెంకటేష్ యాదవ్,



లింగం, వెంకటేష్, అశోక్, సుజాత, హైమావతి రెడ్డి, అశ్విని, భవాని తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

### బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు బంట్వారం మండల ప్రధాన కార్యదర్శి అల్లాపురం శ్రీనివాస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు చేసిందనీ. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని పార్టీ అభిమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## చేవెళ్లలో కాంగ్రెస్ గెలుపుతోనే అభివృద్ధికి మరింత అవకాశం

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ లోని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి నివాసానికి విచ్చేసి కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి సతీమణి సీతారెడ్డి, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అల్పాహార విందులో పాల్గొన్నారు తదనంతరం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ.సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణం లోని వివిధ ప్రముఖుల నివాసాలకు చేరుకొని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఈ ప్రాంత అభివృద్ధి కోసం రంజిత్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిపించాలని సౌమ్యుడు, మృదుస్వభావి, ఆపదలో ఎవరినైనా ఆదుకునే మంచి గుణం ఉన్న నాయకుడు రంజిత్ రెడ్డి అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అన్ని కులాలను, మతాలను ఏకతాటిపై తీసుకువచ్చి భారతదేశాన్ని సుభిక్షంగా ఉంచాలని ఆలోచిస్తుందని గడిచిన 10 ఏళ్లలో మోదీ చేసిన అభి వృద్ధి శూన్యం అని ముఖ్యంగా వికారాబాద్ ప్రాంతానికి భారతీ య జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం గురి చేసిందని, వికారాబాద్ మున్సిపల్‌కు రావలసిన సాటిలైట్ నిధులను రాకుండా చేసిన ఘనత బిజెపి పార్టీకి దక్కుతుందని వారు



తెలియజేశారు.తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసన సభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో వికారాబాద్ నియోజకవర్గంలో రంజిత్ రెడ్డి భారీ మెజార్టీ లభిస్తుందని దీమా వ్యక్తం చేశారు భారత్ జోడో యాత్ర వల్ల రాహుల్ గాంధీ ప్రజల్లో మంచి అభిమానం లభించిందని ఈసారి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమని కేంద్రం లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని నాయకులు ఆశాభవం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు మురళి, దేవిరెడ్యా నాయక్, దోమ. శ్రీధర్, శ్రీనివాస్ ముదిరాజ్, ప్రభాకర్ రెడ్డి, సురేష్,యాదగిరి, జంగయ్య, దేవి, అర్చన,పల్లవి, విజయ్, నరేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రావాలి

### వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డి ప్రభాకర్ రెడ్డి పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు చేసిం దనీ. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడు గు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం పార్టీ పోరాటం కొనసాగి స్తుందని తెలిపారు.రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచే స్తూనే ఉంటుందని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా కార్యాలయంలో 9గంటలకు జెండా ఆవిష్క రణ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రావాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సంక్షేమానికి పాటుపడే బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలి





### డివిజన్ కార్పొరేటర్లు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ప్రజా సంక్షేమానికి అనునిత్యం పాటుపడే టిఆర్ఎస్ పార్టీకి పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కోసం అన్నివర్గాల ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపాలని జంట సర్కిల పరిధిలోని పలు డివిజన్ల కార్పొరేటర్లు ఓటర్లను కోరారు. అందులో భాగంగా జిహెచ్ఎంసి డివిజన్లలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని కార్పొరేటర్లు ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.

**రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలో..**
రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనిలలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్ నాయకులతో కలిసి ముమ్మర ప్రకారం నిర్వహించారు.కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి సంక్షేమ పథకాలు అన్ని బంద్ అయ్యాయని, సంక్షేమ పథకాలను తిరిగి పునః ప్రారంభించాలంటే కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలతో కొట్లాడే బిఆర్ఎస్ పార్టీ నాయకుడిని గెలిపించాలనీ కోరారు.

**సూరారం కాలనీ డివిజన్‌లో...**
సూరారం డివిజన్ పరిధిలలో హేమలత సురేష్ రెడ్డి గారు పలు కాలనీలలో కలియ తిరుగుతూ ముమ్మర ప్రచారం నిర్వహించారు.వారు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిం దని, గడిచిన నాలుగు నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుప డిందన్నారు. మళ్లీ రాష్ట్రాన్ని బాగు చేయాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించాలన్నారు.

**కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో..**
కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో కార్పొరేటర్ కూన పారిజాతం గౌరీష్ ఎన్నికల ప్రచారం నిర్వహించి కేంద్రం లోని బిజెపి, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాన్ని గత పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ప్రగతి ఎన్ని ప్రజలకు వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని సూచించారు. కార్యక్ర మంలో ఆయా డివిజన్లకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భూమోళ్ళ కృష్ణయ్యను నేను కలవలేదు ఆ ప్రకటన అవాస్తవం

### భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూనియన్ బిఆర్ఎస్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదంన్యూస్):** భారత రాష్ట్ర సమితి ట్రేడ్ యూని యన్ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటనలు మాట్లాడుతూ ఇటీవల వచ్చిన ఒక పత్రిక ప్రకటన చూసాను అందులో బూమోళ్ల కృష్ణయ్య అనే వ్యక్తిని పిలిపించి నేనూ మాట్లా డినట్టు రాయటం జరిగింది. నేను ఎవరిని పిలిపించుకోలేదు. బూమోళ్ల కృషయ్య అనే వ్యక్తిని పార్టీ సస్పెండ్ చేసినట్టు పార్టీ అధిష్టానం నుండి వచ్చిన కాపీ నాకు కూడా అందింది. అతడికి మా పార్టీకి ఎలాంటి సంభందం లేదనీ దయచేసి అందరు గమనించాలని తెలిపారు.

## విగ్రహ పునః ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** గాజులరామారం డివిజన్ శ్రీరామ్ నగర్ "ఏ" కాలనీలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ శ్రీ పోచమ్మ నాగదేవతల విగ్రహ పునః విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారిని కొలవడం ద్వారా కార్యసిద్ధితోపాటు అష్టైశ్వర్యాలు చేకూరుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజ్, అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, బాబి తదితరులు పాల్గొన్నారు.

## వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి



**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మౌలాలి డివిజన్ పరిధిలోని ఓల్డ్ సఫిల్ గూడ ద్వారకామాయి కాలనీలోని శ్రీ నాగేశ్వర సాయినాథ దేవాలయం 12వ వార్షికోత్సవంను దేవాలయ కమిటీవారు ఘనంగా నిర్వహించిన పూజాకార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయం చైర్మన్ వెంకటేశ్వరరావు, భాగ్యానందరావు,మహేష్ గౌడ్,నరసింహగౌడ్,భరత్, కమిటీ సభ్యులు,బిఆర్ఎస్ నాయకులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగదేవత విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** మల్కాజిగిరిలోని సర్దార్ పటేల్ నగర్‌లోని సాయిబాబా దేవాలయం వద్ద శుక్రవారం నిర్వహించిన నాగదేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొని, కొత్త ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముర్గేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్,



రాములు, నర్సింగ్, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల సేవలను మరవద్దు..

- విద్యతోనే పిల్లల్లో జ్ఞాన జ్యోతులు వెలిగించవచ్చు
- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్ సూరారం కాలనీ తెలుగు తల్లి నగర్ (రాజీవ్ గృహకల్ప) వద్ద దళిత సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన మహనీయుల జయంతి వేడుకలకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల్లో అక్షర జ్యోతిని వెలిగించడం ద్వారానే జ్ఞాన జ్యోతులు వెలుగుతుందన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి మహనీయుల త్యాగాల ఫలితమే నేటి మన జీవన గమనమన్నారు. అటువంటి మహనీయులను ఎన్నటికీ మరవ కూడదని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్



సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, నిర్వాహకులు గౌనీ శంకర్, తారా సింగ్, కరాటే శీను,



కుమార్,జేమ్స్, గట్టు అశోక్, వీరేశం, శ్రీ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరగాలి

### ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** ఎన్నికలు గట్టి నిఘా, బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేపట్టాలని ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్ తెలిపారు. పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించు కొని శుక్రవారం వికారాబాద్ నియోజకవర్గం మేరీ ఏనాట్ పాఠశాలలో భద్రపరిచిన ఈవీఎం, వివి ప్యాట్‌ల స్ట్రాంగ్‌రూమును జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మలతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతకు విధులు నిర్వహిస్తున్న సిబ్బందిని పలకరించి, వారికి ఉన్న సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. అంతకుముందు కలెక్టరేట్‌కు విచ్చేసిన ఎన్నికల పోలీస్ పరిశీలకులు కాలురామ్ రావత్‌ను జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి,అదనపు కలెక్టర్, వికారాబాద్ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రాహుల్ శర్మలు పుష్పగుచ్చాలతో స్వాగతించారు.స్ట్రాంగ్‌రూమ్ సందర్శనలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

## బిజెపితోనే పేదల జీవితాలలో మార్పు

### బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్26 నినాదం న్యూస్:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని కొత్తగడిలో వికారాబాద్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది, ముందుగా హనుమాన్ మందిరం ఆవరణలో పార్టీలో యువకులను చేర్చుకుని ప్రచారంలో పాల్గొన్నారు. ఢిల్లీ నుంచి గల్లి దాకా పేద ప్రజలందరూ ఆత్మగౌరవంగా బతకాలని మహిళా అభ్యున్నతికి కృషి చేస్తూ ప్రతి ఇంటికి ఉచిత గ్యాస్ కనెక్షన్, ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కరోనా లాంటి కష్ట సమయంలో ఉచిత రేషన్ పంపిణీ చేసి ప్రజలను ఆదుకున్నటువంటి ఏకైక ప్రభుత్వం బిజెపి అనీ కరోనా సమయంలో దేశానికి నష్టం వాటిల్లకుండా ప్రజలు అధైర్య పడకుండా కరోనా వ్యాక్సిన్ కనుక్కొని ప్రతి భారతీయు నికి ఉచితంగా టీకాలు వేయించి ధైర్యంగా నిలబడ్డ కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా మరోసారి ప్రజలందరూ నిలవాలని దేశంలో శాంతి భద్రతలకు ప్రాధాన్యతనిస్తూ పరిపాలన చేస్తున్న బిజెపి పార్టీకి సపోర్ట్ చేస్తూ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కే పి రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నా భర్తను భారీ మెజారిటీతో గెలిపించండి

### గడ్డం సీతారెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో చేవెళ్ల అధికార కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి గడ్డం సీతారెడ్డి గారితో కలిసి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీ అమూల్యమైన ఓటును హస్తం గుర్తుకు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గడ్డం సీతారెడ్డి వికారాబాద్ పట్టణ ప్రజలను కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ మాట్లాడుతూ కరోనా సమయంలో పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి నేనున్నానని ఆదుకున్న గొప్ప వ్యక్తి గడ్డం రంజిత్ రెడ్డి, అలాంటి మంచి వ్యక్తిని మరోసారి ఎంపీగా గెలిపించుకుంటే వికారాబాద్ పట్టణం మరింత అభివృద్ధి దిశగా ముందుకు వెళ్తుందని అన్నారు. మరి ముఖ్యంగా మన వికారాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నేడు తెలంగాణ శాసనసభాపతిగా ఉన్నారు. అలాగే మన జిల్లాకు చెందిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు. వీరితోపాటు ఇప్పుడు ఎంపీని కూడా మన పార్టీకి చెందిన అభ్యర్థిని గెలిపించుకుంటే ముగ్గురు కలిసి వికారాబాద్ పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తారని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డినీ భారీ మెజారిటీతో గెలిపించుకుందాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వనాథం సత్యనారాయణ, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాలే లక్ష్మణ్ గుప్త, కౌన్సిలర్లు మాలే గాయత్రి లక్ష్మణ్, మోముల స్వాతి రాజ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు మోముల రాజ్ కుమార్, భరత్ రెడ్డి, సరాప్ సాయి కృష్ణ, సందీప్, పల్లవి, మేఘమాల తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సర్కారే మరోసారి రావాలి..



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ధారూర్ మండల శాఖ అధ్యక్షులు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి తరపున ధారూర్ మండలంలోని ఎబ్బనూర్, బాచారం గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ధారూర్ మండల ఇన్చార్జి వివేకానంద రెడ్డి సీనియర్ నాయకులు పాండు గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్ గౌడ్ బిజెపి నాయకులు వడ్లనందు, రాజు నాయక్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌడ్ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణ మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి సీనియర్ నాయకులు సుచరిత రెడ్డి, విశ్వనాథం మాజీ సర్పంచ్లు నందు, పరమేష్, శ్రీకాంత్ గౌడ్, అనిల్ గౌడ్, గిరిబాబు గౌడ్, శివ మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వివేకానంద రెడ్డి మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి నేరుగా చేరుకున్నాయని 2019 నుంచి 2028 వరకు ఉచితరేషన్ ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఉజ్వల యోజన కింద పేదలకు ఉచిత గ్యాస్ కలెక్షన్లు ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయి ప్రజలు మళ్ళీ ఒకసారి నరేంద్ర మోడీని ప్రధాని చేయడానికి ఉత్సాహంగా ఉన్నారనీ తెలిపారు.

# వాకింగ్ చేస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాంరెడ్డి వినూత్న ప్రచారం

**ఖమ్మం ప్రతినిధి ఎప్రిల్26(నినాదం న్యూస్)** ఖమ్మం కాంగ్రెస్ లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం సాయంత్రం నగరంలోని గొరిల్లా పార్క్ సమీప వాకర్స్ ప్యారడైజ్ లో, ట్యాంక్ బండ్ వద్ద ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ తో కలిసి వాకింగ్ చేస్తూ. అక్కడ వాకింగ్ చేస్తున్నవారిని పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అమ్మా.అక్కా అంటూ ఆప్యాయంగా మాట్లాడించారు. చేతి గుర్తుపై ఓటేసి.తనను ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమ పాలన కోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని వివరించారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశం. కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఎన్ ఎస్ యూ ఐ సమావేశానికి కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హాజరై మాట్లాడారు.

విద్యార్థి నాయకులంతా తమ ప్రాంతాల్లో యువ న్యాయ్ పథకం గురించి వివరించి, చైతన్యం నింపి .. భారీ మెజారిటీకి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మహమ్మద్ జావిద్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



మాజీ కార్పొరేటర్ నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, నాయకులు కొప్పుల చంద్రశేఖర రావు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ హుస్సేన్, షేక్ అబ్దుల్ రెహ్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో వివిధ శుభకార్యాలలో టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి తన అనుచర ముఖ్య నేతలతో కలిసి పాల్గొనీ నూతన వధూవరులకు శుభాకాంక్షలు, శుభాశీస్సులు అందజేశారు.



## శుభకార్యానికి హాజరైన మేయర్ దంపతులు



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దంపతులు కోలన్ నీలా గోపాల్ రెడ్డి లు 14వ డివిజన్ కార్పొరేటర్ రాజేశ్వరీ చౌదరీ,సీనియర్ నాయకులు వెంగయ్య చౌదరీ దంపతుల కుమార్తె ఎంగేజ్మెంట్ వేడుకకు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

ఈ వేడుకలో ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్,కార్పొరేటర్లు సురేష్ రెడ్డి,మేకల వెంకటేష్,కోలన్ వీరేందర్ రెడ్డి, రాఘవేంద్రరావు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రాజమోహన్ రెడ్డి,కోలన్ చంద్రశేఖర్ రెడ్డి,నాగరాజ్ యాదవ్,హరి,మహిళా నాయకురాలు సవిత జలంధర్ రెడ్డి,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చెయ్యి పార్టీలో చీలికలు

### సంపన్నుల ఇండ్లలోనే సీతారెడ్డి ఎన్నికల ప్రచారం

### సీతారెడ్డి ఎన్నికల ప్రచారంలో చైర్ పర్సన్ పట్టణ అధ్యక్షుడి తలోదారి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ గడ్డం రంజిత్ రెడ్డి సతీమణి సీతారెడ్డి శుక్రవారం వికారాబాద్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ చిగులపల్లి మంజుల రమేష్ 2వర్గాలుగా ఒకరితర్వాత ఒకరు సీతారెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంఘటనతో కార్యకర్తలు ఆశ్చర్యానికి గురయ్యారు పట్టణంలో సంపన్నుల ఇళ్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించడం ఏందని సొంత పార్టీ వారే చర్చించుకుంటున్నారు అందులోనూ రెండు వర్గాలుగా విడిపోయి ప్రచారం నిర్వహిస్తే పార్టీ అభ్యర్థి గెలుపు నల్లేరు మీద నడకేనని ప్రధాన నాయకుల మధ్య సఖ్యత కుదరనప్పుడు సెకండ్ స్థాయి క్యాడర్ పరిస్థితి ఏంటి అని ఇప్పటివరకు సెకండ్ స్థాయి క్యాడర్ కు ఏలాంటి పిలుపులు అందడం లేదని అయోమయానికి గురవుతూ అసెంబ్లీ ఎన్నికలు జరిగిన కొంతకా లానికే పార్లమెంట్ ఎన్నికలు రావడం అందులో అభ్యర్థులు జెండాలు మార్చడం పార్టీ



మారిన నాయకుడు వెంబడి అనుచరులు రాకపోవడం అసలు వికారాబాద్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు ఏ నాయకుడు ఏ పార్టీకి పనిచేస్తున్నాడో అర్థం కాని పరిస్థితులు మరికొందరు నాయకులు మౌనంగా ఉండడం కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించకపోవడం విచిత్రమైన పరిస్థితులు చూస్తున్నామని ఈ పరిస్థితులు ఎవరికీ లాభం చేకూరుస్తాయోనని చర్చించుకుంటున్నారు.

# బిజెపి అభ్యర్థి ఈటలకు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ

### పార్టీ క్యాడర్ లేకపోయినా ప్రజల గుండెల్లో నిలిచిన ఈటల రాజేందర్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి పార్లమెంట్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ కు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల్లో సంపూర్ణ ఆదరణ లభిస్తుంది. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం అవసరమైన క్యాడర్ సంపూర్ణంగా లేకపోయినా తెలంగాణ ఉద్యమ నేత, పేద ప్రజానీకానికి అండగా నిలిచే ఆత్మీయ నాయకుడు ఈటెల రాజేందర్‌ను గెలిపించుటకు ఆయన ప్రజల గుండెల్లో గొప్ప నాయకుడిగా నిలిచారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో త్రిముక పోటీ ఉన్నా గాని బిజెపి అభ్యర్థి తప్పక గెలుస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈటెల రాజేందర్ వ్యక్తిత్వమును, ఆయన నాయకత్వంను నియోజకవర్గ ప్రజలు ఎంతగానో నమ్ముతున్నారనే అభిప్రాయం ఆయా ప్రాంతాలలో ప్రజలు చర్చించుకుంటున్న మాటలను బట్టి అవగాహన కలుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమంలో కీలక భూమిక పోషించి, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం కేసీఆర్ మంత్రివర్గంలో కీలకమైన మంత్రి



పదవులు చేపట్టిన ఈటెల రాజేందర్ తన పదవికి వన్నెతెచ్చే విధంగా వ్యవహరించాడని ప్రజలు ప్రగాఢంగా నమ్ముతు న్నారు. వచ్చే నెలలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ గెలుపు కోసం ప్రజలు తమకు తాముగా నిర్ణయించు కోవడం విశేషం. త్రిముఖ పోటీలో ఇతర పార్టీ నేతలు ఎన్ని విధాలుగా ప్రచారం చేసిన ఫలితం ఉండదని ప్రజలు బహిరంగంగా చర్చించుకోవడం ఈటెల రాజేందర్ గెలుపు సత్యమని ప్రజల మాటల ద్వారా తెలుస్తుంది. ఎంతో గొప్ప నాయకులకు గానీ ప్రజల గుండెల్లో ఇంత గొప్ప స్థానం లభించని పరిస్థితులు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం ప్రజల్లో ఈటల నాయకత్వంపై నెలకొన్నాయి. ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్న ఈటెల రాజేందర్ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ అన్ని ప్రాంతాలలో చురుకుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తే భారీ మెజారిటీ సాధించడం తధ్యమని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## దేవతా విగ్రహాల పున: పతిష్ట వేడుకలకు హాజరైన సొంటి రెడ్డి పున్నారెడ్డి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం శ్రీరామ్ నగర్ "ఏ" లో గల ఆలయ కార్య నిర్వాహకుల ఆహ్వానం మేరకు శ్రీ రేణుక ఎల్లమ్మ, శ్రీ పోచమ్మ, నాగదేవత దేవాలయ పునః ప్రతిష్టాపన, ధ్వజస్తంభ నాభిశీల బొడ్రాయి నూతన ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలకు టీపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పుల్లరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ దేవత మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన దేవతామూర్తుల ఆశీర్వాదాలు తీసుకొని అందరూ బాగుండాలని మన స్ఫూర్తిగా ఆ భగవంతులను ప్రార్థించినట్లు సొంటి రెడ్డి పుల్లారెడ్డి వివరించారు.

# వధూవరులను ఆశీర్వదించిన కార్పొరేటర్ రావుల శేషగిరి





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ ఎన్. ఎం. ఎస్ గార్డెన్ లో జరిగిన శ్రీమై, ప్రవీణ్ ల వివాహ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆశీస్సులు అందజేశారు.

**వివాహ వేడుకలకు కార్పొరేటర్ హాజరు.**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం కె.వి.ఎస్ కన్వెన్షన్ లో గాజులరామారం వాస్తవ్యులు రాచకొండ రాజు కుమార్తె స్వాతి, అక్షయ్ చంద్ర ల వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన 125 డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, లక్ష్మణ్, నర్సింగ్, దాము, సురేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**సింధు, సందీప్‌ల వివాహ వేడుకలు హాజరైన కార్పొరేటర్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సుభాష్ చంద్రబోస్ నగర్ వాస్తవ్యులు పత్తి శ్రీనివాస్ కుమార్తె సింధు, సందీప్ వివాహ వేడుకలకు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ నవాబ్, నరసింహా, తారా సింగ్, శివ నాయక్, తౌరియా, సాబేర్, సోయల్ తదితర నాయకులు పాల్గొన్నారు.

**శ్రీ గోదా కృష్ణ గార్డెన్స్‌లో ..**

ఎల్లమ్మ బండ పరిధిలో శ్రీ గోదాకృష్ణ గార్డెన్స్ లో సుజాత, రాజేష్ ల వివాహ వేడుకలకు గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.





## స్ట్రాంగ్ రూమ్‌లను సందర్శించిన అధికారులు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** లోక్ సభ సాధారణ ఎన్నికలు 2024 పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ గ్రామంలోని శ్రీచైతన్య ఇంజనీరింగ్ కళాశాలలోని రిసెప్షన్ కౌంటింగ్ కేంద్రాన్ని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ గేంద్రాజ్ కోల్టే, పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్‌తోపాటు జిల్లా కలెక్టర్ వీపీ.గౌతమ్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సంయుక్తంగా సందర్శించారు. కళాశాలలోని అన్ని బ్లాకుల గదులను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఏర్పాట్లకుగాను గదుల విస్తీర్ణాన్ని పరిశీలించారు. పోలింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపర్చడానికి స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు పరిశీలించారు.భద్రతా తదితర అన్ని చర్యలు పకడ్బందీగా ఉండేట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, యువరాజ్, ట్రైనీ ఏఎస్పీ మౌనిక, రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, ఇతర అధికారులు.

## సింగరేణిలో వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన డీజీఎం పర్సనల్ రమేష్





**మణుగూరు ఏప్రిల్ 26( నినాదం న్యూస్) :** సింగరేణి కాలరీస్ లో ఉద్యోగస్తుల పిల్లలు వేసవి క్రీడల శిక్షణ శిబిరాన్ని శుక్రవారం సింగరేణి సంస్థ డీజీఎం పర్సనల్ రమేష్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లలు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా సెల్ ఫోన్ మీద దృష్టి పెట్టకుండా ఉండేందుకు ఈ క్రీడలు శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్నామని ఆయన తెలిపారు. క్రీడలు అనేవి విద్యార్థులకు శారీరిక దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంచి అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేయకుండా ఉండేందుకు ఇది ఒక మంచి అవకాశంగా ఉంటుందని పిల్లలు మానసిక స్థితికి బాగుండాలని సింగరేణి కాలనీ సంస్థ ఆధ్వర్యంలో ఈ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ శిబిరంలో ప్రతి ఉద్యోగి పిల్లలు పాల్గొని వాలీబాల్ అథ్లెటెక్స్ కరాటి బ్యాట్మెంటన్ షటిల్ తదితర క్రీడల్లో నైపుణ్యం పొందేందుకు 11 సంవత్సరాల వయసు నుంచి 18 సంవత్సరాలు వయసులోపు పిల్లలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు క్రీడలపై దృష్టి మళ్లిస్తే చెడు అలవాట్లపై పోయే అవకాశం ఉండదని దీని తల్లిదండ్రులు కూడా స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. క్రీడల్లో ప్రతిరోజు పాల్గొనే విధంగా తల్లిదండ్రు లు పిల్లల్ని ప్రోత్సహించాలని అందుకు కావలసిన ఏర్పాట్లు వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. నేటి పిల్లలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే భవిష్యత్తు కాలానికి క్రీడలు అనేవి శరీరానికి మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతుందని అని సందర్భంగా తెలిపారు. క్రీడలు పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు గెలిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు కూడా సింగరేణి కాలరీ సంస్థ తరపున అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి యూనియన్ నాయకులు ఈశ్వర్ ఐ ఎన్ టి సి యూనియన్ నాయకులు కృష్ణంరాజు సీఎంఓఏ కృష్ణమూర్తి %ఖజాం% కార్యదర్శి మదర్ సాయిబు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలే కాంగ్రెస్‌ను గెలిపిస్తాయి

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు





**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్ల నాగరాజు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆదేశాల మేరకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలలో పిట్ల నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేస్తూ, ప్రతి ఒక్కరూ చెయ్యి గుర్తుకు ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో వినాయక్‌నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు..

## కేంద్రంలో, రాష్ట్రంలో... కాంగ్రెస్ అధికారంలో ఉంటేనే పేదలకు మేలు

### నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా విస్తృత ప్రచారం





**మల్కాజిగిరి, ఏప్రిల్ 26(నినాదం న్యూస్) :** కేంద్రంలో, రాష్ట్రం లో అధికారంలో ఉంటేనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందడం తో పాటు, పేదలకు మేలు జరుగుతుందని నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేర్కొన్నారు. పార్ల మెంట్ ఎన్నికలలో భాగంగా మైనం పల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా శుక్రవారం నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి తిరుగుతూ, కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచారం ను నిర్వహించారు.వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, ప్రజలకు వివరిస్తూ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో నేరేడ్ మెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, చంద్ర శేఖర్, కే చెన్నారెడ్డి, వేముల రాజు, యాది, మహేష్, నారాయణ రెడ్డి, జాన్, కృష్ణ, రాఘవ, బాలకృష్ణ, మల్కాజిగిరి చికెన్ షాప్స్ అసోసియేషన్ సభ్యులు జి రాజు, మహిళలు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ వార్తలు

నినాదం



## స్నేహితుని వైద్యం కోసం రూ.38వేల సహాయం



**కేసముద్రం ఏప్రిల్ 25 (నినాదం న్యూస్):**
బాల్యంలో కలిసి చదువుకున్న మిత్రుని వైద్యం కోసం స్నేహితులంతా కలిసి సహాయం అందించారు. కేసముద్రం మండలం ఉప్పరపల్లికి చెందిన అన్నెపాక సురేందర్ మెదడు, గొంతు సంబంధించిన అనారోగ్యంతో కరీంనగర్ ప్రైవేటు ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో ఇప్పటికే లక్షల రూపాయలు ఖర్చు చేసిన ఆ కుటుంబానికి సహాయం అందించాలనే ఉద్దేశంతో కేసముద్రం స్టేషన్ హైస్కూల్ 1994-95 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు రూ.38వేల ఆర్థిక సహాయాన్ని అందించినట్లు ఆ క్లాస్మేట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మదూరి దినేష్ తెలిపారు. ఈ సహాయం లో ఉప్పరపల్లి గ్రామస్తులు రూ.2300 అందించగా మిగతా డబ్బులు క్లాస్మేట్ లు ఇచ్చినవి ఉన్నట్లు చెప్పారు. ఇలా సేకరించిన డబ్బులను కరీంనగర్ లో గురువారం సురేందర్ కుటుంబానికి 1994-95 క్లాస్మేట్ ల తరపున దూశెట్టి కిషోర్ అందజేశాడు. స్నేహితుని వైద్యం కోసం క్లాస్మేట్ లు చేయూతనివ్వడాన్ని పలువురు గ్రామస్తులు అభినందించారు.

## తెలంగాణ రాష్ట్ర లోకయుక్తకు చేరిన దళితులకు మూడెకరాల భూ పంపిణీ పంచాయితీ

**-100 రోజుల పనికి ఒక చిరునామా,**
**3 ఎకరాల భూమి కోసం**
**మరో తప్పుడు చిరునామా**
**-విచారణ లేకుండా 3 ఎకరాల భూమి**
**కేటాయించిన అధికారులు**


**కేసముద్రం ఏప్రిల్ 26, (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి అనే పథకంలో భాగంగా ఒకే కుటుంబానికి అప్పనంగా అత్తా కోడళ్ళకు ఆరు ఎకరాలుభూమిని కేటాయించడం జరిగింది. ఇట్టి విషయంలో లబ్ధిదారుల ఎంపికలో చాలా అవకతవకలు జరిగిందని, స్థానికంగా ఉండే వ్యక్తి ఒకతను లోకాయుక్తను ఆశ్రయించడం జరిగింది. ఇట్టి విషయంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి మరియు ఎస్సీ కార్పొరేషన్ ఈడి కి పలుమార్లు ఫిర్యాదు చేసిన ఎటువంటి స్పందన లేదు. లబ్ధిదారుల ఎంపికలో చాలా అవకతవకలు జరిగాయి. కొందరు అధికారులు ముడుపులు తీసుకుని ఇటువంటి నియమ నిబంధనలు పాటించకుండా ఒకే కుటుంబానికి చెందిన అత్తా కోడళ్ళకు అప్పనంగా ఆరు ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. ఎంపిక విషయంలో రేషన్ కార్డును ఒక యూనిట్ గా కేటాయించిన అధికారులు ఉమ్మడి కుటుంబంలో ఉన్నట్టు రేషన్ కార్డు ఉండి మరియు ఇండివిజువల్ గా ఉన్నట్టు రేషన్ కార్డు సృష్టించి లబ్ధి పొందడం జరిగింది. అటువంటప్పుడు అధికారులు పరిశీలన చేయకుండా ఎలా ఎంపిక చేశారని అనుమానాలు కలుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే కేసముద్రం విలేజి గ్రామానికి చెందిన దళితులను రాకుండా మహమూద్ పట్నం గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారులు (ఎన్ఆర్ఈజీఎస్) వందరోజుల ఉపాధి హామీ జాబు కార్డు భూక్యారామ్ తండాకు చెందిన నివాసిగా కలిగియున్నారు. ఈ భూ లబ్ధిదారుల ఎంపిక కోసం వారు కేసముద్రం విలేజి గ్రామంలో ఉన్నట్టు తప్పుడు కాగితాలను సృష్టించి కేసముద్రం విలేజ్ కి చెందిన ఒక వ్యక్తి యొక్క డోర్ నెంబర్ ను వాడుకొని లబ్ధి పొందడం జరిగింది. ఇట్టి విషయంలో కిందిస్థాయి అధికారులు కూడా నిమ్మకు నీరత్నట్టు ఉంటున్నారంటే మతల బెంటో అర్థం కావడం లేదు. ఇకనైనా కేసముద్రం మండల ఎమ్మార్వో ఇట్టి విషయంపై తక్షణమే స్పందించి అక్రమంగా లబ్ధి పొందిన లబ్ధిదారుల నుండి అట్టి భూమిని కాపాడి నిజమైన దళితులకు అట్టి భూమిని పంపిణీ జరిగేలా చూడాలని స్థానిక దళితులు కోరుకుంటున్నారు.

## అంగరంగ వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



**పరకాల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
పరకాల మండలం నాగారం గ్రామంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గౌడ కుల సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. కుల పెద్ద మార్క శ్రీనివాస్ ఇంటి వద్ద నుండి పెద్దమ్మ తల్లి బోనం నెత్తిన ఎత్తుకొని డప్పు చప్పులతో నృత్యాలతో శివసత్తుల ఆటపాటలతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గౌడ కులస్తులు గ్రామ ప్రజలు నిత్య అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్దలు గౌడ కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. .

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్ పర్సన్



**పరకాల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
పరకాల పట్టణ కేంద్రంలో మహదేవ్ కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుక మాదారం సొసైటీ చైర్మన్ నల్లల లింగమూర్తి అన్నయ్య కుమారుడు శ్రీకర్-రిచన మరియు దామెర ఏఎన్ఆర్ ఫంక్షన్ హాల్ జరిగిన వివా వేడుక పరకాల మున్సిపాలిటీ సిస్టం ఆపరేటర్ అట్ల సతీష్ తమ్ముడు రాజు-ప్రత్యూష ల వివాహ మహోత్సవ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ అనిత రామకృష్ణ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బొజ్జం రమేష్ , గురుజ పెల్లి ప్రకాష్ రావు, కౌన్సిలర్స్ మడికొండ సంపత్ కుమార్, పొరండ్ల సంతోష్, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్ , బండి రాణి సదానందం గౌడ్, మార్క ఉమా రఘుపతి గౌడ్, ఏకు రాజు తదితరులు పాల్గొన్నారు...

## ఉచిత కరాటే శిక్షణ శిబిరం

**పరకాల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
పట్టణ కేంద్రంలో మే ఒకటి నుండి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతున్నదని 33 సంవత్సరాల సీనియర్ కరటే మాస్టర్ మాడ సంపత్ మీడియా ముఖంగా తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే 1 నుండి జూన్ 10 వరకు ఉచిత కరాటే శిక్షణ పరకాల పట్టణ కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 7 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ శిక్షణలో సెల్ఫ్ డిఫెన్స్ .ఫిట్నెస్ .సింగిల్ డబుల్ నాన్ చాక్. స్టిక్స్. నాలుగు సంవత్సరాల బాలబాలికకు ప్రత్యేక శిక్షణ ఉంటుందన్నారు.

## మానసిక వత్తిడిని జయించి ముందుకు సాగాలి : కలెక్టర్ భవేశ్ మిశ్రా





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26 నినాదం న్యూస్ :**
శుక్రవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో మంచినీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల్లో చేపట్టిన పనులు, ఉపాధి హామీ పథకం పనులు తదితర అంశాలపై ఎంపిడీవోలు, డిపివోలు, మండల ప్రత్యేక అధికారులు, పంచాయతి రాజ్, గిరిజన సంక్షేమ, టి ఎస్ ఈ డబ్ల్యూ ఐడిసి ఇంజినీరింగ్, పంచాయతి క విద్యా శాఖ, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల గన్ పూర్ మండలం, కరకపల్లి గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న పల్లెబోయిన శ్రావణి మరణానికి శ్రద్ధాంజలి ఘటించి, రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బయం, దిగులుతో సమస్యలు అధిక మవుతాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ ధైర్యంగా జీవించాలని అన్నారు. విధుల నిర్వహణలో ఏదేని సమస్య వస్తే ఎంపిడిఓ, డిపిఓ దృష్టికి తేవాలని అక్కడ పరిష్కారం కాని పక్షంలో నేరుగా తనకు తెలియ చేయాలని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం 4-7 గంటల వరకు కలెక్టరేట్ నందు అందుబాటులో ఉంటానని కార్యదర్శులు నేరుగా కలసి సమస్యను చెప్పాలని తెలిపారు. సమస్యను మనలోనే దాచుకుని మదన పడటం వల్ల అది అనేక రుగ్మతలకు దారి తీస్తుందని, తద్వారా మనసులో మానసిక సంఘర్షణ జరిగి ఆత్మహత్యల వైపు నడిపిస్తుందని అన్నారు. ఎలాంటి బిడియం లేకుండా నిస్సంకోచంగా తెలియచేయడం వల్ల వత్తిడి తగ్గి మనసు ప్రశాంతత సంతరించుకుంతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ సిబ్బంది విధుల పట్ల సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని, నిధులు మంజూరులో అత్యంత జాగ్రత్తగా ఉండాలని అన్నారు. విధుల పట్ల క్రమశిక్షణ, అంకితభావం కలిగి ఉండాలని, మానసికంగా కృంగిపోయి క్షణికావేశంలో అఘాయిత్యాలకు పాల్పడి విలువైన ప్రాణాలను తీసుకోవద్దని సూచించారు. ప్రతి వ్యక్తి జీవితంలో ప్లస్, మైనస్ లు ఉంటాయని వాటిని అధిగమిస్తూ ధైర్యంగా ముందుకు సాగాలే కానీ నావల్ల కాదని ఆత్మస్థైర్యాన్ని కోల్పోయి తనువు చాలించడం సమస్యకు పరిష్కారం కాదని తెలిపారు. ప్రతి ఒక్కరికి వారి వారి స్థాయిని బట్టి సమస్యలు ఉంటాయని, ప్రపంచంలో సమస్యలు లేని మనిశులు ఉండరని, ప్రతికూల పరిస్థితిల్లో కూడా మనోధైర్యం కోల్పోకుండా ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు విజ్ఞప్తి మేరకు స్టడీ టూర్లు, వత్తిడి అధిగమించేందుకు మెడిటేషన్ వంటి కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, జడ్పి సీఈఓ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గ్రిడ్ ఈ ఈ మాణిక్యరావు, అన్ని మండలాల మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎపివోలు, పంచాయతి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ జూబ్లీహిల్స్‌లో సోషల్ మీడియా సమావేశం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి క్యాంప్ ఆఫీస్ జూబ్లీహిల్స్ లో ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో నిర్వహించిన రాష్ట్ర సోషల్ మీడియా సమావేశానికి శుక్రవారం కొండా దంపతుల ఆదేశాను సారం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి కొండా సోషల్ మీడియా టీం హాజరైనారు. శుక్రవారం రాష్ట్ర క్యాంప్ ఆఫీస్ జూబ్లీహిల్స్ లో ముఖ్య మంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో నిర్వహించిన రాష్ట్ర సోషల్ మీడియా సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా చైర్మన్ మన్నే సతీష్, రాష్ట్ర సోషల్ మీడియా కోఆర్డినేటర్ పెట్టెం నవీన్, స్టేట్ సెక్రటరీ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ నేహాల్, హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్ దీపక్, రాష్ట్ర సెక్రటరీలు, అన్ని నియోజకవర్గ కోఆర్డినేటర్ లు, కొండా దంపతుల ఆదేశానుసారాం శు క్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి జిల్లా కోఆర్డినేటర్ సోమ లక్ష్మి,కో -కోఆర్డినేటర్ దొంతుల రాజేష్ నేత, కళ్ళ భాస్కర్ రెడ్డి, ఊరుగొండ ప్రవీణ్, బోట్ల నితిన్, మంత్రి కమలాకర్ నేత, ఎం విష్ణు, రొడ్డ రంజిత్,దాసరి రాజశేఖర్, క్రాంతి, ఫైజల్,రొడ్డ రంజిత్, కంద కట్ల సచిన్, సంతోషిని,కస్తూరి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ క్లాసులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**పరకాల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసులు నడుపుతున్నటువంటి ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, భారత విద్యార్థి ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, అన్నారు శుక్రవారం రాంనగర్ లోనీ ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యాసంస్థల కు ప్రభుత్వం సెలవులు ప్రకటించినప్పటికీ వివిధ కోచింగ్ ల పేరుతో సమ్మర్ క్లాసులు నిర్వహిస్తూ విద్యార్థుల దగ్గర లక్షల వేల రూపాయలు ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేస్తున్నారన్నారు నగరంలో ఇంత జరుగుతున్న జిల్లాలో ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా సిగ్గుచేటు అన్నారు కొన్ని విద్య సంస్థలు బహిరంగంగా నడిపిస్తున్న కూడా ప్రభుత్వం గానీ విద్యశాఖ అధికారులు గానీ ఎందుకు చర్యలు తీసుకోలేక పోతున్నారు అన్నారు. తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి హనుమకొండ నగరంలో ప్రభుత్వ నియమా నిబంధనలు పాటించకుండా సమ్మర్ క్లాసుల పేరుతో నడుపుతు న్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్య సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకొని వెంటనే ఆ విద్య సంస్థలను గుర్తించి మూసివేయాలన్నారు .లేదంటే ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నగరంలో జిల్లా కేంద్రంలో ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పరిమళ జిల్లా కమిటీ సభ్యులు పురుషోత్తం సాయికిరణ్ పృధ్వీరాజ్ సృజన్ జగదీష్ సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన పలు సంఘాల నాయకులు



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ తూర్పు నియోజకవర్గం వరంగల్ జిల్లాకు చెందిన పలు సంఘాల నాయకులు అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ని శు క్రవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసారు. ఈ సందర్భంగా వరంగల్ 36 వ డివిజన్ పరిధిలోని జ్యోతిబసు నగర్ లో 200 ఫీట్ల రింగు రోడ్డు నిర్మాణం క్రింద దాదాపు 40 కుటుంబాలు వారి ఇండ్లను కోల్పోతున్నందున వారికి పునర్నివాసం కల్పించాలని మంత్రి సురేఖ కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మిత్ర బృందం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు దుబ్బ శ్రీనివాస్, కార్మిక సంఘం జిల్లా నాయకులు మర్రి శ్రీనివాస్, బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు గడల రమేష్ యాదవ్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ ఫిరోజ్, చింతల్ మీర్ మైల అధ్యక్షుడు ఎండీ సుల్తాన్, అనంతుల వీరేందర్, ముజాహిద్, బాధావత్ ఆనంద్, కూరతోట సాంబయ్య, గౌస్, సమీర్, అర్పత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన కీర్తిని సన్మానించిన కార్పొరేటర్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ వరంగల్ పరిధిలోని 16వ డివిజన్ కీర్తినగర్ కి చెందిన నమిలికొండ కిరణ్ కుమార్ కూతురు చిరంజీవి నమిలికొండ కీర్తి. ఇటీవల విడుదలైన ఇంటర్ ఫలితాలలో 467/470 మార్కులు సాధించగా కీర్తి ని ఘనంగా సన్మానించి,ఆశీర్వదించి ముమ్మందు ఉన్నత చదువుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన గ్రామానికి, డివిజన్ కు, జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించిన స్థానిక కార్పొరేటర్ సుంకరి మనీషా శివకుమార్. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి మెందు కమలాకర్, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కొండ వేణు, రవికుమార్,సోమేశ్వర్,యూత్ లీడర్లు వేణు, సతీష్, మహిళా నాయకురాలు సట్ల గీతారాణి,కిరణ్ కుమార్,బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి సమ్మేళనంలో పాల్గొన్న బిజెపి అభ్యర్థి అరూరి రమేష్



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
గ్రేటర్ వరంగల్ పరిధి హంటర్ రోడ్డులో గల సి ఎస్ ఆర్ గార్డెన్ లో బీజేపీ మహిళ మోర్చ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అరూరి రమేష్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా గెలుపు కోసం కృషి చేస్తూ నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి మహిళకు ధన్యవాదాలు. ప్రధాని మోడీ కేంద్ర ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేశారు.మహిళలలా కోసం ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ముద్ర లోన్లు, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళలకు భద్రత వంటివి కల్పించిన ఏకైక ప్రధాని మోడీ.మహిళలు అంత ఏకమైతే నా గెలుపు చాలా సునాయాసం.మోడీ అందిస్తున్న పథకాలను గడప గడపకు వివరించండి.13 వ తేదిన జరిగే పోలింగ్ లో కమలం పువ్వు గుర్తు పైన ఓటు వేయించే బాధ్యత మీరు తీసుకొవాలని, ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, వరంగల్, హన్మకొండ జిల్లాలా అధ్యక్షులు గంట రవి, రావు పద్మ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి, హన్మకొండ జిల్లా మహిళా అధ్యక్షురాలు రత్న లక్ష్మి, వరంగల్ జిల్లా మహిళా అధ్యక్షురాలు కళ్యాణి, నాయకురాలు మంజుల రెడ్డి, శ్రీదేవి, కార్పొరేటర్లు అనీత, స్వాతి, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వం అధిక మెజార్టీతో ఆరూరిని గెలిపించాలి : మురళీధర్ గౌడ్



**పరకాల ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
రైతుల పక్షపాతి బిజెపి ప్రభుత్వం అని వరంగల్ పార్లమెంటు ప్రబారి మురళీధర్ గౌడ్ అన్నారు. పరకాల పట్టణంలోని మయూరి గార్డెన్ లో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నియోజక వర్గ రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పార్లమెంటు ప్రబారి మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలు పాలన చేసిన టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పార్టీలు రైతులను ముంచాయని అన్నారు. రాష్ట్రంలో గత పదేళ్ల బీఆర్ఎస్, కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ సీట్లు గెలిచి జాతీయ స్థాయిలో చేసేదేమీ లేదు. కాంగ్రెస్ కు ఓటేస్తే మళ్లీ దోపిడి పాలన, అక్రమాలు వస్తాయని ఆరోపించారు. ఆగస్టు 15 రుణమాఫీ చేస్తామని మరో అబద్ధం ఆడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ రైతుల కోసం కిసాన్ కార్డ్ ,చిన్న పరిశ్రమల కోసం సబ్సిడీ రుణాలను ,ముద్రా రుణాలను, రైతులకు ఎరువులలో సబ్సిడీ ఇచ్చి ఎన్నో రకాలుగా రైతులను ఆదుకుంటున్నాడని అన్నారు. బీజేపీని అత్యధిక స్థానాల్లో గెలిపించాలని వరంగల్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఆరు రమేష్ కు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు దిండు సారయ్య, పరకాల నియోజకవర్గం కాంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, గుజ్జ సత్యనారాయణ రావు, పార్లమెంటరీ కో కన్వీనర్స్ తాళ్ల పెల్లి కుమారస్వామి గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్ది మహేందర్ రెడ్డి, మారపల్లి రామచంద్రారెడ్డి, బెజ్జంకి శేషాద్రి, సింగవేన రవీందర్ యాదవ్, తక్కల్లపల్లి అమృతారావు, బండి కోటేశ్వర్, పోలుసాని తిరుపతిరావు, మధుకర్, మేకల రాజవీరు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్‌కుమార్‌కు ప్రచారం



**వరంగల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ శుక్రవారం కాజీపేటలోని డీజిల్‌కాలనీ, 47, 62,63 డివిజన్లలో ప్రచారంలో పాల్గొన్నారు. కాగా ప్రచార కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ, మాజీ మంత్రి బస్వరాజు సారయ్య ప్రారంభించారు. భారత రాష్ట్ర సమితి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఓరుగల్లులో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు మంచికి విధ్వంసం, విద్రోహనికి మధ్య జరుగుతున్న పోరాటమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, కాంగ్రెస్, బీజేపీ రెండూ ఒక్కటే నని, ప్రజలను మోసం చేసినవే ఆ రెండు పార్టీలని,విభజన చట్టంలోని హామీల సాధన కోసం పోరాడుతామని,పరిశ్రమలు, ఉద్యోగాలు జిల్లాకు రావాలని, మామూనూర్ ఎయిర్ పోర్ట్, టెక్స్‌టైల్ పార్కు కేసీఆర్ హయాంలోనే అడుగులుపడ్డాయని, నాడు తెలంగాణ కోసం అనేక పోరాటాలు చేశాను, ఆదరించండి, కార్యకర్తలు ఉత్సాహంగా పని చేస్తున్నారు.అధికారం అనుభవించి పార్టీ వీడిపోయిన వారిని ఓడించేందుకు కసిగా పని చేస్తున్నారు. ఓరుగల్లు హక్కుల కోసం కొట్లాడే నాయకులు పార్లమెంట్‌లో ఉండాలి, డాక్టర్ సుధీర్ కుమార్ పోరాట నాయకుడని,ప్రజలు కాంగ్రెస్ మోసాలను గుర్తిస్తున్నారని,మైనారిటీలు, మహిళలు, రైల్వే రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున స్వాగతం, మద్దతు తెలిపారు.ప్రజల్లోని అన్ని వర్గాల వారు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్నే కోరుకుంటున్నారు.కాజీపేట అభివృద్ధికి కృషి చేశాం, ఐటీఐ కళాశాల, రోడ్లు, డ్రైయినేజీలు, మౌలిక వసతులు కల్పించామని,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపిస్తే విభజన, ప్రజల కోరిక అయిన కోచ్ ఫ్యాక్టరీ కోసం కొట్లాడుతామని, వారు పిలుపునిచ్చారు.

## ప్రమాదవశాత్తు వరి కోత మిషన్ తగిలి వ్యక్తి మృతి



**డోర్నకల్ ఏప్రిల్ 26(నినాదం న్యూస్ ):**
మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామం టిలవత్ తండాలో విషాదం చోటుచేసుకుంది.వరి కోత మిషన్ వరి కోస్తుండగా ప్రమాదవశాత్తు వరి కోత మిషన్ తగిలి టిలవత్ తండాకు చెందిన టిలవత్ వేంకన్నా(36) ఆక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న మరిపెడ పోలీసులు దర్యాప్తు చేసి సమాచారం అందజేస్తామన్నారు.

## బిజెపి గెలుపు కోసం మరిపెడ మున్సిపాలిటీలో విస్తృత ప్రచారం

**- దేశంలో మోడీ హావ కొనసాగుతుంది**

**- తెలంగాణ రాష్టం ఎంపీ సీట్లలో డబుల్ డిజిట్ దిశగా బిజెపి అడుగులు**

**-మరిపెడ మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు పులి శ్రీను**



**డోర్నకల్ ఏప్రిల్ 26(నినాదం న్యూస్ ):**
బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి రావడానికి మహబూబాద్ బిజెపి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి సీతారాం నాయక్ గెలుపు కోసం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 221,223 వార్డ్ లో బిజెపి మరిపెడ మండల ఓబీసీ అధ్యక్షులు పులి శ్రీను ఇంటింటా తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు.వార్డ్ లోని మహిళలు కూడా స్వచ్ఛందంగా బిజెపి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని, కావున మరో మారు బిజెపికి అవకాశం కల్పించాలంటే కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బిజెపి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. అయోధ్యలో మందిరాన్ని నిర్మించి భారతదేశ ప్రజల చిరకాల కోరికను తీర్చిన ఘనత పీఎం నరేంద్ర మోడీకి దక్కుతుందన్నారు.గల్లీలో ఎవరున్నా కూడా ఢిల్లీలో మాత్రం బిజెపి ప్రభుత్వం ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మహిళలు పాల్గొన్నారు.

## ఇందూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దటమే నా లక్ష్యం

**-పార్లమెంట్ ఎన్నికల్లో యువత ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలి**

**-చాయ్ పే చర్చలో ఎంపీ అరవింద్**




**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) ::**
ఇందూరు నగర ప్రజల చిరకాల వాంఛ అయిన నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చదిద్దరమే తన లక్ష్యమని నిజామాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. శుక్రవారం నిజామాబాద్ నగరంలోని పాలిటెక్నిక్ మైదానంలో నిర్వహించిన చాయ్ పే చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పార్లమెంట్ ఎన్నికల్లో యువత తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకోవాలని అప్పుడే దేశ భవిష్యత్ ను తీర్చిదిద్దిన వారవుతారని అన్నారు. దేశంలో సమర్థమైంతమైన నాయకులను ఎన్నుకోవాల్సిన బాధ్యత కూడా యువత పైనే ఉందని అందుకే ప్రతి ఒక్కరు నిర్లక్ష్యం చేయకుండా యువత ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా గతంలో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వం 100 కోట్ల నిధులతో అమృత్ పథకం స్కీం ద్వారా నిధులు మంజూరు చేస్తే అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం కింద మలుచుకున్నారని ఆరోపించారు. తమ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లో ఆధునికరణ పనులు అదేవిధంగా రైల్వే బ్రిడ్జి ల్లా నిర్మాణ పనులు వేగవంతం గా పనులు కొనసాగుతున్నాయన్నారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు కేవలం ఒకే వర్గానికి ప్రాధాన్యత ఇస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రజలు వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు సమాజాన్ని చదవాలి

**-ఇంటర్ విద్యాధికారి రవి కుమార్**

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
విద్యార్థులు చదువులతో పాటు సమాజాన్ని చదవాలని అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలని మోడల్ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులకు పరీక్షల పట్ల ఒక అవగాహన వస్తుందని అదే విధంగా ఆత్మస్థైర్యాన్ని పెంపొంది స్తాయని నిజామాబాద్ జిల్లా డి ఐ ఈ ఓ రవి కుమార్ అన్నారు. 21 తేదీన ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 800 మంది విద్యార్థులు కు నిర్వహించిన మోడల్ ఎప్ సెట్ - నీట్ పరీక్ష లో ఈ పరీక్షలలో ప్రతిభను కనబరిన విద్యార్థులకు కార్యక్రమంలో డి ఐ ఈ ఓ రవి కుమార్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎ ఐ ఎస్ ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజలి, రఘురాం నాయకుడు నవిన్, ఎ ఐ ఎఫ్ ఐ నిజామాబాద్ జిల్లా కార్యదర్శి రంజిత్ మరియు విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలి

**కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన**




**నల్గొండ బ్యూరో, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించినందున పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని రాజకీయ పార్టీలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన కోరారు.శుక్రవారం ఆమె పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికలకు మే 2న నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుందని, ఆ రోజు నుండి మే 9 వరకు నామినేషన్ల స్వీకరణ, మే 10న నామినేషన్ల పరిశీలన, మే 13న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని తెలిపారు. మే 27న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పట్టబద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం పోలింగ్ ఉంటుందని, జూన్ 5న కౌంటింగ్ ఉంటుందని, జూన్ 8వ తేదీ నాటికి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని ఆమె వెల్లడించారు.ఈ ఎన్నికలకు సంబంధించి నల్గొండ జిల్లా కలెక్టర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించడం జరుగుతుందని, 12 జిల్లాలలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలు, ఓటర్లు ఉంటారని, 37 మంది ఏఆర్వోలు పట్టబదుల ఎమ్మెల్సీ ఎన్నికల ఏఆర్వోలుగా వ్యవహరిస్తారని తెలిపారు. పట్టబద్రులఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 600 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 1400 పైబడి ఉన్న పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఎన్నికల కమిషన్ కు ప్రతిపాదించడం జరిగిందని ఆ వివరాలు రావలసి ఉందని ఆమె వివరించారు. మొత్తం 4,91,396 మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ కేంద్రాలు తదితర అంశాలకు సంబంధించి ఇదివరకే రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగిందని, ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్ రావు సూర్యవంశి,వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్, పోలీస్ పరిశీలకులు అమోఘజీవన్ గాంకర్ ,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## విన్నర్స్ చెస్ అకాడమీ చెస్ హ్యాండ్ రైటింగ్, డ్యాన్స్ క్లాసుల పోస్టర్ ఆవిష్కరణ



**మిర్యాలగూడ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
విన్నర్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో రేటింగ్ ప్లేయర్స్ (నేషనల్ ప్లేయర్స్) తో చెస్ క్లాసులు, హ్యాండ్ రైటింగ్, డ్యాన్స్ క్లాసులు ఈ నెల 28 నుంచి మిర్యాలగూడ పట్టణంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ ఆర్.ఎస్. ది. స్కూల్ లో నిర్వహించబడుతున్నాయని నిర్వాహకులు ఇబ్రహీం తెలిపారు. క్లాసులకు సంబంధించిన పోస్టర్ ను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, దామరచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ చెస్ గ్లాసులు ఈనెల 28 నుంచి మే 22 వరకు ఐదు సంవత్సరాలు దాటిన వారందరికీ నేర్పించబడుతుందని తెలిపారు. హ్యాండ్ రైటింగ్ తెలుగు, ఇంగ్లీష్, హిందీ, డ్రాయింగ్, క్లాసులు ప్రతిరోజు సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. డ్యాన్స్ క్లాసులు సైతం ఇదే సమయంలో నేర్పించబడతాయన్నారు. అడ్వాన్స్ టెన్త్, ఇంటర్ క్లాసులు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఐఐటి ఫౌండేషన్ క్లాసెస్ 6 వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఇంటర్(ఎంపీసీ) వారికి క్లాసులు ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రాంతానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీం కోరారు. సమాచారం కొరకు 9032690126, 9989451047 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మౌలిక సౌకర్యాలు కల్పించాలి

**• జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి**



**మిర్యాలగూడ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
వేసవి సెలవుల్లోనే అన్ని పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా అన్ని పనులు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి తెలిపారు. ప్రాథమిక పాఠశాల యాద్గార్ పల్లి నందు మూత్రశాలల ఆధునికీకరణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు.టైల్స్, బేసిన్స్ నాణ్యమైన కంపెనీ ద్వారా మాత్రమే కనుగోలు చేయాలని పేర్కొన్నారు. పాఠశాల పునః ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిఫికేషన్, తాగునీటి సౌకర్యం, మైనర్ రిపేర్లు, మూత్రశాలల ఆధునికీకరణ, అవసరాన్ని బట్టి నూతన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం ఏర్పాటు చేసుకొని తరచుగా పాఠశాలలు సందర్శించి పనులు పర్యవేక్షించాలని ఆదేశించారు. మిర్యాలగూడ మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు వేగవంతంగా చేయిస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి ఆదినారాయణ ను అభినందించారు. ఆయన వెంట మండల విద్యాధికారి ఎం బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు...

## పార్లమెంట్ ఎన్నికలలో అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే అధిక మెజారిటీ రఘువీర్ రెడ్డికి రావాలి



**మిర్యాలగూడ ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
అడవిదేవులపల్లి మండలంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ కంటే అధిక మెజారిటీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికు వచ్చే విధంగా ప్రతిఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, నాయకులు పనిచేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) కోరారు. శుక్రవారం నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుకోసం ప్రచార కార్యక్రమంలో భాగంగా అడవిదేవులపల్లి మండలంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు మన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా బంధువు కుందూరు జానారెడ్డికు మనం ఇచ్చే బహుమానం కావాలని అన్నారు. ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, ఎంత మంది కొత్త నాయకులు వచ్చి పార్టీలో చేరినా గతం నుంచి పార్టీ కోసం పనిచేసిన నాయకులకే ప్రాధాన్యత ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తీరావత్ స్కైలాబ్ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు బాలు నాయక్,కాంగ్రెస్ నాయకులు బిఎల్అర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికల బరిలో నుంచి పదిమంది అభ్యర్థుల ఔట్

**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగంగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ స్థానానికి దాఖలైన నామినేషన్లను కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ శుక్రవారం స్క్రూటినీ జరిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికల పరిశీలకులు ఎలిస్ వజ్ ఆర్ సమక్షంలో అభ్యర్థులు, వారి ప్రతినిధుల ముందర రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతృత్వంలో నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా 10 మంది అభ్యర్థులు సమర్పించిన అన్ని సెట్ల నామినేషన్లు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని కలెక్టర్ వివరించారు. నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి 42 మంది అభ్యర్థులు 90 నామినేషన్లు దాఖలు చేయగా, స్క్రూటినీలో 10 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 32 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. అఫిడవిట్ సమర్పించకపోవడం, సక్రమంగా లేకపోవడం, నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయకపోవడం, ప్రతిపాదకుల వివరాలు పొందుపర్చకపోవడం వంటి కారణాల వల్ల పది నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. ఈ మేరకు ఒక్కో అభ్యర్థి వారీగా నామినేషన్ పత్రాలను వారి సమక్షంలోనే పరిశీలిస్తూ, తిరస్కరణకు గురైన నామినేషన్లు ఎందుకు తిరస్కరించబడ్డాయనే వివరాలను స్వయంగా కలెక్టర్ అభ్యర్థులకు వెల్లడించారు.

**నామినేషన్ల తిరస్కరణకు గురైన అభ్యర్థులు వీరే**

నామినేషన్లు తిరస్కరణకు గురైన వాటిలో మిర్యాల్ కర్ జయప్రకాశ్, పోతు అశోక్, మొహమ్మద్ జమీల్, ఎం.డీ.షాహెద్ ఖాన్, కొండూరు గంగాధర్, పానిగంటి రజితావాణి, చెంచుల అశోక్, బేగరి పోశం, మీసాల శ్రీనివాస్ రావు, వి.మహాతేజ అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాలేదని కలెక్టర్ తెలిపారు. స్క్రూటినీ ప్రక్రియలో అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, సహాయ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు ఓటేస్తే దేశంలోని ప్రతి హిందూ మహిళలకు ప్రమాదం పొంచి ఉంది



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ కి మహిళలు ఓట్లు వేస్తే హిందూ మహిళలు ప్రమాదంలో పడడం ఖాయమని నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ట్రిపుల్ తలాక్ బిల్లును తమ బిజెపి ప్రభుత్వం తెస్తే దాన్ని నిర్వీర్యం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుందని విమర్శించారు. తాము ట్రిబుల్ తలాక్ ప్రస్తావనచ్చినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తూనే వస్తుందని ఆయన అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీకి మహిళలు ఓటు వేస్తే హిందువు మహిళలు తమ ఆత్మ గౌరవాన్ని భద్రతను కోల్పోవాల్సి వస్తుందన్నారు. దేశంలో జరిగే ఏ ఎన్నికలైన మహిళ ఓటు బ్యాంకు కీలకమని ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్దేశించేది కేవలం మహిళా ఓటర్లేనని ఆయన స్పష్టం చేశారు. అర్బన్ నియోజకవర్గంలో బిజెపికి మహిళా మోర్చా తరపున పెద్ద ఎత్తున మహిళలు మద్దతు తెలుపుతున్నారని దీన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేని ఆయన అన్నారు. అదేవిధంగా అర్బన్ నియోజకవర్గం నుంచి అరవింద్ సమక్షంలో మహిళలు పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో చేరారు. అర్బన్ ఎమ్మెల్యే దంపాల్ సూర్యనారాయణ గుప్తా, మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, పంచ రెడ్డి ప్రవళిక పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వై.ఆర్.డేవిడ్



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
ఆల్ ఇంటిగ్రేటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ జిల్లా అధ్యక్షులు వై.ఆర్.డేవిడ్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం నగరంలోని మున్నూరు కాపు సంఘంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ వై.ఆర్.డేవిడ్ ని పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా జీవన్ రెడ్డి , ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నగర అధ్యక్షులు కేశ వేణు, మాజీ డిసిసి ప్రెసిడెంట్ గడుగు గంగాధర్, రత్నాకర్ , కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు, మాజీ ఎమ్మెల్సీ ఆకుల లలితా , నిజామాబాదు పట్టణ మాజీ మేయర్ ఆకుల సుజాత , కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ళల్లో 50 సంవత్సరాల అభివృద్ధి చేసి చూపించిన ఘనత టీఆర్ఎస్ దే

**-ప్రశ్నింగే గొంతు బాజిరెడ్డి గోవర్ధన్ ను ఎంపీగా గెలిపించాలి**


**-మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త**



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 37వ డివిజన్ మైసమ్మ మందిరం కెనాల్ కట్ట వద్ద నుంచి టిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గెలుపు కోసం మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిగాల మాట్లాడుతూ ఢిల్లీలో ప్రశ్నించే గొంతును గెలిపించుకోవడమే లక్ష్యమని , బాజిరెడ్డి గోవర్ధన్ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. అభివృద్ధి అంటే కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో 50 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపించిన ఘనత మాదే అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో 24 గంటల కరెంటు, రైతులకు నీరు అందిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టుమని పది రోజులు కాకముందే కరెంటు కట్, పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. ప్రజలను మోసం చేసి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గారంటీలను అట్టకెక్కిచ్చిందని అన్నారు. ఏం చేయాలన్నా టిఆర్ఎస్ ప్రభుత్వం తోనే సాధ్యమవుతుందని తెలిపారు. మళ్లీ ముఖ్యమంత్రి కేసీఆర్ని చూడాలని ప్రజలు కోరుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్, డివిజన్ అధ్యక్షులు ప్యాట సంతోష్,ప్రభాకర్ రెడ్డి,సుజిత్ సింగ్, సత్యప్రకాశ్, నరేష్ యాదవ్, డివిజన్ ప్రజలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల పండగ సందర్బంగా నూతన పోలింగ్ కేంద్రం ఓటర్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆహ్వానాలు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 26:-(నినాదం న్యూస్):**
ఎన్నికల పండగ సందర్భంగా నూతన పోలింగ్ కేంద్రం ఓటర్లకు నల్లగొండ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆ హ్వా నా లం పంపారు. జిల్లాలోని మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో 263 పోలింగ్ కేంద్రాలుండగా ఓటర్ల సౌకర్యార్థం అదనంగా దామరచర్ల మండల కేంద్రంలో పోలింగ్ బూత్ నెంబర్ 200 ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అయిన హరిచందన సంతకం చేసిన ఆహ్వాన పత్రంలో భారత ఎన్నికల సంఘం ప్రధాన ఉద్దేశ్యం ఏ ఒక్క ఓటర్ మిగిలి పోకూడదు లక్ష్యాన్ని సాధించే దిశలో రాబోయే పార్లమెంట్ఎన్నికలు - 2024లో ఓటు వేయడానికి అనుకూలంగా పోలింగ్ కేంద్రం చేరువ చేసే ప్రయత్నంలో గతం కంటే నివాసనికి దగ్గరగా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. సదావకాశాన్ని, ఓటు హక్కును వినియోగించు కోవాలని ఆహ్వానం లో కోరారు. దామరచర్ల పోలింగ్ కేంద్రంలోని 330 మంది ఓటర్లకు ఆహ్వానాలు ఇస్తామని మిర్యాలగూడ ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు.



## అధికారంలోకి రాగానే ప్రజల సొమ్మును ప్రజలకు అప్పగిద్దాం

- ఎవడబ్బ సొమ్మని ప్రజాధనాన్ని అతని అంబానీలకు దారాదత్తం చేస్తారు?
- గల్లా ఎగరేసి చెప్పండి.. ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసి చూపిద్దాం..
- వినోద్ సంజయ్ లకు పొన్నం సవాల్
- వెలిచాల రాజేందర్ గెలుపు కోసం హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం విస్తృత ప్రచారం



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అంబానీ, అదానిల వద్ద మురుగుతున్న ప్రజాధనాన్ని వెలికి తీసి, ఎవరి సొమ్ము వారికి అప్పగిస్తామని, ఆ బాధ్యత కేంద్రంలో అధికారంలోకి రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి ఇది చాలా రాజేందర్ రావు గెలుపు ఆకాంక్షిస్తూ హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలోని కోహిడ, చిగురు మామిడి, సైదాపూర్ మండల కేంద్రంల్లో వేలాదిమంది కార్యకర్తలు నిర్వహించిన భారీ రోడ్ షోల అనంతరం ఆయా మండలాల్లో జరిగిన కార్నర్ మీటింగ్స్ లో పార్టీ శ్రేణులు, హెూటల్ ఉద్దేశించి పొన్న ప్రభాకర్ ప్రసంగించారు. 2004 నుండి 2014 వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీను అమలు చేసి దేశాన్ని అన్నపూర్ణ తీర్చిదిద్దిందని, అనంతరం కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీలో ప్రజలను హరిగోస పెట్టుకున్నయని విమర్శించారు. కేంద్రంలో అధికారం చేపట్టిన బిజెపి నిత్యవసర ధరలు చుక్కలు చూపిస్తున్నాయని ఆరోపనతో అధికారంలోకి వచ్చి, పదేళ్లలో దేశాన్ని దోచుకొని అదానీ, అంబానీలకు దారదత్తం చేసిందని విమర్శించారు. పదేళ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికారం చేపట్టిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించడంతోపాటు, రూ.500 కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అందిస్తూ మహిళల మనసుల్లో ఆదిరాభిమానాలు చురగొందని పేర్కొన్నారు. ఇక ఆగస్టు 15 లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఇస్తామని కాంగ్రెస్ శ్రేణులు గొల్ల ఎగరేసుకొని చెప్పాల్సిందిగా సూచించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను చేరువ చేస్తున్న ఘనత కాంగ్రెస్ కె దక్కుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిగా ఎదిగానని, నియోజకవర్గ ప్రజల ఆత్మగౌరవాన్ని మరింత పెంపొందించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దేవుడి పేరు చెప్పి ఓట్ల అడిగే మూరు?లను దరిదాపులకు కూడా రానివ్వ వద్దని ఓటర్లకు సూచించారు. జిల్లా మంత్రిగా తనతోపాటు ఎమ్మెల్యేలు నియోజకవర్గం ఇన్చార్జిలు మాజీ ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ కలిసి రాజేందర్ రావుని ఎంపీగా గెలిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆదేశానుసారం ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి నియోజకవర్గంలో పర్యటిస్తున్న మంత్రి పొన్నంతో పాటు అభ్యర్థి ఇది చాలా రాజేంద్ర రావుకు ఆయా మండలాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఒక్కో గ్రామంలో అర కిలోమీటర్ మేర జనాలతో కళకళలాడింది.

## కాంగ్రెస్, బిజెపిపార్టీలకు కరీంనగర్‌లో ఓటేసే పరిస్థితి లేదు

- మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్)**
రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిని పల్లి వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలని కరీంనగర్ ఎమ్మెల్యే మాజీమంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. నేడు శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నివాసంలో కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులతో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ కరీంనగర్ నియోజకవర్గంలో తనను 20 సంవత్సరాలుగా ఆదరిస్తున్నారని. ఒకసారి కౌన్సిలర్ గా ఒకసారి కార్పొరేటర్ గా నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని.. ప్రతి ఎన్నికలోను నాయకులు కార్యకర్తలు తనకు అండగా నిలిచారని. గుర్తు చేశారు... పార్లమెంటులో ప్రశ్నించే గొంతు ఉండాలని...ఈ పార్లమెంటు ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకమైనవని అని అన్నారు..వినోద్ కుమార్ గారిని భారీ మెజారిటీతో గెలిపిస్తే ఎమ్మెల్యేగా తాను ఎంపీగా వినోద్ కుమార్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి నిధులు తీసుకొచ్చి కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు . ఎమ్మెల్యే,ఎంపీ ఒకే పార్టీ వారైతే అభివృద్ధి నిరంతరం కొనసాగుతుందని అన్నారు.. కరీంనగర్ లో కాంగ్రెస్, బీజేపీ పార్టీల కు ఓటేసే పరిస్థితి లేదని అన్నారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో గడపగడపకు వెళ్లి 10 ఏళ్ల బిఆర్ఎస్ పాలన గురించి వివరించాలని అన్నారు.. బిజెపి పార్టీ దేవుని పేరు చెప్పి ఓట్లు దండుకునుడు తప్ప.. నియోజకవర్గంలో పావు కిలోమీటర్ కూడా రోడ్డు వేయలేదని ఎద్దేవా చేశారు.. నాలుగు నెలల్లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి చూశామని.. ఆచరణ సాధ్యం గాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు.. గ్రామాల్లో రైతులు టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య పిల్లి శ్రీలత– మహేష్ ‘ తోట తిరుపతి కరీంనగర్, కొత్తపల్లి మండల అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి కాసారపు శ్రీనివాస్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి మధు కో ఆప్షన్ సభ్యులు సాబీర్ పాషా, వైస్ ఎంపీపీ తిరుపతి నాయక్, సుంకిశాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికలో తప్పిన పెను ప్రమాదం

**జమ్మికుంట, ఏప్రిల్ 26( నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్డులో గల స్మశాన వాటికలో సిబ్బందిచెట్ల ఆకులను, చెత్తా చెదారాన్ని శుభ్రం చేసి చెత్తని కాలబెట్టడానికి మంట పెట్టగా గాలికి పక్కనున్నటువంటి పంట పొలాల్లోకి మంట ఒక్కసారిగా దూసుకెల్లడంతో కొంత పశుగ్రాసం అంటుకోగా వెంటనే అక్కడున్న సిబ్బంది ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేసి సమాచారం అందించారు.. వెంటనే స్పందించిన జమ్మికుంట ఫైర్ స్టేషన్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని ఫైర్ ఇంజన్ నీటితో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.. దీనితో భారీ ఆస్తి నష్టం జరగక పోవడం తో అక్కడున్న రైతులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.. చాకచక్యంగా మంటలను అదుపులోకి తీసుకున్న జమ్మికుంట ఫైర్ స్టేషన్ అధికారి రాజయ్య ని, సిబ్బంది ని స్థానిక ప్రజలు అభినందించారు..

# నాయకులు కార్యకర్తలకు మధ్య సమన్వయ లోపం

**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి పార్టీలలో కార్యకర్తలకు నాయకులకు మధ్య సమన్వయ లోపంతో ప్రచారం లో జోష్ తగ్గింది. మూడు ప్రధాన పార్టీలలో బలమైన అభ్యర్థులు బరిలో ఉన్నప్పటికీ మూడు పార్టీలలో కూడా కార్యకర్తలకు నాయకులకు మధ్య సమన్వయం లోపించడంతో ప్రచారం మందకొడిగా సాగుతుంది. అధికార కాంగ్రెస్ పార్టీలో కొంచెం ఉత్సాహం ఉన్నప్పటికీ టిఆర్ఎస్ బిజెపిలలో ఏమాత్రం ప్రచారం ఉత్సాహంతో జరగడం లేదు. ముఖ్యంగా కార్యకర్తలకు నాయకులకు మధ్య సమన్వయ లోపం కార్యకర్తలను నాయకులు పట్టించుకోకపోవడం అవసరానికి వాడుకొని తర్వాత కార్యకర్తలను పట్టించుకోవడంలేదని కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రచారానికి దూరంగా ఉంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కష్టపడ్డ కార్యకర్తలను నాయకులు గుర్తించడం లేదని ఎంతసేపు వారికి అనుకూలంగా ఉన్న వారిని మాత్రమే నాయకులు దగ్గర ఉంచుకుంటున్నారని కష్టపడి జెండా మోసిన కార్యకర్తలకు గుర్తింపు రావడంలేదని కార్యకర్తలు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. దీనికి తోడు




విపరీతమైన ఎండలు ఉండడంతో జనం కూడా ప్రచారం వైపు మొగ్గు చూపడం లేదు. కనీసం 20 రోజులు కూడా ఎన్నికలు లేవు అయినప్పటికీ మండల కేంద్రాల్లో తప్ప గ్రామీణ ప్రాంతాల్లో కనీసం ఓటేయమని అడిగే నాయకుడు లేరని గ్రామాలలో ప్రజలు అంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎగిరెగిరి పడిన నాయకులు ఆ తరువాత వస్తున్న పార్లమెంటు ఎన్నికలకు పని చేయడానికి వెనుకడుగు వేస్తున్నారు కారణం ఆర్థిక పరమైన ఇబ్బందులే. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఖర్చు పెడుతూ కార్యకర్తలను చూసుకునేవారు పార్లమెంటు ఎన్నికల్లో కార్యకర్తలను పార్లమెంట్ అభ్యర్థులు పట్టించుకున్న పాపాన పోలేదని అందుకే ప్రచారంలో కార్యకర్తలు దూరంగా ఉంటున్నారు. ఎంతసేపు స్థానిక నాయకులకే ఎంపీ అభ్యర్థులు కలవడం కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో ఈసారి ఓటింగ్ శాతం కూడా బాగా తగ్గే అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో ప్రచారం లో జోష్ లేకపోవడంతో ఎన్నికల సందడి కనబడడం లేదు.

## అపరభగీరధుడు తొలి సీఎం కేసీఆర్ కు అండగా నిలవండి



**జమ్మికుంట, ఏప్రిల్ 26:(నినాదం న్యూస్) :**
నాడు సమైక్య రాష్ట్రంలో నీటి బిందెలు, నీళ్ల ట్యాంకర్లు, ఫ్లోరైడ్ సమస్య, ఆడబిడ్డలు నీళ్లు మోయడం జరిగేవని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో మిషన్ భగీరథ లాంటి గొప్ప పథకం తీసుకువచ్చి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం, ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి అందరికీ సురక్షిత మంచినీరు ఇచ్చి, ఎవరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూసుకున్న అపరభగీరధుడు తొలి సీఎం కేసీఆర్ కు అండగా నిలవాలంటే బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్ఎస్ వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో దొంగ హామీలు ఇచ్చి ప్రజలను బురిడీ కొట్టించిందన్నారు. చల్లగా ముందుకుపోతున్న రాష్ట్రాన్ని ఆగం చేసిన ఈ కాంగ్రెస్ మెడలు వంచి.. ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయించాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖచ్చితంగా గెలవాలన్నారు. చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు రాలేదు గానీ, కాంగ్రెసోళ్ల లూటీలు మొదలైనయ్ అన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి యువత ఓట్లు దండుకొని నేడు మేము భృతి గురించి హామీ ఇవ్వలేదని దాటవేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్లాల వద్ద ధాన్యం కుప్పలను పెట్టి రైతులు రోజుల తరబడి కొనుగోళ్ల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కొందరు రైతులకు నేటికి రైతుబంధు రాలేక అప్పులు చేసి తిరిగి కట్టలేక అరిగోస పడుతున్నారని అన్నారు. కాల్వల్లో నీళ్లు లేక ఆలస్యంగా వేసిన పంటలకు చివరి తడి సాగునీరు అందక పంటలు పూర్తిగా ఎండిపోతున్నాయని, గ్రామాల్లో, పట్టణాల్లో తాగునీరు లేక ప్రజలు అరిగోస పడుతున్నారని అన్నారు. నామ మాత్రంగా పలుచోట్లా కొన్న పంటకు కూడా డబ్బులు ఇవ్వడం లేదని రైతులు వాపోతుండగా, కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజలు ఇన్ని కష్టాలు పడుతుండగా ఇంకా కాంగ్రెస్ కు ఓటెందుకు వెయ్యాలో చెప్పాలన్నారు. ఉద్యమనేతగా కేసీఆర్ నాడు 2003 ఆగస్టు 25 నుంచి ఆగస్టు 30 వరకు కోదాడ నుంచి హాలియా వరకు చేపట్టిన పాదయాత్రను తాజా బస్సుయాత్ర గుర్తుకు తెచ్చిందన్నారు. నాడు పిడికిలెత్తి తమ వెంట నడిచిన కేసీఆర్ కు రైతులు జేజేలు పలుకుతున్నరని, కేసీఆర్ పాలనను గుర్తుకు తెచ్చుకుని సంబరపడుతున్నారన్నారు. పదేండ్లలో రెండేసి పంటలు ఎలా పడించుకోగలిగామో, ఇప్పుడు తొలిపంటకే ఎలాంటి కష్టాలు పడుతున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. రెండు దశాబ్దాల క్రితం కేసీఆర్ పాదయాత్ర చేసిన తర్వాత తమ బతుకులు బాగుపడ్డట్టుగానే.. కళతప్పిన తమ బతుకులు ఇప్పుడు మళ్లీ కేసీఆర్ బస్సు యాత్రతో గాడినపడతాయని ప్రజలు ఆశగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు, అందుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. వచ్చే నెల(మే)2న సాయంత్రం హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సాయంత్రం రోడ్ షోకు పార్టీ అధినేత కేసీఆర్ వస్తారని గుర్తు చేశారు. రోడ్ షో అనంతరం వీనవంకలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలతో మాట్లాడి స్థానిక పరిస్థితులు అడిగి తెలుసుకుంటారని, పెద్ద ఎత్తున బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు, తరలి వచ్చి కేసీఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలన్నారు. అలాగే ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి బోయినపల్లి వినోద్ కుమార్ ను భారీ మెజారీటీతో ఎంపీగా గెలిపించాలని రాజలింగారెడ్డి పిలుపు నిచ్చారు.

## బండి సంజయ్ గుడికి నిధులు తెచ్చాడా మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇచ్చాడా



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్ ):**
దేశంలో బీజేపీ పార్టీ మతరాజకీయాలు చేస్తూ ప్రజల మనోభావాలతో ఆడుకుంటుందని పదేళ్ళలో చేసిన అభివృద్ధి చెప్పలేకనే బీజేపీ దేవుడి పేరు చెప్పి ఓట్ల రాజకీయం చేస్తుందని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి మార్నింగ్ వాక్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ఐదేళ్లలో బండి సంజయ్ కరీంనగర్ కు ఐదు కొత్తల పని చేయలేదని ఎప్పుడు మతరాజకీయాలు చేస్తూ,దేవుడి పేరు చెప్పి ఓట్లు దండుకునే బండి సంజయ్ వేములవాడ రాజన్న, కొండగట్టు అంజన్న గుడికి ఒక్క పైసా అయినా తెచ్చాడా అని ప్రశ్నించారు. బండి సంజయ్ కి చిత్తశుద్ధి ఉంటే ఒక్క గుడి ఎందుకు తేలేదు ఒక్క నవోదయ పాఠశాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ఎందుకు తీసుకురాలేదని అన్నారు. బండి సంజయ్ అసమర్థత తో కరీంనగర్ కు రావాల్సిన ట్రిబుల్ ఐటీ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలకు తరలించిందన్నారు. ఇక ప్రధాని నరేంద్రమోడీ పదేళ్ళలో ఏం ఎలగబెట్టలేదని చేసిందేమీ లేదు కాబట్టి ప్రజలను గారడీ చేసేందుకు మోడీ మళ్లీ సిద్ధమయ్యారని...స్విస్ బ్యాంకు నుంచి నల్లధనం తెచ్చి ప్రజలకు 15 లక్షలు ఇస్తామంటిరి ఏడాదికి 2కోట్ల ఉద్యోగాలు. ప్రజల ఆదాయం రెట్టింపు చేస్తామంటిరి ఏమైందని అన్నారు. బీజేపీ ప్రజల ఆదాయం రెట్టింపు చేయలేదని ప్రజల నడ్డి విరిచే విధంగా పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల ఖర్చులను పెంచిందని దుయ్యబట్టారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఒక్క సారి ఆలోచించి ఓటు వేయాలని 2014 నుంచి 2019 వరకు నేను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ కు వెయ్యి కోట్లతో స్మార్ట్ సిటీ, కొత్తపల్లి-మనోహరబాద్ కు రైల్వే లైన్ తెచ్చానని అన్నారు. టీటీడీ నుంచి 25 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 25 కోట్లు తీసుకువచ్చి కరీంనగర్ లో పదెకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రజల్లోనే ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నానని ఈసారి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనను ఎంపీగా గెలిపిస్తే పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతున్నావు తానన్నారు. ప్రజలకు మార్పు చూపిస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని నూట యాభై రోజులు అయినా అమలు కాలేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవిందర్ సింగ్, కార్పొరేటర్లు తోట రాములు, అయిలేందర్ యాదవ్, నాయకులు కలర్ సత్తన్న, సత్తినేని శ్రీనివాస్, వొల్లాల శ్రీనివాస్ గౌడ్, బెజిగం మధు, చొక్కారపు చంద్రం, రవినాయక్, కెమసారం తిరుపతి, జీఎస్ ఆనంద్, గూడెల్లి రాజ్ కుమార్, అంజియాదవ్,ఆడెపు కమలాకర్, శ్రీధర్ రెడ్డి,దూలం సంపత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ గెలుపు కోసం గడపగడపకు ప్రచారం



**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్) :**
ఇల్లందకుంట మండల కేంద్రం లో బీజేపీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్రం ఇంచార్జీల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో కరీంనగర్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కోసం ఈ ఆదివారం ఇల్లందకుంట మండలం లోని ప్రతి గ్రామం లో బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పూర్తి సమయం కేటాయించి గడప గడప కు కరపత్ర వితరణ చేయాలని సూచించారు. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావ్ డబ్బు అహంకారం తో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నాడు, కానీ ప్రజల ఆశీర్వాదంతో కేంద్రం లో మరోసారి బీజేపీ ప్రభుత్వం రాబోతుందని అన్నారు. దేశం మొత్తం మోడీ వైపు చూస్తుందని, ఇల్లందకుంట ప్రజలు రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ ని భారీ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధానకార్యదర్శులు బైరెడ్డి రమణారెడ్డి, ఆరెల్లి శ్రీనివాస్, గురుకుంట్ల సాంబయ్య, తడిగొప్పుల రమేష్, మద్ది శ్రీనివాస్, కంధాల రాజేందర్,గుత్తికొండ రాంబాబు, మట్ట పవన్ రెడ్డి, జంగం సమ్మయ్య,బండి రాజకుమార్,ఇరువాల రమేష్, బాపురెడ్డి, కమ్మగోని అజయ్ గొర్ల రాజయ్య, మాదాసు మొగిలి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు కనిపించకుండా తిరిగిన బండి సంజయ్ నువ్వు లోకలా?నాన్ లోకలా?



**కరీంనగర్,ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):**
ఎంపి గెలిచిన తరువాత అయిదు సంవత్సరాలు ప్రజలకు కనిపించకుండా పోయిన బండి సంజ య్‌కుమార్ లోకలా నాన్ లోకలా తేల్చుకోవాలని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో ఎంపి ల్యాండ్స్ నిధులు కూడా ఖర్చు చేయని అసమర్థ ఎంపి ఎవరైనా ఉన్నారంటే అతను బండి సంజయ్ కుమారే అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పనిచేశాడనీ గతంలో ఎంపిగా కరీంనగర్ నుండి పోటీ చేశాడని నిరంతరం అందుబాటులో ఉండి పని చేయాలనే చిత్తశుద్ధి తో పోటీ చేస్తున్నాడని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువులకు పంగనామాలు పెట్టిన చరిత్ర ఉన్న సంజయ్‌కుమార్‌కు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడే అర్హత లేదని నరేందర్ రెడ్డి అన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి తెలంగాణ అధ్యక్షుడిగా ఉండి కూడా ఎటువంటి అభివృద్ధి నిధులు తీసుకురాలేనోడు మళ్లీ వచ్చే అయిదేళ్లలో అభివృద్ధి చేస్తానంటే ఎవరు నమ్ముతారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. పొన్నం ప్రభాకర్ ఎంపి గా ఉన్నప్పుడు తీసుకువచ్చినవి మచ్చుకు పాస్ పోర్ట్ ఆఫీస్,మాతా శిశు హాస్పిటల్,కేంద్రీయ విద్యాలయాలు ఇలా ఎన్నో ఉన్నాయి మీ హాయంలో వచ్చినవి ఒక్కటన్నా చెప్పగలవా అని ఛాలెంజ్ చేశారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదు

-మూడు పార్టీల అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయండి కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు

-బండి సంజయ్ పిలుపు



**కరీంనగర్, ఏప్రిల్ 26(నినాదం న్యూస్ )**
కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులకు ఆయా పార్టీల కార్యకర్తలే ఓటేసే పరిస్థితి లేదని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా తెలియదని, అలాంటి అభ్యర్థికి ఎవరు ఓటేస్తారని ప్రశ్నించారు. ఈరోజు కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన ద్వితీయ శ్రేణీ నాయకులు బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఉదయం మానకొండూరు నియోజకవర్గం గన్నేరువరం మండలం జంగపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ గీకురు లత ఆధ్వర్యంలో పలువురు యువకులు బండి సమక్షంలో బీజేపీలో చేరారు. వీరందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీజేపీలో చేరిన వారిలో గీకురు అంజయ్య, బొజ్జ రవీందర్ , జిర్ర ఆంజనేయులు, బొజ్జ రవి, బొజ్జ రవి, బొజ్జ మహేందర్, శ్రీనివాస్, వెంకటేశం, శ్రీనివాస్, చొక్కాల అమర్, చొక్కాల అనిల్, కోతి అనిల్, కోతి ఆంజనేయులు, రేవోజు లక్ష్మీనారాయణ తదితరులున్నారు. అనంతరం చొప్పదండి నియోజకవర్గం మల్యాల మండలానికి చెందిన యూత్ అసోసియేషన్ నాయకులు అరుణ్, అశోక్, అంజి, అజయ్, దినేశ్, మహేశ్ సహా 20 మందికిపైగా యువకులు బీజేపీలో చేరారు. అట్లాగే కుమ్మరి సంఘానికి చెందిన రాజయ్య, రాజేశం, లింగయ్య, హనుమంతు, లచ్చయ్య, ధర్మయ్యసహా 25 మంది నాయకులతోపాటు కురుమ సంఘానికి చెందిన ఈ.రాజు, పెద్ద రాజమల్లు, చిన రాజమల్లు, మనోజ్, లచ్చయ్య, రాజయ్యసహా 20 మంది నాయకులు ఈరోజు కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో బీజేపీలో చేరారు. అట్లాగే మధ్యాహ్నం మానుకొండురు వెల్లిన బండి సంజయ్ సమక్షంలో మానకొండురు నియోజకవర్గంలోని అన్నారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ వార్డు సభ్యులు నాగరాజు, శ్రీనివాస్, కనకం రమేశ్ తోపాటు మానకొండూరుకు చెందిన ఎస్.కుమార్, బి.రమేశ్, జనార్ధన్, రోహిత్, సిద్దు సహా పలువురు బండి సంజయ్ సమక్షంల బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులను బేరీజు వేసి ఓటేయాలని కరీంనగర్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

## రియల్ ఎస్టేట్ దందాపై సీఎంకి ఫిర్యాదు

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సమ్మిరెడ్డి



**జమ్మికుంట, ఏప్రిల్ 26 ( నినాదం న్యూస్):**
హుజురాబాద్ నియోజక వర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. అక్రమ లేఅవుట్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై, వీరికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలంటూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలతోపాటు, పలు గ్రామాల్లో రైతుల వద్ద తక్కువ ధరలకు భూములు కొన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్ చేస్తూ ప్లాట్లను విక్రయిస్తున్నారని చెప్పారు. బోర్నపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 324 లో వ్యవసాయ భూముల్లో నాలా పర్మిషన్ లో తక్కువ భూమి చూపి ఎక్కువ ప్లాట్లు విక్రయిస్తున్నారని, వీరికి రెవెన్యూ అధికారులు సహకరించడం తో పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ఆరోపించారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపాలిటీల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. అక్రమ లేఅవుట్ చేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులపై, వీరికి సహకరిస్తున్న సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపించాలంటూ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలతోపాటు, పలు గ్రామాల్లో రైతుల వద్ద తక్కువ ధరలకు భూములు కొన్న కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమ లేఔట్ చేస్తూ ప్లాట్లను విక్రయిస్తున్నారని చెప్పారు. బోర్నపల్లి గ్రామ పరిధిలో సర్వే నంబర్ 324 లో వ్యవసాయ భూముల్లో నాలా పర్మిషన్ లో తక్కువ భూమి చూపి ఎక్కువ ప్లాట్లు విక్రయిస్తున్నారని, వీరికి రెవెన్యూ అధికారులు సహకరించడంతో పెద్ద మొత్తంలో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతుందని ఆరోపించారు...

# కావ్య పాప ఫేస్‌లో కోపం, నిరాశ..

ఐపీఎల్ 2024 సీజన్‌లో భారీ స్కోర్లతో బెంబేలెత్తిస్తోన్నసన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుపై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు అద్భుత విజయం సాధించింది . విధ్వంసకర బ్యాటర్లు ఉన్న ఎస్‌ఆర్‌హెచ్ను ఫాఫ్ డుప్లెసిస్ బృందం బోల్తా కొట్టించింది. లక్ష్య ఛేదనలో హైదరాబాద్ జట్టు ఒక్కొక్క వికెట్ పతనం అవుతుండటంతో ఉప్పల్ మైదానం మొత్తం నిశ్శబ్దం ఆవహించింది . ముఖ్యంగా ఎస్ ఆర్ హెచ్ ఓనర్ కావ్య మారన్ ముఖంలో బాధ, కోపం, నిరాశ.. ఇలా అన్ని హావభావాలు కనిపించాయి. అదే సమయంలో చాలా రోజుల తర్వాత విరాట్ కోహ్లీ ముఖంలో నవ్వులు వెల్లివిరిశాయి. ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన ఆర్సీబీ ముందుదగాబ్యాటింగ్ ఎంచుకుంది. విరాట్ కోహ్లీ 51 పరుగులు చేశాడు. ఫాఫ్ 208 స్ట్రైక్ రేట్ తో 25 పరుగులు చేశాడు. రజత్ పాటిదార్ కేవలం 20 బంతుల్లోనే 50 పరుగులు చేసి జట్టుకు ఆసరాగా నిలిచాడు. గ్రీన్ 37 పరుగులు చేసి జట్టు భారీ స్కోరుకు బాటలు వేశాడు. అయితే ఫినిషర్ దినేశ్ కార్తీ క్ మాత్రం ఆశించిన స్థాయిలో ఆడలేదు. చివరకు నిర్ణీత 20 ఓవర్లు ముగిసే సరికి ఆర్సీబీ 206 పరుగులు చేసింది. మొదట బ్యాటింగ్ లో అదరగొట్టిన ఆర్సీబీ.. ఆ తర్వాత బౌలింగ్ లోనూ మంచి ప్రదర్శన కనబరిచారు. ఆకాశమే హద్దుగా చెలరేగిపోతోన్న ట్రావిడ్ హెడ్ ను కేవలం ఒక్క పరుగుకే అవుట్ చేశారు. మరో విధ్వంసకర బ్యాటర్ హెన్రిచ్ క్లాసన్ ఏడు పరుగులకు పెవిలియన్ పంపించారు. అభిషేక్



శర్మ, ఐడెన్ మర్కరమ్, నితీశ్ కుమార్ రెడ్డి.. ఇలా డ్యాషింగ్ ప్లేయరంతా తక్కువ స్కోరుకే హైదరాబాద్ సిఈఓ కావ్య మారన్ ముఖం పాలిపోయింది. ముఖ్యంగా ఎన్నో ఆశలు పెట్టుకున్న నితీష్ రెడ్డి రివర్ స్వీప్ కు వెళ్లి బౌల్డ్ అవ్వడం తో కావ్య మారన్ కోపంతో ఊగిపోయింది. ఇదే మ్యాచ్ లో చాలా రోజుల తర్వాత ఎంతో సంతోషంతో కనిపించాడు విరాట్ కోహ్లీ. ప్రస్తుతం వీరిద్దరి ఎక్స్ ప్రెషన్లకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో తెగ వైరలువుతన్నాయి. కాగా ఈ సీజన్ లో హైదరాబాద్ జట్టు మూడో ఓటమిని చవిచూసింది. ఆర్సీబీ రెండో విజయం సాధించింది.


# రెట్టింపు కాబోతున్న రంజీ క్రికెటర్ల జీతాలు

దేశవాళీ క్రికెటర్ల జీవితాలు బాగుపడనున్నాయి. రాబోయే సీజన్ నుండి ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులు రెట్టింపు కాబోతున్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాస్ట్లీ క్రికెట్ బోర్డుగా బీసీసీఐ కొనసాగుతుంది. ఇకపోతే అంతర్జాతీయ క్రికెటర్లు, ఐపీఎల్ కాంట్రాక్టర్ పొందిన ఆటగాళ్లు కోట్లలో సంపాదిస్తుంటే మరోవైపు ఒళ్ళు హూనం చేసిన దేశవాళీ క్రికెట్ మ్యాచ్ లాడే క్రికెటర్లకు మాత్రం లక్షల రూపాయలలో మాత్రమే సరిపెట్టింది బీసీసీఐ. కాకపోతే ఇప్పుడు ఈ విషయాన్నీ పూర్తిగా సరిదిద్దాలని బీసీసీఐ నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలోనే జరగబోయే 2024 %-% 25 దేశవాళీ సీజన్ నుంచి అందులో పాల్గొనే ఆటగాళ్ల మ్యాచ్ ఫీజుల రూపంలో 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు అందించేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తుంది. వీటికి సంబంధించిన తుది నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది బీసీసీఐ. ఇప్పటివరకు రంజి ట్రోఫీలో ఆటగాళ్ల సీనియారిటీని బట్టి మ్యాచ్ ఫీజులను చెల్లిస్తూ వస్తుంది బిసిసిఐ. 20 కంటే తక్కువ మ్యాచులు ఆడిన ఆటగాళ్లకి రోజుకి 30 వేల రూపాయలు, 21 నుంచి 40 మ్యాచ్లు ఆడిన ఆడవాళ్లకు రోజుకు 50 వేల రూపాయలు, 40 కి పైగా రంజీ మ్యాచ్లు ఆడిన ప్లేయర్లకు ఒక్కో రోజుకి 60 వేల రూపాయలుగా బిసిసిఐ చెల్లిస్తుంది. ఇక ఆటగాళ్లు తమ కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదన్న



బాధను దేశవాళి క్రికెటర్లలో లేకుండా చేసేందుకు రంజి మ్యాచులు ఫీజులు ఏకంగా 75 లక్షల రూపాయల నుండి కోటి రూపాయల వరకు చెల్లించేలా బిసిసిఐ చర్యలు చేపట్టబోతోంది. చర్యలు కేవలం రంజి మ్యాచులు ఆడే ఆటగాళ్లకు కాకుండా దేశవాళిలో జరిగే సయ్యద్ ముస్తాక్ అలీ, విజయ్ హజారే, దేవదర్, ఇరానీ ట్రోఫీ లకు సంబంధించిన మ్యాచ్ లకు ఈ కొత్త రూల్స్ ను కూడా అప్లై చేయబోతున్నారు.

## సరికొత్త రికార్డు క్రియేట్ చేసిన
# సన్ రైజర్స్ హైదరాబాద్



ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2024 సీజన్ లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్ టీం రికార్డులు మీద రికార్డులు క్రియేట్ చేస్తుంది. గురువారం నాడు జరిగిన మ్యాచ్ లో మరో అరుదైన ఘనతను ఎస్‌ఆర్హెచ్ టీం సొంతం చేసుకుంది. ఇప్పటికే అనేక రికార్డులను సొంతం చేసుకున్న జట్టు తాజాగా ఒక్క సీజన్ లో అత్యధిక సిక్స్ లు బాదిన జట్టుగా రికార్డును క్రియేట్ చేసింది. అది కూడా లీగ్ దశలో కేవలం ఎనిమిది మ్యాచ్ లోనే ఈ రికార్డును అందుకుంది. ఇక ఈ రికార్డు సంబంధించి పూర్తి వివరాలు వెళ్తే ప్రస్తుతం సీజన్ లో ఎనిమిది మ్యాచ్లో 100 సిక్స్ లు బాదేసింది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు. అంటే ఒక మ్యాచ్లో సగటున 12.5 సిక్సులు కొట్టడం. ప్రస్తుతం జరుగుతున్న ఐపిఎల్ 2024 సీజన్లలో రెండు మ్యాచ్ లలో ఎస్‌ఆర్హెచ్ బ్యాటర్స్ 22 సిక్స్ లు కొట్టారు. గురువారం నాడు జరిగిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో 9 సిక్సులు కొట్టడంతో ఒక్క సీజన్ లో 100 సిక్స్ లు మార్క్ ను అందుకున్న మొదటి జట్టుగా ఎస్‌ఆర్హెచ్ రికార్డ్ సృష్టించింది. ప్రస్తుతం బలమైన బ్యాటింగ్ ఆర్డర్ లో ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్ ఉన్న ఆటగాళ్లు ఈ విధ్వంసానికి కారకులయ్యారు. ఎదురుగా ఎంత పెద్ద అనుభవమైన బౌలర్ ఉన్న సరే సిక్సర్లు మోత మోగిస్తున్నారు. సిక్సర్ల లిస్టులో దరిదాపుల్లో కూడా ఏ టీం లేదంటే నమ్ముతారా.. లీగ్ స్టేజ్ లోనే ఇంకా ఆరు మ్యాచ్లు మిగిలి ఉండగానే సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో ఇంకా మిగిలి ఉన్న మ్యాచులలో ఎన్ని సిక్స్ లు కొడతారో వేచి చూడాలి మరి.

## మితిమీరిన సంబరాలతో
# అడ్డంగా బుక్కైన ఢిల్లీ పేసర్..!



గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసిన తర్వాత అతిగా సంబరాలు చేసుకున్నందుకు ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ సలాం దార్‌ను మందలించారు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం యువ పేసర్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడు. నిన్న ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ 4 పరుగుల తేడాతో చివరిసారి రన్నరప్‌గా నిలిచిన గుజరాత్ టైటాన్స్‌పై విజయం సాధించింది. అయితే, మ్యాచ్ సమయంలో ఐపీఎల్ నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆ జట్టు ఫాస్ట్ బౌలర్‌ను బీసీసీఐ శిక్షించింది. గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో వికెట్ తీసి మరీ సంబరాలు చేసుకున్నందుకు ఢిల్లీ ఫాస్ట్ బౌలర్ రసిఖ్ సలాం దార్‌ను మందలించాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం యువ పేసర్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడు. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.5 ప్రకారం రసిఖ్ సలాం దార్ లెవల్ 1 నేరానికి పాల్పడ్డాడని ఐపీఎల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. దార్ ఇప్పటికే మ్యాచ్ రిఫరీకి తన నేరాన్ని అంగీకరించాడు. మందలించడమే కాకుండా, నిన్నటి మ్యాచ్‌లో రసిఖ్ సలాం దార్ తన బోగస్ నాలుగు ఓవర్లలో 44 పరుగులు చేసి 3 ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. ఇందులో బి. సాయి సుదర్శన్, షారుఖ్ ఖాన్, ఆర్ సాయి కిషోర్ వికెట్లు ఉన్నాయి. 2018లో తన కెరీర్‌ను ప్రారంభించిన రసిఖ్ సలాం దార్ ఇప్పటి వరకు కేవలం రెండు ఫస్ట్ క్లాస్, ఏడు లిస్ట్ ఎ మ్యాచ్‌లు ఆడాడు. నిన్నటి మ్యాచ్‌లో గుజరాత్ విజయానికి 12 బంతుల్లో 32 పరుగులు చేయాల్సి ఉండగా 19వ ఓవర్ బౌలింగ్ చేసే బాధ్యతను అప్పగించిన దార్ 18 పరుగులు ఇచ్చాడు. ఒకే ఓవర్లో వరుసగా రెండు సిక్సర్లు బాదిన సాయి కిషోర్ కీలక వికెట్ పడగొట్టి టైటాన్స్ ఓటమిలో ప్రధాన పాత్ర పోషించాడు. ఈ మ్యాచ్‌లో విజయంతో ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో లాభపడగా, ఆ జట్టు ఇప్పుడు 8వ స్థానం నుంచి 6వ స్థానానికి ఎగబాకింది.

## టీ20 వరల్డ్ కప్ లో కీలక బాధ్యతలు చేపట్టనున్న యువీ

అతి త్వరలో మొదలు కానున్న టి20 వరల్డ్ కప్ 2024 గాను టీమిండియా మాజీ ఆటగాడు, సిక్సర్ల కింగ్ యువరాజ్ సింగ్ కీలక బాధ్యతలను పోషించబోతున్నాడు. తాజాగా ఐసీసీ యువరాజ్ సింగ్ ను టీ20 వరల్డ్ కప్ కు అంబాసిడర్ గా నియమించింది. ఇందులో భాగంగా యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్, ఒలంపిక్స్ లో 8 సార్లు బంగారు పథకాలను గెలిచిన ఉసేన్ బోల్ట్ తో కలిసి యువరాజ్ సింగ్ అంబాసిడర్ గా వ్యవహరించనున్నట్లు ఐసీసీ తాజాగా పేర్కొంది. ఈ మెగా టోర్నీలో అమెరికాలో జరిగే మొత్తం మ్యాచుల ప్రమోషన్ బాధ్యతలను సిక్సర్ల కింగుకు అప్పచెప్పింది ఐసీసీ. ఇక టి20 ప్రపంచ కప్ ఐసీసీ రాయబారిగా ఎంపికైన



సందర్భంగా యువరాజు స్పందించాడు. ఇందులో భాగంగా తాను ఒకే ఓవర్ లో 6 సిక్సులు కొట్టడం లాంటి ఎన్నో మరుపురాని జ్ఞాపకాలు పొట్టి ప్రపంచ కప్పుతో తనకి ముడిపడి ఉన్నాయని.. ఇలాంటి మెగా ఈవెంట్లో మరోసారి భాగం కావడం నా అదృష్టం అంటూ పేర్కొన్నాడు. అలాగే వరల్డ్ కప్ రాయబారిగా నా బాధ్యతలు నిర్వహించడానికి ఎంతో ఉత్సాహంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ బడా ఈవెంట్లో టీమిండియా - పాకిస్తాన్ మ్యాచ్ పై యువరాజ్ సింగ్ స్పందిస్తూ.. ఈ ఏడాది ప్రపంచకప్ లో జరగబోయే అతిపెద్ద మ్యాచ్ గా ఆయన అభివర్ణించాడు. ఇక టి20 వరల్డ్ కప్ జూన్ 1 నుంచి 29 వరకు మొత్తం 20 జట్లు నాలుగు గ్రూపులుగా విడిపోయి పోటీ పడనున్నాయి. ఈ మెగా టోర్నమెంట్ ని కరేబియన్ దీవులు, అలాగే అమెరికా వేదికగా ఐసీసీ నిర్వహించనుంది. ఇందులో భాగంగా గ్రూప్ %ూ% లో టీమిండియా, పాకిస్తాన్, యూఎస్ఏ, కెనడా, ఐర్లాండ్ లు పోటీ పడనున్నాయి. జూన్ 9న న్యూయార్క్ వేదికగా భారత్ - పాకిస్తాన్ మ్యాచ్ జరగనుంది.

# మార్కెట్


## జోరు మీదున్న మారుతి సుజుకి..
### మార్చి త్రైమాసికంలో రికార్డు లాభాలు..
### ఈ ఏడాదే 'ఎలక్ట్రిక్ కారు' తయారీ..!




దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతి సుజుకి సరికొత్త రికార్డులు నెలకొల్పింది. కమోడిటీ ధరలు సానుకూలంగా ఉండటంతో పాటు ఎస్‌యూవీ కార్స్ పుంజుకోవడంతో 2022-23 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే, 2023-24 ఆర్థిక సంవత్సరం మార్చి త్రైమాసికంలో మారుతి సుజుకి నికర లాభం 47.8 శాతం పెరిగింది. 2022-23 మార్చి త్రైమాసికంలో రూ.2,623.6 కోట్ల నికర లాభం గడించిన మారుతి సుజుకి.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.3,877.8 కోట్ల నికర లాభం పొందింది. ఈ నేపథ్యంలో వాటాదారులకు షేర్‌పై అత్యధికంగా రూ.125 డివిడెండ్ ఇవ్వాలని మారుతి సుజుకి డైరెక్టర్ల బోర్డు నిర్ణయించింది. గతేడాది షేర్ పై రూ.90 డివిడెండ్ చెల్లించింది. 2022-23 మార్చి త్రైమాసికంతో పోలిస్తే 2023-24లో ఎస్‌యూవీ, మల్టీ పర్పస్ వెహికల్స్ 1.81 లక్షలు అమ్ముడయ్యాయి. మొత్తం కార్ల విక్రయాల్లో 71.5 శాతం వాటా వీటిదే. 2023 మార్చి త్రైమాసికంలో 24 శాతం పెరిగిన ఎస్‌యూవీ, మల్టీ పర్పస్ వెహికల్స్.. 2023-24 మార్చి త్రైమాసికంలో 36 శాతం పెరిగాయి. కంపెనీ నికర విక్రయాల విలువ రూ.30,821.8 కోట్ల నుంచి రూ.36,697.5 కోట్లకు పెరిగింది. 2022-23తో పోలిస్తే 2023-24 ఆర్థిక సంవత్సరంలో మారుతి సుజుకి లాభం 64 శాతం పుంజుకుని రూ.13.209.4 కోట్లకు చేరాయి. 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి నెలాఖరు వరకూ సేల్స్ 20 శాతం పెరిగి రూ.1,34,937.8 కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి ఎలక్ట్రిక్ కారును తయారు చేస్తామని మారుతి సుజుకి చైర్మన్ ఆర్సీ భార్గవ మీడియాకు చెప్పారు.

# ఐదురోజుల లాభాలకు బ్రేక్..

### - 609 పాయింట్లు పతనమైన సెన్సెక్స్..!



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో ముగిశాయి. దీంతో ఐదురోజులుగా లాభాలకు బ్రేక్‌పడినట్లయ్యింది. గత సెషన్‌తో పోలిస్తే సూచీలు స్వల్ప లాభాల్లో ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే మార్కెట్లు పతనమయ్యాయి. అమ్మకాల ఒత్తిడితో ఏ దశలోనూ మళ్లీ కోలుకోలేదు. కిత్రం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 74,509.31 పాయింట్ల వద్ద లాభంతో మొదలైంది. ఒక దశలో 74,515.91 పాయింట్ల గరిష్ఠాన్ని నమోదు చేసింది. అత్యల్పంగా 73,616.65 పాయింట్లకు చేరింది. చివరకు 609.28 పాయింట్ల నష్టంతో 73,730.16 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 150.30 పాయింట్లు పతనమై.. వద్ద స్థిరపడింది. దాదాపు 1,710 షేర్లు పురోగమించగా.. 1,521 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, నెస్లే ఇండియా, ఇండస్‌ఇండ్ బ్యాంక్, ఎం అండ్ ఎం టాప్ లూజర్‌గా నిలిచాయి. టెక్ మహీంద్రా, దివిస్ ల్యాబ్స్, ఎల్‌టీఐమైండ్‌ట్రీ, బజాజ్ ఆటో, బీపీసీఎల్ లాభపడ్డాయి. సెక్టార్లలో ఆటో, బ్యాంక్, క్యాపిటల్ గూడ్స్ మినహా మిగిలిన అన్ని సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆయిల్ అండ్ గ్యాస్, హెల్త్‌కేర్, రియాల్టీ, మీడియా షేర్లు 0.3-1 శాతం పెరిగాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.3 శాతం వృద్ధిని నమోదు చేశాయి.

## ఫిఫా స్పాన్సరర్‌గా సౌదీ ఆరామ్‌కో.. ఎప్పటినుంచంటే..?!

ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ (ఫిఫా)తో సౌదీ అరేబియా ప్రభుత్వ రంగ చమురు సంస్థ సౌదీ ఆరామ్‌కో జత కట్టనున్నది. 2037 ఫిఫా వరల్డ్ కప్ ఆతిథ్య హక్కులను సౌదీ అరేబియా గతేడాది అక్టోబర్‌లో గెలుచుకున్నది. ఈ నేపథ్యంలో ఫిఫా' స్పాన్సరర్‌గా సౌదీ అరామ్‌కో ఎంపికవ్వడం ప్రాధాన్యం సంతరించుకున్నది. అమెరికా, కెనడా, మెక్సికో ఉమ్మడిగా ఆతిథ్యమిచ్చే 2026 ఫిఫా పురుషుల ప్రపంచకప్, 2027 మహిళా వరల్డ్ కప్ టోర్నమెంట్ల నుంచి ఫిఫాకు సౌదీ ఆరామ్ కో స్పాన్సరర్‌గా ఉండనున్నది. టోర్నమెంట్ ఆతిథ్యం ఎవరు ఇస్తారన్న విషయం వచ్చేనెలలో ఖరారు చేస్తారు. ఫిఫా-సౌదీ ఆరామ్ కో మధ్య స్పాన్సర్ షిప్ ఒప్పందం ఎంత అన్నది వెల్లడి కాకున్నా.. భారీ మొత్తం ఉంటుందని భావిస్తున్నారు. ఇందులో వచ్చే ఏడాది అమెరికా నిర్వహించే 32-టీమ్స్ వరల్డ్ కప్ కూడా జత కలుస్తుంది. రష్యా ఆతిథ్యం ఇచ్చిన 2018-వరల్డ్ కప్ కంటే ముందు నుంచే సౌదీ అరేబియాతో జత కట్టేందుకు ఆ దేశ రాజు మహ్మద్ బిన్ సల్మాన్‌తో ఫిఫా అధ్యక్షుడు గియానీ ఇన్ ఫాంటినో సత్సంబంధాలు నెలకొల్పారు. 2034 వరల్డ్ కప్ ఆతిథ్య హక్కుల కోసం గతేడాది అక్టోబర్‌లో నిర్వహించిన బిడ్డింగ్‌లో సౌదీ అరేబియా ఒక్కటే నిలిచింది.

## 280 కోట్ల డాలర్లు
# తగ్గిన ఫారెక్స్ రిజర్వు నిల్వలు..!



భారత్ ఫారెక్స్ నిల్వలు మరింత తగ్గాయి. ఈ నెల 19తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 2.83 బిలియన్ డాలర్లు తగ్గి 640.33 బిలియన్ డాలర్లకు పడిపోయాయని ఆర్బీఐ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. అంతకుముందు ఈ నెల 12తో ముగిసిన వారానికి ఫారెక్స్ నిల్వలు 5.4 బిలియన్ డాలర్లు తగ్గి 643.16 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏస్) 3.79 బిలియన్ డాలర్లు పతనంతో 560.86 బిలియన్ డాలర్లకు చేరాయి. బంగారం రిజర్వు నిల్వలు 1.01 బిలియన్ డాలర్లు తగ్గి 56.81 బిలియన్ డాలర్లకు పడిపోతే, ఎస్‌డీఆర్‌లు 43 మిలియన్ డాలర్లు తగ్గి 18.03 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇక ఐఎంఎఫ్‌లో ఫారెక్స్ నిల్వలు 2 మిలియన్ల డాలర్లు పతనమై 4.63 బిలియన్ డాలర్లకు చేరాయి. ఈ నెలలోనే ఫారెక్స్ రిజర్వు నిల్వలు 645.6 బిలియన్ డాలర్ల జీవిత కాల గరిష్ట స్థానానికి చేరుకున్న సంగతి తెలిసిందే.

# ఐసీఐసీఐ బ్యాంకుకు షాక్ : 17వేల క్రెడిట్ కార్డులు బ్లాక్.. ఏమైందంటే..?!

ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంక్ 'ఐసీఐసీఐ బ్యాంక్'కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. టెక్నాలజీ లోపం వల్ల సుమారు 17 వేల క్రెడిట్ కార్డులు ప్రభావితం అయ్యాయని ఐసీఐసీఐ బ్యాంక్ గురువారం అంగీకరించింది. సదరు కార్డులు డిజిటల్ ప్లాట్ ఫామ్స్ మీద ఇతరుల ఖాతాలతో పొరపాటున లింక్ అయినట్లు తెలిపింది. అయితే, వెంటనే తమ పొరపాటును సరిదిద్దామని, ఈ కార్డులకు సంబంధించిన డేటా దుర్వినియోగమైనట్లు తమకు సమాచారం అందలేదని వెల్లడించింది. ఈ పొరపాటు వల్ల తమ ఖాతాదారులెవరైనా నష్టపోతే పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చింది. ఇలా లింక్ అయిన క్రెడిట్ కార్డులను బ్లాక్ చేశామని ఐసీఐసీఐ బ్యాంకు వెల్లడించింది. బ్యాంకుల్లో ఖాతాదారుల డేటా భద్రతపై కఠినంగా వ్యవహరిస్తున్న ఆర్బీఐ.. కొటక్ మహీంద్రా బ్యాంకు క్రెడిట్ కార్డులు జారీ చేయకుండా ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఐసీఐసీఐ క్రెడిట్ కార్డులు ఇతరులకు లింక్ కావడం ఆసక్తికర పరిణామం. ఇప్పటికే ఐసీఐసీఐ క్రెడిట్ కార్డు గల కస్టమర్ల ఖాతాలకు కొత్త క్రెడిట్ కార్డులు పొరపాటున లింక్ అయ్యాయని ఐసీఐసీఐ బ్యాంక్ అధికార ప్రతినిధి చెప్పారు. ఇతరుల కోసం రూపొందించిన క్రెడిట్ కార్డులను ఇప్పటికే క్రెడిట్ కార్డుల ఖాతాదారులు చూశారు. మరి కొందరు ఆన్‌లైన్ బ్యాంకింగ్ పోర్టల్‌లో లాగిన్ కాగానే తాము దరఖాస్తు చేయకున్నా కొత్త క్రెడిట్ కార్డుల వివరాలు కనిపించాయని పలువురు నెటిజన్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారు. బుధవారం సాయంత్రం నుంచి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్స్‌లో ఈ సమస్య వెలుగు చూడగా, గురువారం బ్యాంకు యాజమాన్యం ధృవీకరించింది. తాజాగా బహిర్గతమైన క్రెడిట్ కార్డుల్లో సదరు క్రెడిట్ కార్డు పూర్తి సంఖ్య, సీవీవీ తదితర వివరాలు ఉన్నాయి. సైబర్ మోసగాళ్లు వీటిని దుర్వినియోగం చేసి మోసపూరిత లావాదేవీలు జరిపే అవకాశం ఉంది. కానీ ఓటీపీ లేకుండా లావాదేవీలు నిర్వహించడం కుదరదని ఆర్థిక వేత్తలు చెబుతున్నారు.



## పోర్జరీ కేసులో ఇద్దరి అరెస్ట్

**-చేతివాటం చూపెట్టిన రెవెన్యూ సిబ్బంది**



**జమ్మికుంట, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్ ):** వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దూలం రాజయ్య తన కుండబడిన 2.26 ఎకరాల వ్యవసాయ భూమిని తన ఆర్థిక అవసరాల నిమిత్తం అదే గ్రామస్తులైన మేకల మోహన్ రెడ్డికి 1.13 ఎకరాలు కొలిపాక రామస్వామి కి 1.13 ఎకరాలు అమ్ముకొని వారిద్దరికీ రిజిస్ట్రేషన్ కూడా చేయించినాడు. కానీ ఇది నచ్చని దూలం రాజయ్య మేనల్లుడైన బొంగోని స్వామి మరో ముగ్గురు తో కలిసి గతంలో వీణవంక మండల డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేసిన శ్రీనివాస్ రెడ్డి తో ధరణి ఆపరేటర్ అరుణ్ చౌదరితో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకొని బొంగోని స్వామి ఎలాగైనా తన మేనమామ దూలం రాజయ్య భూమి కాజేయాలని దురుద్దేశంతో డిప్యూటీ తాసిల్దార్ కు ధరణి ఆపరేటర్కు రెండు లక్షల రూపాయలకు మాట్లాడుకొని పథకం ప్రకారం మేకల మోహన్ రెడ్డి కొలిపాక రామస్వామి లకు రిజిస్టర్ డాక్యుమెంట్ ఇవ్వకుండా మీరిద్దరూ మల్లి వేలిముద్రలు వేస్తే ఒరిజినల్ డాక్యుమెంట్ వస్తుందని మోసపూరితమైన మాటలు చెప్పి వారిని నమ్మించి మళ్లీ వారిద్దరి వేలిముద్రలు తీసుకొని బొంగోని స్వామికి 2.26 ఎకరాల భూమిని అమ్మినట్లుగా వారిద్దరి ఫోటోలు అంటించి ధరణి ఆపరేటర్ చేత సంతకాలు చేయించి మోస పూరితంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మేకల మోహన్ రెడ్డి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వీణవంక ఎస్సై తోట తిరుపతి తెలిపారు. మోహన్ రెడ్డి ఫిర్యాదు మేరకు శుక్రవారం బొంగోని స్వామి ధరణి ఆపరేటర్ కొంకటి అరుణ్ చౌదరి లను పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపా. కేసు కు సంబంధం ఉన్న మిగతా నేరస్తులు పరారీలో ఉన్నారని ఆయన తెలిపినారు.

## అభివృద్ధి పథంలో చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం



**సుల్తానాబాద్,ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సం ఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో దూసుకుపోతుందనిజిల్లా సహకార అ ధికారి శ్రీ మాల,కే డి సి సి బ్యాంకు సీఈవో స త్యనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్ర వారం సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రా మంలో చిన్నకల్వల ప్రాథమికవ్యవసాయసహ కార బ్యాంకు ఆధ్వర్యం లో కన్స్యూమర్ నుండి రిటైల్ అవు ట్లెట్ పెట్రోల్ పంపును జిల్లా సహకా ర అధికారి శ్రీ మాల,కే డి సి సి బ్యాం కు సీఈవో ఎన్ సత్యనారాయణరావు కలిసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నక ల్వల ప్రాథమిక సహకార సంఘం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతూ ప్రగతి పథంలో దూసుకె ళ్తుందని అన్నారు. అలాగే ఆర్థిక మనుగడ సా ధించడంమే కాక ప్రజలకు నాణ్యమైన డీజిల్ పె ట్రోల్ సరస మైన ధరలకు సకాలంలో అందించు టకు దోహద పడునని తద్వారా సంఘమునకు మంచి పేరుచేకూరునని తెలిపినారు. ఈ కార్య క్రమంలో బ్యాంకు మేనేజర్ శశిధర్రావు,సూపర్వై జర్ సాగర్ రెడ్డి,కే డి సి సి బ్యాంక్ అధికారులు హనుమంతరావు,సత్యనారాయణరావు పిడి సి సెల్ అధికారి,ఆకాష్ ఇండియన్ ఐఓసిసేల్స్ మే నేజర్,నితిన్ పెద్దపల్లి కేడిసిసి బ్యాంక్ మేనేజర్, వెంకటేశ్వర్లు,చిన్నకల్వల సీఈవో వల్లకొండ రమే ష్, సుల్తానాబాద్ సీఈఓ బి.సంతోష్ తోపాటు సంఘ సిబ్బంది పరశరాములు,వినోద్,శివరామ కృష్ణ,పెట్రోల్ పంప్ సిబ్బంది సంపత్,అంజి,ఓదె లు,శ్రీనివాస్,రైతులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి

**-ఎన్నికల సాధారణ పరిశీలకులు రవీష్ గుప్తా**



**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కు మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రవీష్ గుప్తా అన్నారు. శుక్రవారం ఆయన పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న పెద్దపల్లి పట్టణం, రాఘవపూర్ లోని పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు కల్పిస్తున్న సదుపాయాలను పరిశీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్ , వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ల క్యూ లైన్ వద్ద కూడా టెంట్ ఏర్పాటు, త్రాగునీరు అందుబాటులో ఉంచాలన్నారు. పోలింగ్ కేంద్రంలో టాయిలెట్, కరెంట్, సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో బి.గంగయ్య, తహసిల్దార్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ. 19.78 లక్షలు జప్తు

**పెద్దపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్ ):** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలోపెద్దపల్లి జిల్లా పరిధిలో నిర్వహించిన తనిఖీలలో ఇప్పటి వరకు రూ.19,78,130 లు జప్తు చేసినట్లు పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను పరిశీలించిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ.7,45,500 లు విడుదల చేసినట్లు తెలిపారు. సరైన ఆధారాలు చూపని కారణంగా రూ.12,32 ,630 ల నగదు విడుదల చేయలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నా మని పేర్కొన్నారు. సి విజిల్ యాప్ ద్వారా ఇప్పటి వరకు 17 ఫిర్యాదులు, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ఇప్పటివరకు 86 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని పరిష్కరించామని తెలిపారు.

# గడ్డం వంశీని గెలిపిస్తే జోడు ఎడ్లలా ఇద్దరం పనిచేస్తాం..!

- ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్





**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో జరిగిన పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి సన్నాహ సభ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా గడ్డం వంశీని గెలిపిస్తే ఈ నియోజకవర్గానికి ఎంపీ, ఎమ్మెల్యేగా జోడు ఎడ్ల లాగా ఇద్దరం కలిసి సేవ చేస్తామని, మాజీ ముఖ్యమంత్రి కాలేశ్వరం పేరుతో కాంట్రాక్టర్ల జేబులు నింపారే తప్ప ఇక్కడి రైతులకు ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. అక్కడ మోడీ,ఇక్కడ కేడి మాటలకు ఎవరు మోసపోవద్దని,పేద ప్రజలకు, రైతులకు, కార్మికులకు అన్ని సౌకర్యాలు అందాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే అది సాధ్యమని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను చందాలు వేసి గెలిపిస్తే ఈ ప్రాంతానికి ఏం చేశావని ప్రశ్నించారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ కాకా వెంకట స్వామి ఏవిధంగానైతే ఈ ప్రాంతానికి సేవలందించారో గడ్డం వంశీని ఎంపీగా గెలిపిస్తే అదే తరహాలో గడ్డం వంశీ కూడా ఈ ప్రాంతానికి సేవలందిస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం,ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెంద్యాల మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పూదరి సత్తయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఐ ఎన్ టియుసి జిల్లా ఉపాధ్యక్షురాలు రామ్ మౌనిక, మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, అధికార ప్రతినిధి మడ్డి తిరుపతి గౌడ్, మడ్డి వెంకటేష్ గౌడ్, మరుమూర్ ఎంపిటిసి కొక్కెర రమేష్ యాదవ్, తాజా మాజీ సర్పంచ్ భారదావెణి స్వామి, పొట్యాల ఎంపిటిసి మస్కం శ్రీనివాస్, బీసీ సెల్ అంతర్గాం మండల అధ్య క్షులు బియ్యాల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ఇండిబెల్లి విజయ్ రామకృష్ణ, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి నక్క రాజ్ కుమార్ యాదవ్, అంతర్గాం మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అబ్దుల్ మెహరాజ్ ఉద్దీన్, ఐ ఎన్ టి యు సి అంతర్గాం మండల అధ్యక్షులు కొత్త సందీప్, మురు మూరు గ్రామ అధ్యక్షుడు గొర్రె చందు, బ్రాహ్మణపల్లి గ్రామ అధ్యక్షుడు కోల రమేష్ గౌడ్, టి టి ఎస్ అంతర్గాం గ్రామ అధ్యక్షుడు ఒల్లెపు స్వామి, కొత్తూరి ప్రవీణ్, గరిమెళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తాజా మాజీ ఉపసర్పంచ్ కనుమల్ల రాకేష్, మగ్గిడి రాకేష్ ,మగ్గిడి సాగర్, పార్టీ సీనియర్ గజ్జల నాగరాజు, బాణాల రాములు, ఘంటసాల నాగరాజు, మాజీ సర్పంచ్ తమ్మనవేని కొమురెల్లి యాదవ్ ,అప్పల రాజేందర్, మాధవరావు, గడ్డం మధుకర్ గౌడ్, చింతల ప్రసన్న, కాంగ్రెస్ పార్టీకి సంబంధిత మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## పశువులు,పక్షుల దాహార్తి తీర్చడానికి నగరంలో నీటి తొట్లు ఏర్పాటు

**మున్సిపల్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్**




**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పశువులు,పక్షుల దాహార్తి తీర్చడానికి నగరంలో వివిధ చోట్ల నీటి తొట్లు ఏర్పాటు చేస్తున్నట్లు రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ సి. హెచ్.శ్రీకాంత్ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో శు క్రవారం పదకొండు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నీటి తొట్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పశువులు ఎక్కువగా తిరుగాడే ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. గుర్తించిన అన్ని ప్రాంతాల్లో దశల వారీగా నీటి తొట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. నగర పాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా ఈ నీటి తొట్లను నింపుతున్నప్పటికీ స్థానిక ప్రజలు కూడా భాగస్వాములై నిరంతరం నీరు ఉండేలా చూసుకుంటూ సహకారం అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ చిన్నారావు, డి ఇ ఇ జమీల్ , ఎ ఇ తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్లోని పలు సమస్యలపై కమిషనర్కి వినతి..!

**కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్**



**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** రామగుండం కార్పొరేషన్12 వ డివిజన్, ఫైవింక్ లైన్ లోని పలు సమస్యలపై రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ కు వినతిపత్రం అందజేసిన 12 వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్. శుక్రవారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో 12 వ డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ని కలిసి డివిజన్లోని, ఫైవ్ ఇంక్ లైన్ సెంటర్ లోని పలు సమస్యలపై వినతిపత్రం అందజేయడం జరిగింది, ఈ సందర్భంగా కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ మాట్లాడుతూ 12వ డివిజన్లో వేస్తున్న రోడ్డు మధ్యలో 15 మీటర్లు రోడ్డు కాంట్రాక్టర్ వేయడం లేదని దానిని పూర్తిగా చేయించకపోతే అక్కడ నీళ్లు నిలిచి ప్రజలకు చాలా ఇబ్బందులకు ఎదురవుతాయని మిగిలిన రోడ్డు కూడా కాంట్రాక్టు చెప్పి సీసీ రోడ్ చేయించాలని కోరడం జరిగింది అదేవిధంగా 12 వ డివిజన్ విఠల్ నగర్ నుండి 5 ఇంక్లైన్ సెంటర్ వరకు ఉన్న రెండు ప్రధాన నాలాలు అవి మొత్తం పూర్తిగా సిల్ట్ తో నిండిపోయి చాలా దుర్గంధం వస్తుందనీ అన్నారు , ఈ కాలువల వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు , వచ్చే వర్షాకాలంలో ఈ నాళాలు నిండి ఇళ్లల్లోకి వర్షం నీరు వచ్చే అవకాశం ఉన్నందున త్వరగా కాంట్రాక్టర్కు చెప్పి ధోని తెలేంతవరకు మొత్తం శుభ్రం చేయించగలరని అన్నారు , ఇంకా 5 ఇంక్లైన్ సర్కిల్ లో ఉన్న జంక్షన్ లో సుమారు 40 లక్షల నిధులతో సింగరేణి మైన్ లోపల కార్మికుడు పని తీరును ప్రతిబింబించేలా రామగుండం కార్పొరేషన్ చాలా అద్భుతంగా జంక్షన్ లను సుందరికరించారు కాని వాటిని మెయిన్టేనెన్స్ చేయలేక పోతున్నారని అన్నారు , ఇప్పటికైనా 5 ఇంక్లైన్ తో పాటు రామగుండం నగరపాలక సంస్థలోని అన్ని జంక్షన్ లను మెయింటేనెన్స్ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలని కమిషనర్ ని కోరడం జరిగింది, దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు మిరు చెప్పిన అన్ని సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని అనడం తో పాటు వెంటనే సంబంధిత అధికారులకు సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అన్నారని వారు మీడియాకు వివరించడం జరిగింది .

## రైతులు ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**-అడిషనల్ కలెక్టర్ శ్యామ్ లాల్**



**పెద్దపల్లి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్)** ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని రావాలని, ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను పాటించాలని అడిషనల్ కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ సూచించారు. శు క్రవారం శ్రీరాంపూర్ మండలంలోని మోట్లపల్లి, శ్రీరాంపూర్, ఓదెల మండలంలోని కొలనూరు గ్రామలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులు ధాన్యాన్ని తీసుకుని వస్తే వెంటనే మద్దతు ధరపై కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలపై వ్యవసాయ విస్తరణ అధికారులతో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, రైతులు దానికి అనుగుణంగా 17 శాతం తేమ లోపల, చెత్త, తాళ్ళు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ధాన్యాన్ని శు భ్రపర్చుకునేందుకు కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్ లను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లులకు తరలించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత కాకుండా చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్ లలో నమోదు చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. అకాల వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం తడిసిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలవద్ద అవసరమైన మేర టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వరకు పూర్తి బాధ్యత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌళిక సదుపాయాల కల్పించాలి



**సుల్తానాబాద్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల సౌలభ్యం నిమిత్తం అ వసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని పెద్ద పల్లి పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీల కులు రావీష్ గుప్తా అధికారులకు ఆదేశించారు. ఈ మేరకు శుక్ర వారం పెద్దపల్లి పార్లమెంట్ ఎ న్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా పె ద్దపల్లి అసెంబ్లీ పరిధిలోని సుల్తానాబాద్ మండ ల కేంద్రంలోని ప్రభు త్వ జూనియర్ కళాశాల, గర్ల్స్ హై స్కూల్ లోని పోలింగ్ కేంద్రాలను ఆక స్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఓటర్ల కు కల్పిస్తున్న సదుపాయాల ను పరి శీలించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓట ర్ల కోసం ఎన్నికల కమీషన్ నిర్దేశించిన అన్ని స దుపాయాలు అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలనిఅన్నారు. పోలింగ్ కేంద్రంలో ది వ్యాంగుల కోసం ప్రత్యేకంగా ర్యాంప్,వీల్ చైర్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వేసవిలో పోలిం గ్ జరుగుతున్న నేపథ్యం లో ఓటర్ల క్యూ లైన్ వ ద్ద కూడా టెంట్ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొం దించాలని,ఓటర్ క్యూ లైన్లలో కూడా త్రాగునీరు అం దుబాటులో ఉండాలని,పోలింగ్ కేంద్రంలో టాయిలెట్,కరెంట్,త్రాగు నీరు మొదలగు సౌక ర్యాలు కల్పిం చాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి సహాయ ఎన్నికల అధికారి, ఆర్డీవో బి.గంగయ్య,తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, సీ ఐ సుబ్బారెడ్డి,ఎస్సై శ్రావణ్ కు మార్ తో పాటు బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ సిపిఐ దోస్తీ

- కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించిన సిపిఐ పార్టీ
- పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు తథ్యం
- సిపిఐ జాతీయ నాయకుడు చాడ వెంకటరెడ్డి



**పెద్దపల్లి, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి నా పూర్తి మద్దతు అని సిపిఐ పార్టీ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ సీపీఐ దోస్తి కట్టి ముందుకు వెళ్తున్నామని పెద్దపల్లిలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని సిపిఐ శ్రేణులకు వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో జరిగిన సిపిఐ నియోజకవర్గస్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మతాల కన్నా మానవత్వం గొప్పదని నమ్మే సిద్ధాంతం సిపిఐ పార్టీ అని ఈ ఎన్నికల్లో మతతత్వ పార్టీలకు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ సిపిఐ పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ కి మద్దతు పలకడాన్ని ఆహ్వానిస్తున్నామని కలిసి పనిచేసి కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ తీసుకువస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి , సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కల వేణి శంకర్, జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 5 గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తాం

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- కేంద్రంలో అధికారంలోకి రాగానే యువతకు 30 లక్షల ఉద్యోగాలకు కృషి





**సుల్తానాబాద్, ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** సోనియాగాంధీ ప్రవేశపెట్టిన 5 గ్యారంటీలను క చ్చితంగా అమలుచేస్తాంఅని,కేంద్రంలో అధికా రంలోకి రాగానే యువత కు 30 లక్షల ఉద్యోగా లు కల్పనకు కృషి చేస్తామని పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు భరోసా ఇ చ్చారు. ఈ మేరకు శుక్రవారం సుల్తానాబాద్ మం డలం ఐతరాజ్పల్లి, భూపతిపూర్ ఎలిగేడు మం డలం సుల్తా న్పూర్,నారాయణ పల్లి గ్రామాలల్లో పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ఐత రాజ్ పల్లి శ్రీ రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పెద్దపల్లి పా ర్లమెంట్ అభ్యర్థి అయిన గడ్డం వంశీకృష్ణ గెలు పు కోసం గ్రామాలల్లో ఉన్న ప్రజలను,ఉపాధి హా మీ కూలీ లను కలిసి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వెంకటస్వామి మనవ డు,వివేక్ కుమారుడు,గడ్డం వంశీకృష్ణ పెద్దపల్లి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా మీ ముందు కు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసిభారీ మెజారిటీతో ఆశీర్వదించాలని కొ రారు. ప్రజలందరి ఆశీర్వాదం లో ఎమ్మెల్యేగా గె లుపొందిన 100 రోజుల్లోనే ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి నాయకత్వంలో 6 గ్యారంటీలలో భాగం గా 5గ్యారంటీలను అమలుచేశామని పేర్కొన్నా రు.ఎన్నికలు కోడ్ తరువాత మరో గ్యారంటీ అ యినా 2 లక్షల రైతు రుణమాఫీ అమలు చేయ డం జరుగుతుందని,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే ప్రతి పంటకు కనీస మద్దతు ధర,ఉపాధి హామీ కూలీలకు రోజుకు 4వందల పెంపు,ప్రతి పేద కుటుంబ మహిళకు ఏటా 1 ల క్ష రూపాయలు,ఆరోగ్య బీమా 25 లక్షలు,యు వతకు 30 లక్షల ఉద్యోగాలకు కృషి చేస్తానని చె ప్పారు. ఈ కార్యక్రమంలో మినుపాల ప్రకాష్ రా వు, చిలుక సతీష్,సాయిరి మహేందర్,దన్నాయ క్ దామోదర రావు,పన్నాల రాములు,వెంకటే శ్వర్,సామ రాజేశ్వర్ రెడ్డి,అర్షనపల్లి వెంకటేశ్వ రరావు,కోరుకంటి వెంకటేశ్వరరావు,సుధాకర్ రె డ్డి, తిరుపతి గౌడ్,కోరుకంటి సంపత్ రావు,పో చంపల్లి రాజు,దాసరి సతీష్,భక్కయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఉపాధి హామీ కూ లీలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పూరి గుడిసె దగ్ధం

**రామగిరి ఏప్రిల్ 26 నినాదం న్యూస్:** కమాన్ పూర్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన అగ్నిప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైంది. కమాన్ పూర్ గ్రామపంచాయతీ లోని బాపూజీ నగర్ పరిధి లో కామెర లక్ష్మయ్య కు చెందిన పూరిగుడిసె షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైనట్లు తెలుస్తోంది. నిరుపేద అయిన లక్ష్మయ్య ఇంట్లో ఒకేసారి మంటలు లేవడం తో లక్ష్మయ్య అరవడంతో చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి. అందులో ఉన్న 20వేల నగదు తో పాటు నిత్యవసర వస్తువులు బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయనీ తెలిపారు. కాగా సంఘటన స్థలానికి తహసిల్దార్ అరీఫుద్దీన్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం | తెలంగాణ
27-4- 2024
www.ninadam.co.in

# పెద్దపల్లి జిల్లాలో భానుడి ఉగ్రరూపం

## నిప్పుల కొలిమిని తలపించిన ఎండ



**పెద్దపల్లి ప్రతినిధి (నినాదం న్యూస్):** రోజురోజుకి పెరుగుతున్న ఎండలు దడ పుట్టిస్తున్నాయి. గరిష్ట స్థాయికి చేరిన ఉష్ణోగ్రతలతో జనం అల్లాడిపోతున్నారు. పశు, పక్షాదులు తల్లడిల్లి పోతున్నాయి. శుక్రవారం భానుడి భగభగలకు పెద్దపల్లి జిల్లాలో జనం విలవిలలాడారు. ఉదయం 10 గంటలకే ఎండ తీవ్రత పెరగగా మధ్యాహ్నం వరకు మండిపోయింది. వివిధ పనుల కోసం బయటకు వచ్చిన జనం ఎండ నుంచి తలదాచుకునేందుకు నానా తిప్పలు పడాల్సి వచ్చింది. మధ్యాహ్నం వేళ పెద్దపల్లి, గోదావరిఖని, మంథని ప్రాంతాల్లో ప్రధాన కూడళ్ళు , వీధులు కర్ఫ్యూను తలపించాయి. సింగరేణి ఓపెన్ కాస్ట్ ప్రాంతాల్లో ఎండ తీవ్రత మరింతగా పెరిగింది. వివిధ అవసరాల కోసం బయటకు వచ్చిన జనం ఎండ వేడిని తట్టుకోలేక చెట్ల కిందకు చేరారు. ఎండ వేడి తాళలేక పశువులను కాపర్లు చెట్ల కిందకి తోలుకెళ్లడం కనిపించింది. ఇళ్లు, కార్యాలయాల్లో ఏసీలు, కూలర్ల వినియోగం పెరిగింది. ఎండ తీవ్రతతో వేసవి వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. కూలర్ల విక్రయాలు పెరిగాయి. మండుతున్న ఎండలతో జిల్లాలో విద్యుత్ వినియోగం అధికమయింది. ఓవైపు వేడి, మరోవైపు వడగాలితో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# గంజాయి మత్తుకు యువత చిత్తు

### జమ్మికుంటలో జోరుగా కొనసాగుతున్న గంజాయి విక్రయాలు.? - పోలీసులు నిఘా పెట్టిన ఆగని దందా



**జమ్మికుంట, ఏప్రిల్ 26(నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గంజాయి విక్రయాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. గంజాయి కి అలవాటుపడ్డ యువకులు అది సమయానికి దొరకక ఆత్మహత్యలు చేసుకున్న ఘట నలు కూడా ఉన్నాయి. జమ్మికుంటలో అక్రమ గంజాయి రవాణా ఈ మధ్యకాలంలో బాగా పెరిగిపోయింది ముఖ్యం గా జమ్మికుంట పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందడం అంతే వేగంగా యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారడం జరుగుతుంది. జమ్మికుంటలో రైల్వే స్టేషన్ ఉండడం ఇక్కడికి చుట్టుపక్కల మండలాల నుండి జిల్లాల నుండి గంజాయిని తీసుకువచ్చి వివిధ రాష్ట్రాలకు రైలు మార్గాల ద్వారా రవాణా చేయడానికి అనుకూలంగా ఉండ డంతో దళారులు ఈ వ్యాపారాన్ని ఇక్కడ విస్తరించడం జరు గుతుంది. గతంలో కరీంనగర్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రైల్వే స్టేషన్ సమీపంలో గంజాయిని పట్టుకున్న సందర్భాలు ఉన్నాయి. అంతేకాకుండా గురువారం రోజు కూడా జమ్మి కుంట పోలీసులు ఇద్దరు యువకులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 200 గ్రాముల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. జమ్మికుంట పట్టణంలోని పద్మశాలివాడ సువర్ణ ఫంక్షన్ హాల్ నాయిని చెరువు కటిక వాడ తోపాటు ఆబాది జమ్మికుంట లాంటి ఏరియాలలో గంజాయి సిగరెట్లు విచ్చలవిడిగా అమ్ముతున్నట్లు సమాచారం. అప్పుడప్పుడు పోలీసులు దాడులు నిర్వహించి గంజాయి రవాణా దారుల పై కేసు నమోదు చేసినప్పటికీ అసలు సూత్రధారులు మాత్రం దొరకడం లేదు. పోలీసులు గంజాయి రవాణా చేస్తున్న తిమింగలాలపై దృష్టి సారిస్తే పెద్ద ఎత్తున గంజాయి దొరికే అవకాశం ఉంది. ప్రస్తుతం వేసవి సెలవుల కార ణంగా విద్యార్థులు ఇండ్ల వద్దనే ఉండి కాలక్షేప కొరకు కొన్ని చోట్ల ఏర్పడ్డ స్మోకింగ్ జోన్ వద్దకు వెళ్లి చాయితోపాటు సిగరెట్ తాగడం అలవాటుగా మార్చుకున్నారు. అలాంటి చోట్ల సాధారణ సిగరెట్ తో పాటు గంజాయి సిగరెట్ కూడా అమ్ముతున్నట్లు పట్టణంలో జోరుగా చర్చ జరుగుతుంది. అంతేకాకుండా చాక్లెట్లు కూడా గంజాయిని పెట్టి అమ్ము తున్నారని సమాచారం. సంబంధిత శాఖ అధికారులు నిఘా నుపించి గంజాయి రవాణాదారులపై ఉక్కు పాదం మోపా లని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నినాదం క్లిక్ క్లిక్



బ్రహ్మమేడి.. వేర్లకు కాయలు కాసిందండి పకృతిలో రకరకాల చెట్లను చూస్తుంటాం. పూలు తర్వాత కాయలుగా మారడం సాధారణం. కానీ బ్రహ్మమేడి (బొమ్మేడి) చెట్ల కొమ్మలకే కాకుండా వేర్లకు కాయలు కాసిన దృశ్యం మంథనిలో నినాదం ప్రతినిధి కెమెరాకు చిక్కింది.

కొట్టె రవీందర్, పెద్దపల్లి ప్రతినిధి, నినాదం న్యూస్

## పోలింగ్ సిబ్బంది రెండవ

# ర్యాండమైజేషన్ పూర్తి

### పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి ప్రతినిధి ,ఏప్రిల్ 26(నినాదం న్యూస్):** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లో పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ధర్మపురి అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించిన ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుండి కేటాయించడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మొత్తం 763 పోలింగ్ కేంద్రాలున్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుంద న్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు, రామగుండం పరిధిలో 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని సెగ్మెంట్ పరిధిలో 160 పోలింగ్ కేంద్రాలకు 188 పోలింగ్ బృందాలను, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పంపనున్నట్లు తెలిపారు. పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు హనుమా నాయక్ , బి.గంగయ్య, డీఈవో మాధవి, ఎన్ఐసి ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

### అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

**భీమదేవరపల్లి ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** పొన్నం ప్రభాకర్ ని విమర్శించే స్థాయినిది కాదు నీ స్థాయిని మరిచి మాట్లాడకు పొన్నం ప్రభాకర్ విద్యార్థి దశ నుండి రాజకీయం నేర్చుకొని అంచెలు అంచలుగా ఎదిగి ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షునిగా మార్క్ ఫెడ్ ఛైర్మన్‌గా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కరీంనగర్ ఎంపీగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ఎంపీల ఫోరం అధ్యక్షునిగా తెలంగాణ రాష్ట్ర సాధనలో పెప్పర్ స్ప్రే దాడికి గురై ప్రాణాలకు తెగించి తెలంగాణ సాధనలో కీలక పాత్ర పోషించిన మా టైగర్ పొన్నం ప్రభాకర్ ని స్థాయి నుంచి మాట్లాడితే చూస్తూ ఊరుకోమనీ హెచ్చరించారు.బండి సంజయ్ ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధిని ఎవరి హయాంలో అభివృద్ధి జరిగినదో కరీంనగర్ నడిబొడ్డున చర్చకు సిద్ధమా అని ఆమె సవాలు చేశారు. పొన్నం ప్రభాకర్ పైన గాని కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన గాని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ భీమదేవరపల్లి మండల మహిళా అధ్యక్షురాలు చిదురాల స్వరూప ఆగ్రహం వ్యక్తం చేశారు

# ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తాం

### - కాంగ్రెస్ పార్టీ హామీలు మోసపూరిత హామీలు - పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కృషి చేయాలి - పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని ఏప్రిల్ 26 (నినాదం న్యూస్):** ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు నిర్వహిస్తామని, ప్రతి ఒక్కరు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండం కార్పొరేషన్ పరిధి లోని.40. 41,వ డివిజన్ లో బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ మంత్రి, పెద్దపల్లి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని విమర్శించారు. దేవుళ్ల మీద ఓట్లు వేసి మాయమాటలు చెప్పుతూ అబద్దాపు ప్రచారాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలను ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయకపోతే ప్రజల తరపున పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే రైతు బంధు... రైతు రుణమాఫీ చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. రైతులకు సాగునీరు అందక పోవడంతో ఎంతో మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు కాంగ్రెస్ ప్రభుత్వంలో చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. మరో సారి బీఆర్ఎస్ పార్టీ కోసం మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేపట్టిన బస్సు యాత్రకు ప్రజల్లో మంచి స్పందన వస్తోందని అన్నారు. మళ్ళీ కేసీఆర్ వల్లే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కనీస అవగాహన లేని అభ్యర్థుల వల్ల పెద్దపల్లి అభివృద్ధి కుంటు పడిపోతుందని తెలిపారు. స్థానిక నాయకుడు, సింగరేణి కార్మికుడిగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ కి ఒక్క అవకాశం కల్పించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెళ్లినాటి గౌనుకు కొత్త అందాలు



## సమంత క్రేజీ నిర్ణయం

స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్న సామ్ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో నటించి టాప్ హీరోయిన్‌గా ఎదిగింది. కాగా, గత కొన్ని రోజులుగా మయోసైటిస్ కారణంగా సామ్ సినిమాలకు కాస్త బ్రేక్ తీసుకుంది. కానీ, సోషల్ మీడియా వేదికగా మాత్రం తరచూ అభిమానులతో టచ్‌లోనే ఉంటూ వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకుంటోంది. తన పెళ్లినాటి గౌనును రీమోడలింగ్ చేయించి ఓ అవార్డు కార్యక్రమంలో ధరించింది. ప్రస్తుతం సామ్ నిర్ణయం చర్చనీయాంశమ వుతోంది. సమంత 2017లో నాగచైతన్యను ప్రేమ వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. అయితే, పెళ్లైన నాలుగేళ్లకే వీరు విడిపోయారు. ఇక అప్పుడు వీరి వివాహం హిందూ, క్రిస్టియన్ సంప్రదాయాల్లో జరిగింది. క్రైస్తవ పద్ధతిలో జరిగిన వివాహానికి ప్రత్యేకంగా వైట్ గౌన్‌ను సామ్ డిజైన్ చేయించుకుంది. ఆ గౌనును ఇప్పుడు బ్లాక్ కాక్‌టైల్ స్ట్రాప్‌లెస్ గౌనుగా మార్చేసింది. ముంబై వేదికగా జరిగిన 'ఎల్లే సస్టైనబిలిటీ అవార్డుల' కార్య క్రమంలో ఆ బ్లాక్ గౌనును ధరించి స్టేజ్‌పై మెరిసింది. ఇందుకు సంబం ధించిన ఫొటోలను సామ్ తన ఇన్‌స్టా ఖాతాలో షేర్ చేసింది. తనకెంతో ఇష్టమైన గౌనును రీమోడలింగ్ చేయించి ఈ కార్యక్రమం కోసం ఉపయోగించినట్లు తెలిపింది. తన అలవాట్లను మార్చుకోవడం, జీవనశైలిని మరింత స్థిరంగా చేసుకోవడంలో పాత దుస్తులను రీమోడలింగ్ చేయిం చడం కూడా ఒకటని పేర్కొంది. ప్రస్తుతం ఈ ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి.

# శివభక్తురాలిగా తమన్నా

సినిమా | నినాదం



సంపత్ నంది కాంపౌండ్ నుంచి వస్తోన్న తాజా చిత్రం ఓదెల 2 . మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తోంది. అశోక్ తేజ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే మేకర్స్ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఓం నమ: శివాయ.. అంటూ తమన్నా శివశక్తి లుక్ షేర్ చేయగా నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో తమన్నా మహదేవ్‌కు పరమభక్తురాలిగా, ఓదెల సద్గుణ రక్షకురాలిగా కనిపించనుందని తెలియజేశారు. ఓదెల ప్రపంచం నుండి శివశక్తికి సంబంధించిన ఎక్జయిటింగ్ న్యూస్ రాబోతుందని ప్రకటించారని తెలిసిందే. తాజాగా తమన్నా శివశక్తి రూపంలోకి ఎలా మారిందని తెలియజేస్తూ..మేకింగ్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఓదెల 2 సెకండ్ షెడ్యూల్ షూట్ మొదలైంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

# అంచనాలను తలకిందులు చేసిన రత్నం

## కథాకథనలో కానరాని సీక్వెన్స్

దర్శకుడు హరి సినిమా అనగానే యాక్షన్ ప్రియులు ఉత్సాహంగా ఎదురు చూస్తుంటారు. 'సింగం' సినిమాలతో ఆయన చూపించిన ప్రభావం అలాంటిది. విశాల్‌తో ఆయన చేసిన 'భరణి', 'పూజ' సినిమాలు కూడా మంచి విజయాల్ని సొంతం చేసుకున్నాయి. కొంత విరామం తర్వత ఈ కలయికలో రూపుదిద్దుకున్న చిత్రమే.. 'రత్నం'. ప్రేక్షకుల్లో మంచి అంచనాల్ని సృష్టించి... ప్రచార చిత్రాలతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా విడుదల అయ్యింది. తమిళనాడు, ఆంధ్ర సరిహద్దుల్లో సాగే కథ ఇది. లక్ష్యం కోసం హత్యలు చేయడానికైనా వెనకాడని యువకుడు రత్నం (విశాల్). తాను మావయ్య అని పిలుచుకునే ఎమ్మెల్యే పన్నీర్‌స్వామి(సముద్రఖని) అండతో అప్పుడప్పుడూ చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకుంటూ పనులు చక్కబెడుతుంటాడు. పోలీసులకి సగం సమస్యల్ని తగ్గిస్తుంటాడు. ఎమ్మెల్యేకి కుడి భుజంలాంటి రత్నం జీవితంలో ఎన్నో కల్లోలాలు. చిన్నప్పుడే తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటుంది. అతని బాల్యం కొంతకాలం జైల్లో గడుస్తుంది. అలాంటి రత్నం జీవితంలోకి మల్లిక (ప్రియభవానీ శంకర్) వచ్చాక కొత్త పరిణామాలు చోటు చేసుకుంటాయి. తమిళనాడులోని తిరుత్తణిని అడ్డాగా చేసుకుని ఎన్నెన్నో అరాచకాలకు పాల్పడుతుంటారు లింగం బ్రదర్స్ (మురళీశర్మ, హరీష్ పేరడి). వాళ్లే మల్లికపై హత్యాయత్నం చేయగా, రత్నం కాపాడతాడు. ఇంతకీ మల్లిక ఎవరు?ఆమెని లింగం బ్రదర్స్ చంపాలనుకోవడానికి కారణం ఏమిటి?మల్లికని కాపాడేందుకు రత్నం ఏం చేశాడు? అసలు రత్నం తల్లి రంగనాయకి పోలీస్‌స్టేషన్‌లో ఎందుకు ఆత్మహత్య చేసుకుందన్నదే కథ. హరి సినిమా అంటేనే ఫక్తు మాస్ కథ, వీరోచితమైన పోరాటాలు, పరుగులు పెట్టే సన్నివేశాలే గుర్తొస్తాయి. ఇక విశాల్‌తో ఆయన జట్టు కట్టారంటే ఆ కథ, కథనాలు ఎలా ఉంటాయో ప్రేక్షకులు ముందే ఓ అంచనాకొస్తారు. ఆ ఇద్దరి కలయికలో ఇది వరకు వచ్చిన సినిమాలు అలాంటివి. అదే టెంప్లేట్‌తో సాగే కథతోనే... మాస్, యాక్షన్, సెంటిమెంట్ అంశాల్ని ఇంకాస్త అప్‌గ్రేడ్ చేస్తూ ఈ సినిమాని మలిచారు దర్శకుడు హరి. 90వ దశకంతో కథని మొదలుపెడుతూ, ఆరంభ సన్నివేశాలతో పాత్రల్ని పరిచయం చేశారు. ఆ పని పూర్తయ్యాక అసలు సిసలు హరి మార్క్ సన్నివేశాలు షురూ అవుతాయి. (ఖీజీబిరనిజీప పనీలతి। స।లతి।లి) ఛేజింగ్‌లు, యాక్షన్ ఘట్టాలతో సన్నివేశాలు పరుగులు పెడతాయి. మల్లిక పాత్ర పరిచయం, ఆమెపై హత్యాయత్నంతో కథలో మలుపులు చోటు చేసుకుంటాయి. లింగం బ్రదర్స్ అరాచకాలు, మెడికల్ కాలేజీ వ్యవహారమంతా సాదాసీదాగా పాత సినిమాల్నే గుర్తు చేసినా, విరామం తర్వాత కథలో చోటు చేసుకునే మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. అయితే అవేవీ వాస్తవానికి దగ్గరగా అనిపించవు. సినిమాలో ఓ చోట కథానాయకుడితో సముద్రఖని 'కలలో కూడా ఊహించలేనివి నీ జీవితంలో జరిగాయి' అంటాడు. ఆ మాటకి తగ్గట్టుగానే ఈ కథ ఎక్కడా సహజంగా అనిపించదు. ఏ పాత్రతోనూ సగటు ప్రేక్షకుడు కనెక్ట్ కాలేని పరిస్థితి. కథలో మలుపుల పేరిట బలవంతంగా సన్నివేశాలు రాసినట్టు అనిపిస్తుందే తప్ప, వాస్తవానికి దగ్గరగా ఉన్నట్టు అనిపించదు. కథ ముగుస్తుందనుకున్న ప్రతిసారీ మరో అంకం మొదలవుతుంది.



ఇదంతా సాగదీత వ్యవహారమే. హీరో, హీరోయిన్ మధ్య బంధాన్ని ఆవిష్కరించిన తీరు కొత్తగానే ఉన్నా అవి ప్రేక్షకుడికి ఆమోదయోగ్యం అనిపించదు. ద్వితీయార్ధంలో హీరో తల్లి నేపథ్యంలో వచ్చే ఎపిసోడ్, ఓ బ్రాహ్మణ కుటుంబంతో ముడిపెట్టిన విధానం సెంటిమెంట్ పరంగా ఆకట్టుకుంటుంది. పతాక సన్నివేశాలు పర్వా లేదనిపిస్తాయి. కాలం చెల్లిన కథకి, బలవంతంగా కొన్ని మలుపుల్ని జోడించి తీసిన సినిమా ఇది. అసలు కథ కంటే యాక్షన్ హంగామానే ఎక్కువ.

### మమ్ముట్టి నటన అద్భుతం: విద్యాబాలన్



మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించిన 'కాదల్.. ది కోర్' ను ఉద్దేశించి నటి విద్యాబాలన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రం తనకెంతో నచ్చిందన్నారు. 'ఈ మధ్యకాలంలో నేను ఎక్కువగా మలయాళీ చిత్రాలు చూస్తున్నా. మోహన్‌లాల్ సినిమాలంటే నాకెంతో ఇష్టం. ఆయన చిత్రాల్లో కామెడీ టైమింగ్ బాగుంటుంది. ఇటీవల నేను మమ్ముట్టి యాక్ట్ చేసిన 'కాదల్ ది కోర్' చూశా. ఆయన అద్భుతంగా నటించారు. సినిమా చూసిన తర్వాత దుల్కర్ సల్మాన్‌కు మెసేజ్ పంపించా. ఆ సినిమా నాకెంతో నచ్చిందని చెప్పా. నా సందేశాన్ని మమ్ముట్టికి చేరవేయమన్నా. బాలీవుడ్‌లో ఎంతో మంది స్టార్ హీరోలు ఉన్నప్పటికీ దురదృష్టవ శాత్తూ ఇలాంటి చిత్రంలో యాక్ట్ చేయడానికి ఎవరూ ఆసక్తి చూపించరు' అని అన్నారు. అనంతరం ఆమె 'డర్టీ పిక్చర్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'స్మోకింగ్ ఎలా చేయాలో నాకు తెలుసు. కానీ ఎప్పుడూ దాని జోలికి వెళ్లలేదు. 'డర్టీ పిక్చర్' తర్వాత స్మోకింగ్ అలవాటుగా మారింది. కొన్ని రోజు లపాటు దానిని కొనసాగించా. దానివల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయని అర్థమైంది. దాంతో దానిని దూరం పెట్టా' అని చెప్పారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741